కామధేను సారీస్
పెళ్ళిళ్ళ శుభవేడుకలకు పలురకాల ప్రఖ్యాతచీరల ప్రత్యేక షోరూమ్!
అందానికి మలుపునిచ్చే ప్రయుక్తాభిరుచుల మోడర్నులకు మలయు పల్లెటూరులకు ప్రఖ్యాతిగాంచిన షోరూమ్
కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్ బీసెంట్‌రోడ్ విజయవాడ

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన అగ్రశ్రేణి దినపత్రిక

ANDHRA PATRIKA
Regd H/VJ NO 49
ఉదయం

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & HYDERABAD

వ్యవస్థాపకులు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

విజయవాడ ఆదివారం 15-4-90 సంపుటం: 77 సంచిక 14 పుటలు: 8+అప్లోడపేజీలు 16 పుటలు వెల.రు.1.75పైసలు

ఒక్క పలుకు చాలు సుగంధాలు వెదజల్లు!
త్రివేణి
సుగంధ పౌడర్ కొట్టాడ ప్రజలు మక్కువతో కోరుకునేది
TRIVENI
త్రివేణి టాల్కమ్ పౌడర్ మాన్సూన్ ఫ్రాగరెన్స్ రేంజ్

322246

బడుగువర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, ఏప్రిల్ 14 భారత రాజ్యాంగ నిర్మాతగా బడుగు వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అన్నారు.

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ 99వ జన్మదినోత్సవ సందర్భంగా ట్యాంక్ బండ్‌పై గల అంబేద్కర్ విగ్రహం వద్ద సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జన్మదిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ శతజయంతి ఉత్సవాన్ని వచ్చే సంవత్సరం పెద్ద ఎత్తున నిర్వహించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అన్నారు అంబేద్కర్ కృషి, త్యాగం, పోరాటం వల్ల మన దేశం అనేక కార్యక్రమాలలో విజయం సాధించిందని ముఖ్యమంత్రి అన్నారు అనేక సంవత్సరాలుగా సమాజంలో హరిజనులను అభివృద్ధి చెందకుండా అణచివేయడం జరిగిందని, ఈ విషయంలో అంబేద్కర్ వ్యతిరేకించి అగ్రవర్ణాలతో పాటు సమాజంలో హరిజనులకు సమాన హక్కులు కావాలని పోరాటం చేసిన మహావ్యక్తి అంబేద్కర్ అని ముఖ్యమంత్రి అన్నారు.

డాక్టర్ అంబేద్కర్ విద్యపట్ల ఎంతో గౌరవం ఉందని, కాలేజీలంటే అంబేద్కర్ ఎంతో ఇష్టపడేవారని ముఖ్యమంత్రి అంటూ అంబేద్కర్ ఆశయాలను దృష్టిలో ఉంచుకునే తన ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నదని అన్నారు రాష్ట్రంలో విద్యార్థులకు పి జి స్థాయి వరకు స్కాలర్ షిప్‌లు చెల్లించడానికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి అన్నారు

1990-91 సంవత్సరం ఆక్షరాస్యతా సంవత్సరంగా పాటిస్తున్నందున రాయలసీమ ప్రాంతంలోని చిత్తూరు, తెలంగాణా ప్రాంతంలోని కరీంనగర్, కోస్తా ఆంధ్ర ప్రాంతంలోని పశ్చిమ గోదావరి జిల్లాలో మూడికి మూడు శాతం అక్షరాస్యతను చేయాలనే ఉద్దేశ్యంతో తమ ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి అన్నారు పై మూడు ప్రాంతాలకు ముగ్గురు ఐ ఎ ఎస్ అధికారులను ప్రత్యేక పర్యవేక్షణాధికారులుగా నియమించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు

(మిగతా 2వ పేజీలో)



విజయవాడలో ఈ 14వ డా. అంబేద్కర్ విగ్రహానికు పూలమాలవేస్తున్న నగరపాలిక కమీషనర్ కె. అరవిందరావు

'సాంఘికన్యాయసంవత్సరం90'

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ శతజయంతి సంవత్సరం 1990-91 ని 'సాంఘిక న్యాయ సంవత్సరం'గా ప్రధాని శ్రీ వి పి సింగ్ ప్రకటించారు

డాక్టర్ అంబేద్కర్ 99వ జయంతి సందర్భంగా శనివారం సెంట్రల్ ఢిల్లీలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన "విరాట్ సమ్మేళన్"మద్దేశించి ప్రధాని ప్రసంగించారు ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాతకు మరణానంతరం 'భారత రత్న' అవార్డును అందజేశారు బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవార్థం ఒక సంవత్సరంలోగా షెడ్యూల్డు కులాలు, తరగతులవారికి కేటాయించిన ప్రభుత్వ పదవుల్లో ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేస్తామని ప్రధాని ప్రకటించారు నయాబౌద్ధులకు రిజర్వేషన్లకుగాను ప్రభుత్వం చట్టం చేస్తుందని, దీనికి సంబంధించిన బిల్లును పార్లమెంటులో ఇప్పటికే ప్రవేశపెట్టామని ఆయన చెప్పారు

శనివారంనుండి డాక్టర్ అంబేద్కర్ శతజయంత్యుత్సవాలు ప్రారంభమయ్యాయని శ్రీ వి పి సింగ్ తెలిపారు తన నాయకత్వంలో దీనికి సంబంధించి ఒక కమిటీని ఏర్పరచినట్లు చెప్పారు

పేదలను పైకి తీసుకురావడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీ వి పి సింగ్ చెప్పారు గతంలో ప్రభుత్వాలు "గరీబీ హటావో" వంటి ఉత్తుత్తి వివాదాలతో పేద ప్రజల కడుపు నింపేందని ఆయన పార్టీ పేరు చెప్పకుండా విమర్శించారు పేదల జీవనాన్ని మెరుగుపరచడానికి మాత్రం ఏమీ చేయలేదని ఆయన వ్యాఖ్యానించారు భూసంస్కరణల చట్టాలను త్వరితంగా అమలుచేయడానికి, వాటిన్నింటిని రాజ్యాంగపు తొమ్మిదవ షెడ్యూలు కిందకు తెస్తామని ప్రధాని తెలిపారు సంఘంలో పేద ధనిక తారతమ్యాలే హింసాత్మక చర్యలకు దారితీస్తోందని, వీరి మధ్య తేడాలను తొలగించి సాంఘిక న్యాయం, ఆర్థిక సమానత్వం కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని శ్రీ సింగ్ చెప్పారు

తమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విరాట్ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసిన సంక్షేమ మంత్రి శ్రీ రామ్ విలాస్ పాస్వాన్ మాట్లాడుతూ, వ్యవస్థలో నిర్మాణాత్మకమైన మార్పులు తేవడానికి ముందుకు రావాలని డాక్టర్ అంబేద్కర్ అనుయాయులకు పిలుపునిచ్చారు అగ్రవర్ణాలవారితో ఆర్థికంగా, సాంఘికంగా సమానమయ్యేంతవరకు షెడ్యూల్డు కులాల, తరగతులవారికి రిజర్వేషన్ కొనసాగుతుందని శ్రీ పాస్వాన్ చెప్పారు డాక్టర్ అంబేద్కర్ సతీమణి శ్రీమతి సవితా అంబేద్కర్ మాట్లాడుతూ, వి పి సింగ్ ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ చేపట్టిన దివ, పేద జనోద్ధరణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి శ్రీ మోగేంద్ర మక్వానా మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్‌కు ఒక స్థాయిని గుర్తింపుమ ఇచ్చినందుకు వేవలే ఫ్రంట్ ప్రభుత్వాన్ని ప్రశంసించారు గతంలో గుర్తింపు ఇవ్వడానికి తన పార్టీ ముందుకు రాలేదని ఆయన అన్నారు

బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ కూడా బోట్‌క్లబ్ వద్ద పెద్ద ర్యాలీని నిర్వహించింది

ఉప రాష్ట్రపతి డా ఎస్ డి శంకర్‌దయాళ్ శర్మ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి నాలుగు దశాబ్దాలు అయినా దేశంలో సామాజిక ప్రజాస్వామ్యం నెలకొనలేదని మనం యిప్పుడు రాజకీయ స్వాతంత్ర్యంలో మాత్రమే వున్నామని అన్నారు

స్వర్గీయ అంబేద్కర్‌కు 'భారత రత్న'

స్వర్గీయ డా భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్‌కు 'భారతరత్న' అవార్డునిచ్చి దేశం తన గౌరవ ప్రపత్తులను చెల్లించింది

రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేకంగా జరిగిన ఈ అవార్డు ప్రదానోత్సవ సభలో రాష్ట్రపతి శ్రీ ఆర్ వెంకట్రామన్ "భారత రత్న" అవార్డును డా అంబేద్కర్ భార్య శ్రీమతి సవిత అంబేద్కర్‌కు (84) అందజేశారు ప్రధాని శ్రీ వి పి సింగ్, ఉప ప్రధాని శ్రీ దేవీలాల్, ఆయన మంత్రివర్గ సహచరులు, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

శ్రీమతి అంబేద్కర్ యు ఎస్ ఐ. విలేకరితో మాట్లాడుతూ డా అంబేద్కర్‌కు యిచ్చిన అవార్డును అందుకోవడం తమకెంతో సంతోషంగా వుందని, ఇది చాలా గొప్ప విషయమని, అయితే ఎందుకు ఈ పురస్కారం ఆలస్యం చేయబడిందో ఆశ్చర్యంగా వుందని అన్నారు

ఆస్పత్రులఅభివృద్ధికి 127కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14 రాష్ట్రంలో 8వ పంచవర్ష ప్రణాళిక కాలంలో జిల్లా స్థాయిలో ఆస్పత్రుల అభివృద్ధికి రు 127కోట్ల వ్యయం కాగల ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపామని ముఖ్యమంత్రి డా మర్రి చెన్నారెడ్డి తెలిపారు.

శనివారం ఉస్మానియా ఆస్పత్రిలో దక్షిణాది రాష్ట్రాల అనస్థీషియన్ల సమావేశాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తూ పైవిధంగా తెలిపారు

రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు తమ ప్రణాళికలను తమకు తాముగా రూపొందించుకుని అమలుపరుచుకోవడానికి వ్యూహాలను కూడా తయారు చేసుకోవాలని ఆయన సూచించారు

వైద్య రంగంలో శాస్త్ర పరిశోధనలతోపాటు అనస్థీషియన్ల పాలనా వ్యవహారాలను వివిధ స్థాయిలలో పటిష్టం చేయాలని ఆయన అన్నారు

రాష్ట్రంలో వైద్య సంస్థలలో పౌకర్యాలను కల్పించడానికి నిధుల కొరత ఉన్నదని ఆయన తెలిపారు వైద్య సంస్థలలో వివిధ స్థాయిలలో సమన్వయం లోపించడం వల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నము అవుతున్నాయని, పరిపాలనాపరమైన యిబ్బందులను అధిగమించడానికి కృషి చేయాలని ఆయన వైద్య అధికారులకు విజ్ఞప్తి చేశారు

వైద్య సంస్థలలో వివిధ స్థాయిలలో సమన్వయ పరిష్కారానికి పై అధికారులపై ఆధారపడకుండా కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు

మానవాళికి అనస్థీషియన్లు ఒక వరంగా రూపొందాల్సారని, సర్జికల్ ఆర్కెస్ట్రాలో వారు ప్రధానమైన పాత్ర వహించారని ఆయన అన్నారు వైద్యశాఖ అధికారులు, డాక్టర్లుతమ వ్యక్తిగత అనుభవాలను పరిగణలోకి తీసుకుని పరిపాలనాపరమైన యిబ్బందులను పరిష్కరించడానికి పర్యత్నం తీసుకోవాలని ఆయన అన్నారు

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ 8వ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆస్పత్రుల అభివృద్ధికి ప్రణాళికలను రూపొందించామని అన్నారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 రైల్వే శాఖ మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ శుక్రవారంనాడు అదిల్ ప్రాంతంలోని కర్గిల్, జంస్కార్‌లను సందర్శించారు

వచ్చేమిలీనియంలోనాటికి 'అన్న'కు రు. 1 క్షత్ర పద్ధు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14 [illegible]

సరిహద్దుల్లోపాక్ రాడార్‌లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 భారత దేశంతో యుద్ధానికి పాకిస్తాన్ సన్నద్ధమవుతున్నదని ప్రధాని శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ అన్నారు

పాకిస్తాన్ తన రాడార్లను అగ్రభాగాలకు తరలించిందని, సైనికపరంగా అన్ని సర్వసన్నద్ధంగా వుంచిందని ఆయన పేర్కొన్నారు పాకిస్తాన్ టాంకు రెజిమెంట్లు భారత సరిహద్దులవెంట అగ్రభాగాలకు తరలి వచ్చాయని కూడా శ్రీ సింగ్ చెప్పారు

రాష్ట్రపతి భవన్‌లో నేడు ప్రత్యేక పతక ప్రదాన కార్యక్రమానంతరం శ్రీ వి పి సింగ్ పత్రికల వారితో మాట్లాడుతూ, పాకిస్తాన్ వైపు నుండి వచ్చిన ప్రమాదవంతేతమని అన్నారు

ఈ ముప్పును ఎదుర్కొనడానికి భారత్ ఏమి చేస్తున్నదని విలేకరులు ప్రశ్నించగా, ఎట్టిపరిస్థితినైనా, ఎదుర్కొనడానికి దేశం సంసిద్ధంగా వుందని ప్రధాని చెప్పారు

భారతదేశానికి మంచి పారిశ్రామిక వునాది వుండటం బ్రహ్మాస్త్రం వంటిదని, పాకిస్తాన్‌నుండి యుద్ధ ప్రమాదం వస్తే రక్షణ అవసరాలను తీర్చడానికి ఏ ఆయుధాలనైనా తయారు చేసుకోగలమని రక్షణశాఖ సహాయమంత్రి డాక్టర్ రాజారామన్న పేర్కొన్నారు

క్రమ్ముతున్న యుద్ధమేఘాలు

దేశమంతటా కల్లోలం వ్యాప్తించడానికి ఒక పథకం ప్రకారం ఉగ్రవాదులు ప్రయత్నాలు చేస్తున్నారని ప్రధాని శ్రీ వి పి సింగ్ తెలిపారు

ఢిల్లీ బస్సులో నిన్న జరిగిన బాంబు పేలుడులో ఆరుగురు మరణించిన సంఘటన విచారకరమని ఆయన అన్నారు

అసెంబ్లీ రద్దు కూడా జమ్ము-కాశ్మీర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమేనని శ్రీ సింగ్ గుర్తు చేశారు

సంఘటనలను దాస్తున్న ప్రభుత్వం: రాజీవ్

భారత్- పాక్ సరిహద్దులో జరుగుతున్న సంఘటనల గురించి దేశ ప్రజలకు ప్రభుత్వం ఏమీ తెలియజేయటం లేదని ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఆరోపించారు

దేశ ప్రజలను, పార్లమెంటును ప్రభుత్వం విశ్వాసంలోకి తీసుకోవాలని, పాకిస్తాన్‌గనుక దుస్సాహసం చేసి భారతదేశంతో యుద్ధానికి దిగితే భారత్ తగినవిధంగా ఎదురుదెబ్బ తీయగలదని శ్రీ రాజీవ్ అన్నారు ఉగ్రవాదులు తమ కార్యకలాపాలను విస్తరింపజేసే కల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు

ఉగ్రవాదానికి సంబంధించినంత వరకు జమ్మూ రాష్ట్రం మరో పంజాబ్ అవుతున్నదని శ్రీ రాజీవ్ తనను కలుసుకున్న పత్రికల వారితో చెప్పారు

'అంబేద్కర్ది వర్గపోరాటమే'

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, ఏప్రిల్ 14 డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దళిత జాతిని విప్రలేపి, కుల పోరాటం సాగించేందుకు పూనుకున్నారని, అది వర్గపోరాటంలో భాగమేనని పీపుల్స్ వార్ గ్రూప్‌కి చెందిన ప్రముఖ కళాకారుడు శ్రీ గద్దర్ అన్నారు ఆయన నగరంలోని ట్యాంక్ బండ్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ 99వ జయంతి సందర్భంగా తన బృందంతో ప్రదర్శన ఇచ్చారు

శ్రీ అంబేద్కర్‌కు ఇన్నాళ్లు తర్వాత భారత ప్రభుత్వం "భారత రత్న" అవార్డు ఇచ్చి, ఆయన చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్లో ఆవిష్కరించిందని, అది ఆయన ప్రతిభను గుర్తించి కాదని, కేవలం దేశంలోని దళితులు ఒక సంఘటిత శక్తిగా తయారు కావడం చూసిన పాలకులు ఆ శక్తిని తమదిగా చేసుకోవడం కోసమేనని శ్రీ గద్దర్ అన్నారు

కాశ్మీర్‌లో దమనకాండ ఆపండి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 కాశ్మీర్‌లో 'అణచివేత చర్యలను' ఆపేసి ప్రభుత్వం రాష్ట్రంలో సాధారణ పరిస్థితి నెలకొల్పడానికి రాష్ట్రంలో మేధావివర్గంతో చర్చలు జరపాలని ఇన్సాఫ్ పార్టీ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ షాబుద్దీన్ శనివారం ఇక్కడ ఒక విలేకర్ల సమావేశంలో కోరారు

పరిపాలనా అంశాలపై మేధావివర్గంతోకాని చర్చకు సిద్ధమైన ఇతరులతో కాని చర్చలు జరపాలని, రాజకీయ కార్యకలాపాలపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన కోరారు

కాశ్మీర్‌లో అన్ని రాజకీయ పార్టీలు, వాయకులు వ్యర్థమైపోయారని, ఈ వాతావరణాన్ని తీవ్రవాద సంస్థలు ఉపయోగించుకున్నాయని శ్రీ షాబుద్దీన్ తెలిపారు

రాష్ట్రంలో ప్రభుత్వం విచక్షణారహితంగా సోదాలు చేస్తోందని అరెస్టులు చేసి వందలాది మందిని కాల్చి చంపుతోందని ఆయన తెలిపారు

కాశ్మీర్‌లో ప్రజలు జీవనోపాధి కోల్పోయారని, టూరిజం లేకపోవడం వల్ల అనేక మంది చిల్లిగవ్వ సంపాదించలేకపోతున్నారని ఆయన ఆరోపించారు

లౌకికపాలనమ అంతమొందించి 'హిందూ రాష్ట్రాన్ని' స్థాపించడానికి భారతీయ జనతాపార్టీ ఖచ్చితంగా కుట్ర పన్నిందని శ్రీ షాబుద్దీన్ ఆరోపించారు

ఈ కుట్రలో భాగంగా గవర్నర్ శ్రీ జగ్‌మోహన్ లోయలో ప్రజలను ఆకలితో, తూటాలతో నోరుమూయించి లొంగదీయాలని చూస్తున్నారని ఆయన అన్నారు

శ్రీ జగ్‌మోహన్ స్థానంలో మరో వ్యక్తిని తీసుకురావాలని ఆయన కోరారు ప్రధాని శ్రీ వి పి సింగ్ ఇప్పుడు బి జె పి చెప్పచేతుల్లో వున్నారని, బి జె పి తన జాతీయ రాజకీయ ప్రయోజనాలకోసం కాశ్మీర్, పంజాబ్‌లను పావులుగా వాడుకుంటోందని ఆయన అన్నారు

కాశ్మీర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ ముషీరుల్, హెచ్ ఎమ్ టి జనరల్ మేనేజర్ శ్రీ హెచ్ ఎల్ ఖేరాల కిడ్నాపు, హత్యలను ఆయన ఖండించారు

దేశంనుంచి 'తెగిపోయిన' ఈశాన్యభారతం

గౌహతి, ఏప్రిల్ 14 కోక్రాఝార్ జిల్లాలో గురువారం రాత్రి రైల్వే పట్టాలను, ఒక వంతెనను బోడో తీవ్రవాదులు పేల్చివేయడంతో ఈశాన్య ప్రాంతానికి మిగతా దేశంతో రెండవ రోజు కూడా సంబంధం లేకుండా పోయింది

ఈ బాంబు పేలుడు వల్ల రెండు పాసింజరు రైళ్లకు చెందిన తొమ్మిది పెట్టెలు పట్టాలు తప్పడంతో 15 మంది మరణించారు 55 మంది గాయపడ్డారు

గౌహతి-న్యూ కూచ్ బెహార్, గౌహతి-లుండింగ్, రంగియా-రణగవర సెక్షన్లలో అన్ని పాసింజర్ రాకపోకలను ఈశాన్య సరిహద్దు రైల్వే రద్దు చేసింది

ఈశాన్య ప్రాంతాన్ని మిగిలిన ప్రాంతాలతో కలిపే ఒక వంతెనను తీవ్రవాదులు పేల్చివేయడంతో రవాణార్థపై రాకపోకలకు కూడా అంతరాయం కలిగింది 31వ జాతీయ రహదారిపై 50 అడుగుల ఎత్తుగల వంతెనను తీవ్రవాదులు గురువారం రాత్రి పేల్చేశారు

శుక్రవారం మళ్లీ కొత్త సంఘటన లేవీ జరగలేదు

ఇదిలా ఉండగా తీవ్రవాదుల ఆగడాలను అంచనా కట్టడానికి ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్ల కుమార్ మహంతా, హోం మంత్రి శ్రీ భృగువూకన్ పోలీసు డైరెక్టర్ జనరల్‌తో కలిసి వెళ్లారు

వైణిక బాలచందర్ మృతి

మద్రాసు, ఏప్రిల్ 14 ప్రముఖ వైణిక విద్వాంసుడు శ్రీ ఎన్ బాలచందర్ శుక్రవారం రాత్రి బిలాయ్‌లో గుండెపోటుతో మరణించారు ఆయన వయస్సు 63 సంవత్సరాలు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు

శ్రీ బాలచందర్ కువాల్ విశ్వ విద్యాలయంలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు

పద్మభూషణ్- సంగీత నాటక అకాడమీ అవార్డులను గెలుచుకున్న శ్రీ బాలచందర్ తన అభిప్రాయంలో "స్వాతి తిరునల్ సంగీత కూర్పు మోనం"పై గత కొద్ది సంవత్సరాలుగా చేస్తున్న అవిరామ పోరాటంతో ప్రసిద్ధికెక్కారు

1813-1847 మధ్య స్వాతి తిరునల్ అనే కర్ణాటక వాగ్గేయకారుడు అనలుశేషని ఆయన పేర్కొన్నారు స్వయం సిద్ధంగా సంగీత విద్యాంసుడైన శ్రీ బాలచందర్ వైనాలో సహా అనేక దేశాలలో కచేరీలు జరిపారు

అనేక తమిళ చిత్రాలను నిర్మించడం ద్వారా ఆయన చలనచిత్ర ప్రపంచంలో అడుగుపెట్టారు ఆయన నిర్మించిన "అంతవాళ్" అరోజు చిత్రాన్ని పాటు, డాన్సులు లేకుండా అద్భుతంగా చిత్రీకరించారు ఆ రోజుల్లో తమిళ చిత్రాల్లో ఈ చిత్రానికి ఎక్కువ ప్రాబల్యం ఉండేది స్వాతి విషయాన్ని ఆయన 1985లో చేపట్టారు స్వాతి కూర్పులన్నీ చెప్పున్న 3 వందల సంగీత కూర్పులలో బ్రావన్‌కోర్ స్వర్గీయ మహారాజు కూర్పులన్నీ తెలియడంతో ఆయన ఈ సమస్యను చేపట్టారు

ప్రముఖ కర్ణాటక గాయకుడు శ్రీ సెమ్మంగుడి శ్రీనివాసయ్యర్ స్వాతి తిరునాళ్‌పై రచించిన పుస్తకాన్ని నేషనల్ బుక్ ట్రస్టు ప్రచురించినప్పుడు ఆ పుస్తకాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు స్వాతి కూర్పులకు చెబుతున్న పాటలు ఏవీ ఆయన కూర్పులని కావనే అభిప్రాయంపై బాలచందర్ నిలబడ్డారు తన అభిప్రాయాన్ని రుజువు చేయడానికి సంగీతానికి సంబంధించిన పాత పుస్తకాల నుండి ఆధారాలు వెలికితీశారు

అమానుల్లాపై అమెరికాదర్యాప్తు

వాషింగ్టన్, ఏప్రిల్ 14 అమెరికాలో ప్రస్తుతం వుంటున్న జమ్మూ-కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ అమానుల్లాఖాన్ కార్యకలాపాల గురించి అమెరికా విదేశాంగశాఖ ఎంక్వయిరీ జరిపినట్లు కనిపిస్తుంది

శ్రీ ఖాన్ నిన్న యిక్కడ భారతీయ విలేకరులను కలుసుకున్నప్పుడు ఆయనే ఈ విషయాన్ని సూచనప్రాయంగా తెలియజేసారు అమెరికా విదేశాంగశాఖ వారు అధికారికంగా తనను కలుసుకోలేదని, అయితే తన సన్నిహిత స్నేహితుల ద్వారా తానిక్కడకు ఎందుకు వచ్చింది, ఎలా వచ్చింది, తాను యిక్కడ ఏమి చేస్తున్నది సరోక్షంగా తెలుసుకునేందుకు ప్రయత్నించారని, అయితే ప్రభుత్వము తన అమెరికా వీసా గురించి ఎంక్వయిరీ జరుపలేదని శ్రీ ఖాన్ అన్నారు రెండేండ్ల క్రితం తాను కరాచీలో అమెరికా వీసా సంపాదించానన్నారు తనకు పాకిస్తానీ పాస్‌పోర్టు వుందని, పలుచోట్ల తాను అమెరికాలో ప్రవేశించేందుకు వీలయిన అమెరికా వీసా వుందని, యిది 1993 వరకే చెల్లుతుందని ఆయన అన్నారు

భారత దౌత్య వ్యవహార్ శ్రీ లలిత్‌మాన్‌సింగ్ గత బుధవారం అమెరికా విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ జాన్ కెల్లిని కలుసుకుని శ్రీ ఖాన్‌ను అమెరికా నుండి బహిష్కరించమని కోరిన సంగతి తెలిసిందే

ఈనెల 9న శ్రీ ఖాన్ న్యూయార్క్‌లో శ్రీనగర్‌లో తీవ్రవాదులు పట్టుకున్న ముగ్గురు బందీల గురించి ప్రకటన చేయడం, ఆ మరునటి రోజే బందీల శవాలు కనిపించడం జరిగింది దాంతో రెచ్చిపోయిన భారత్ ఖాన్‌ను బహిష్కరించవలసిందిగా బుష్ ప్రభుత్వాన్నికోరింది అయితే భారత్ ఆరోపించినట్లు తాను అమెరికా గడ్డపై నుండి బందీలను చంపవలసిందిగా ఉగ్రవాదులకు ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు

టి.వి. సీరియల్ మహాభారత్

6వ పేజీలో

ఫారెక్స్-ఎగ్.
పాల లాగే సులభంగా జీర్ణమవుతుంది
ఆరు నెలల వయసునుండి మీ పాపాయికి ఇస్తే ఉత్పాదన ద్వారా గుడ్డు మరియు పాలు ఈ రెండింటిలోని ప్రోటీన్ సమృద్ధమైన పోషణను అందించింది
ఫారెక్స్-ఎగ్ మొదటగానే పండబెడి మీ పాపాయి యొక్క సున్నితమైన జీర్ణకోశం సులభంగా జీర్ణించుకునేలా తయారుచేయబడింది
ప్రోటీన్ సమృద్ధి
farex-egg
WITH CEREAL, EGGS AND MILK
ఫారెక్స్ పెరుగుదలకు రుచికరమైన విధానం
(A 1888) Tel

మిట్టమధ్యాహ్నం
విజయవాడ 104

కార్టూన్ తో కాసేపు

ప్రకటన

కృష్ణా జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన సత్యనారాయణ పురం బ్రహ్మాయ్యసంతులురోడ్డు కాపుర స్తురాలు కంచిభొట్ల (లేటు) మార్కం డేయశర్మగారి భార్య పుల్లమ్మగారికి సర్వ సంపూర్ణహక్కు భుక్తములు గల విజయ వాడ సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా రామవరప్పాడు గ్రామమునకు చెందిన సి స నెం 128/13 దాఖలా వగ 1447లు విస్తీర్ణంగల ఖాళీస్థలమువిజయ వాడ టౌన్ సీతారామపురం కాపుర స్తుడు అంబటిరామయ్యగారి కుమారుడు చినసాగయ్యగారు క్రయము పొంది తేది 2-3-89 న విక్రయ యెగ్రిమెంటు వ్రాయించుకొని యుండెను సదరు విక్రయ యెగ్రిమెంటు పురస్కరించుకొని అంబటి చినసాగయ్యగారు తనపేరవిక్రయ దస్తావేజు రిజిస్ట్రేషన్ చేయించుకొనక ముందే తిరిగి ఆ స్థలము మొత్తం నా క్లయింటు గుంటూరు జిల్లా పిట్టలవాని పాలెం రెవిన్యూ మండలంలోని ఖాజీ పాలెం కాపురస్తులుశ్రీ సాగివెంకటపతి రాజుగారి కుమారుడు అబ్బూరి రాజుగారికి విక్రయించుటకు ఖరారు చేసు కొనెను అందుకు శ్రీమతి కంచిభొట్ల పుల్లమ్మగారు కూడా అంగీకరించెను నా క్లయింటుతో సదరు పార్టీలు చేసుకొన్న విక్రయ యేర్పాట్లను గురించి యెవరి కైనా ఏ విధమయిన అభ్యంతరములు గాని వేలిలుగాని యున్నట్లయితే యీ ప్రకటన వెలువడిన పది దినముల లోపల రిజిస్టర్డు పోస్టు ద్వారా మా కార్యాలయమునకు తెలియపర్చవలయును గడువు దాటిన తరువాత వచ్చిన అభ్యం తరములు మా పరిగణలోనికి తీసు కొనబడవు అట్టివి చెల్లవు గడువుదాటిన తరువాత చట్టరీత్యా మా క్లయింటు తనపేర విక్రయ దస్తావేజు రిజిస్ట్రేషన్ చేయించుకొనును అవియిందుమూలముగా తెలియజేయడమైనది

(సం) చింతల విజయకుమార్,
అడ్వొకేట్
23-34-15, లక్ష్మీనగర్,
విజయవాడ-520011

ఇళ్ళస్థలాల పంపిణీ

కందుకూరు, ఏప్రిల్ 14 (నవ వార్త) కందుకూరు డివిజను ఓలేటివా రిపాలెం మండలానికి చెందిన చేమరాం పురం (అత్తవారిపాలెం)తో 20 కుటుం బాల చెంచులకు మూడేసి సెంట్లు వంతున నివేశన స్థలాల పట్టాలను ఇన్ ఛార్జి సబ్-కలెక్టర్ శ్రీ పి సి మద్దు లేటి ద్వారా పంపిణీ చేసినట్లు మండల రెవిన్యూ అధికారి శ్రీ సిహెచ్ సుబ్బా రావు తెలిపారు గత కొన్నేళ్లుగా అపరి శ్కృతంగా ఉన్న ఈ తోపు పోరంబో కును ఇన్‌ఛార్జి సబ్-కలెక్టర్ శ్రీ పి సి మద్దులేటి చొరవతో పరిష్కరించినట్లు ఆయన వెలడించారు

పోతినేనిపాలెంలో షెడ్యూల్డు కుల ములకు చెందిన శ్రీ ఎండ్లూరు విజ యంకు ఐదు ఎకరాల ఎసైన్‌మెంట్ భూమిని ఇన్‌ఛార్జి సబ్-కలెక్టర్ ద్వారా పట్టాగా యిచ్చినట్లు శ్రీ సుబ్బారావు వెల్లడించారు

ఓలేటివారిపాలెం మండలంలో గత సంవత్సరం తుఫాన్ తాకిడికి దెబ్బతిన్న బలహీన వర్గాలకు చెందిన 900మందికి నివేశన స్థలాలను మంజూరు చేయుటకు ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్‌కు పంపినట్లు కూడా ఆయన తెలిపారు

మండలంలో నాలుగు లక్షల 25వేల రూపాయల మేర గల భూమి శిస్తు నీటి తీరువా బకాయిలకు గాను లక్ష రూపాయలు వసూలు చేసినట్లు మండల రెవిన్యూ అధికారి వెల్లడిం చారు

ప్రకటన

4-6 నెలలోకాపుకువచ్చు మరుగుజ్జురకం ముంగిచెట్టువిత్త నంలభించును సంప్రదించండి
The Agro-Hortic Farm, 93 4 Keelashnmuga puram North Tuticorin-628 002

ఏజెంట్లుకావలెను

1991 క్యాలెండర్లు, కీచెయిన్లు, నాట్బెల్స్, డైరీలు, గ్రీట్‌కార్డులు, స్టిక్కర్స్‌కు ఏజెంట్లు కావలెను ఆకర్షణీయమైన కమీషన్, బోనసు, బహుమతులు
Sakthi Trading Corporation
PostBox No 95 Sivakasi

త్వరలో ఉగ్రవాదవ్యతిరేకసదస్సు

చండీఘర్, ఏప్రిల్ 14 లౌకిక, వామపక్ష పార్టీల సదస్సు నొకదానిని తమ పార్టీ త్వరలో ఏర్పాటు చేస్తు న్నట్లు సి పి ఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ హరికిషన్ సింగ్ సుర్జీత్ తెలిపారు ఉగ్రవాదం, వేర్పాటువాదా నికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టేందుకు ఈ సదస్సుఏర్పాటు చేస్తు న్నట్లు ఆయన చెప్పారు

శనివారం ఇక్కడ పార్టీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం శ్రీ సుర్జీత్ విలేకరులతో మాట్లాడారు ఆదివారం జరిగే పార్టీ సమావేశంలో సదస్సు ఏర్పాటు చేసే విషయమై ఒక నిర్ణయం తీసుకుంటారని ఆయన తెలి పారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, కాంగ్రెస్ లౌకిక పార్టీ అవడంలో సందే హంలేదని, సదస్సుకు దానిని ఆహ్వానిస్తా మని చెప్పారు ఈరోజు దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణ కోసం దేశం గట్టి సవాల్ నెదుర్కొంటోందని సిపిఎం నాయకుడు పేర్కొన్నారు

ఉగ్రవాదం, వేర్పాటువాదంపై తమ వైఖరేమిటో తెలపాలని శ్రీ సుర్జీత్ అకాలీలను అడిగారు ఈ విషయంపై అకాలీలు ఒక బహిరంగ వైఖరిని అనుసరిం చాలని ఆయన కోరారు పంజాబ్‌లో ప్రజలు నిరంతరం ఉగ్రవాద పడగనీడలో ఉండడంతో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు పెట్టే పరిస్థితిలేదని అన్నారు ఈ పరిస్థి తుల్లో ఎన్నికలు పెడితే, ఉగ్రవాద పీడిత ప్రజలు ఆ రాష్ట్రం నుండి వలస వెళ్ళ డానికి అనుమతిచ్చినట్లేనని శ్రీ సుర్జీత్ పేర్కొన్నారు

అంతకు ముందు సి పి ఎం నాయ కుడు అక్కడ సమావేశమయిన వారి నుద్దేశించి మాట్లాడుతూ కాశ్మీర్ పరిస్థితిపై అందోళన వ్యక్తం చేశారు మైనారిటీ వర్గానికి చెందిన 80 శాతం మంది కాశ్మీర్ లోయ నుండి బలవం తంగా వలస వెళుతున్నారని ఆయన చెప్పారు అయితే ఇటీవల అక్కడ పరిస్థితి చక్కపడుతున్న సూచనలు కన్పి స్తున్నాయని అన్నారు పంజాబ్ పరిస్థితి గురించి మాట్లాడుతూ, ఉగ్రవాదం వల్ల రాష్ట్రం వెనుకబడిపోయిందని అన్నారు సిక్కులు లేదా హిందువులు, ఎవరైనా గాని రాష్ట్రంలో సాధారణ పరిస్థితి తిరిగి నెలకొనాలనే కోరుకుంటున్నారని శ్రీ సుర్జీత్ చెప్పారు

ప్రధాని ప్రకటనపై బసు అసంతృప్తి

కలకత్తా, ఏప్రిల్ 14 పాకి స్తాన్ చర్యలను ఎదుర్కోడానికి సిద్ధంగా ఉండమని మాత్రమే ప్రధాని శ్రీ వి పి సింగ్ దేశ ప్రజలను కోరారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు శుక్రవారంనాడిక్కడ అన్నారు

ఢిల్లీలో జరిగిన అంతర్రాష్ట్ర మండలి ప్రథమ సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చిన అనంతరం శ్రీ బసు మాట్లా డుతూ "మాకు పాకిస్తాన్‌తో యుద్ధం వద్దు" అని అన్నారు ప్రధాని చేసిన ప్రకటన యుద్ధ పరిణామాలను ఎదుర్కో వడానికి మానసికంగా సిద్ధం కండని దేశ ప్రజలకు చెప్పిందేతప్ప మరేమీ కాదని ఆయన అన్నారు

ముఖ్యంగా పాకిస్తాన్ రెచ్చగొ ట్టడం మొదలుపెట్టిన తర్వాత కాశ్మీ ర్‌లో ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కోవడానికి దాత్య కార్యకలాపాల ద్వారా పటిష్టమైన పాలనా చర్యలు తీసుకోవడం అవసరమని ఆయన అన్నారు

దళిత సమితి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 14 'భార తరత్న' డా బాబాసాహెబ్ అంబేద్కర్ శతజయంత్యుత్సవ ప్రారంభ శుభసంద ర్భంగా శనివారం దేశవ్యాప్తంగా జరు గుతున్న కార్యక్రమాల్లో భాగంగా విజ యవాడ నగరంలోనూ అనేక కార్యక్ర మాలు, సభలు, సమావేశాలు, విగ్రహావి ష్కరణలు, గోష్ఠులు, నూతన సంస్థల ఆవిర్భావం వంటివి నిర్వహింపబడ్డాయి

రాష్ట్ర స్థాయి సాంఘిక సాంస్కృ తిక సేవాసంస్థ ఆంధ్రప్రదేశ్ దళిత సమితి రాష్ట్రస్థాయిలో నూతనంగా శని వారం ఏర్పడింది

వ్యవస్థాపక అధ్యక్షుడుగా శ్రీ సాంగా రవీంద్రవర్మ, ఉపాధ్యక్షుడుగా శ్రీ పాంపర్తి జాన్సన్ (ఒంగోలు) ప్రధాన కార్యదర్శిగా శ్రీ బలిమెల బుజ్జి (ఏలూరు) కార్యదర్శిగా శ్రీ బి స్వామి దాస్, (అదిలాబాదు) కోశాధికారిగా శ్రీ కొత్తూరి శ్రీరామమూర్తిలతో కార్యవర్గం ఏర్పడింది విద్యార్థి విభాగం కన్వీన రుగా శ్రీ వల్లకల్లు శామ్యూల్ ఆనం దరావు, యువజన విభాగం కన్వీనరుగా శ్రీ మట్టా సత్యన్‌చంద్‌రాజు, న్యాయ విభాగం కన్వీనరుగా శ్రీ ఎన్ ఏసు రత్నం నియమింపబడ్డారు

రాజకీయాలతో అతీతంగా సంస్థ పనిచేస్తుందని శ్రీ వర్మ పత్రికలవారికి చెప్పారు

హరిజన హిందువులతోపాటు రిజ ర్వేషన్ సౌకర్యాన్ని వయోజనులకు కూడా ఇవ్వాలన్న నిర్ణయంపట్ల హర్షం వ్యక్తంచేస్తూ, హరిజన క్రైస్తవులకు కూడా అసౌకర్యం అందేందుకు కృషి చేస్తామని ఆయన చెప్పారు

అల్లర్లు అత్యాచారాలు జరిగినప్పుడు స్పందించడంగాగాక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరుపై ఎప్పటికప్పుడు నిఘా వేసివుంచడం, ఆ పథకాల వివ రాలను క్రిందిస్థాయి వరకు విస్తృతంగా ప్రచారం చేయడం సంస్థ ఇక్కడ్యులుగా ఆయన చెప్పారు

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో షెడ్యూల్డు కుల ఆర్థిక సహాయ సంస్థకు శ్రీ వర్మ రెండేళ్ళపాటు డైరెక్టరుగా పనిచే సారు

నాల్గవ తరగతి ఉద్యోగాల్లో మినహా, ప్రైశ్రేణి ఉద్యోగాల్లో దళితులకు, రావల సినమేరకు ప్రాతినిధ్యం రాలేదని ఆయన అన్నారు

హౌసింగ్ సంస్థకు ప్రభుత్వ బకాయి రు. 63 కోట్లు

తిరుపతి, ఏప్రిల్ 14 (నవవార్త) రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం రు 63 కోట్లు చెల్లిం చాల్సి ఉందని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం వి ఎస్ ప్రసాద్ తెలిపారు శనివారం ఆయన తిరుపతిలో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు

ప్రభుత్వం ప్రతిపాదించిన మొత్తాన్ని ఇవ్వడంలేదని, దాంతో సంస్థ నిధుల కొరత నెదుర్కొంటోందని శ్రీ ప్రసాద్ వివరించారు

1989-90లో ప్రభుత్వం సంస్థకు రు 59 కోట్లు కేటాయించిందని, అయితే రు 26 కోట్లు మాత్రమే విడుదల చేసిందని చెప్పారు మిగిలిన మొత్తం త్వరలో ఇస్తామని తెలిపిందని శ్రీ ప్రసాద్ చెప్పారు

1990-91లో 1.72 లక్షల ఇళ్ళు కట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారని, గత సంవత్సరంలో 20,000 ఇళ్ళు నిర్మించి నట్లు శ్రీ ప్రసాద్ తెలిపారు మిగతా ఇళ్ళను జూన్‌లో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు

హైదరాబాద్‌లోని బైరతాబాద్ చర్చిలో జరిగిన గుడ్‌ఫ్రైడే ఉత్సవాల సందర్భంగా శిలువమోస్తున్న ఏసుక్రీస్తు

ఆశాజ్యోతి అంబేద్కర్

(1వ పేజీ తరువాయి)

1990-91 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డు తరగతులకు, వెనకకు ప్రతి నెల మొదటి వారంలో మెస్ ఛార్జీలు చెల్లిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు గత ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖకు రు 171 కోట్లు కేటాయించగా తమ ప్రభుత్వం 202 కోట్ల రూపా యలు కేటాయించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు రాష్ట్ర ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ వెనకాడ దని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వమని ముఖ్యమంత్రి చెప్పారు

సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ శ్రీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు అభివృద్ధి చెందిన నాడే తద్వారా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు కుల మతాల విషయంలో ప్రజలలో ఉన్న అన మానతలను తొలగించడానికి ఏ రాజ కీయ పార్టీ కృషి చేయకపోగా కులాల మధ్యన చిచ్చు పెట్టడానికి ప్రయత్నిం చారని ఆయన అన్నారు సమాజంలో హరిజనులపై, బలహీనవర్గాలపై ఎలాంటి అన్యాయాలు జరిగినా అంబేద్కర్ సహిం చేవాడు కాదని, బడుగువర్గాల అభ్యున్నతే తన ధ్యేయమని చాటి చెప్పిన మహో న్నత వ్యక్తి అని అంబేద్కర్ సేవలను ఆయన కొనియాడారు కులాంతర వివా హాలను ప్రోత్సహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు ప్రస్తుత శతా బ్దిలో భారతీయ మేధావులలో విశేషంగా చెప్పుకోదగిన విజ్ఞానవంతుడు, ప్రజ్ఞావం తుడు శ్రీ అంబేద్కర్ అని ఆయన అన్నారు అట్టడుగు వర్గాల అభ్యున్న తికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని గవర్నర్ కోరారు

సమావేశానికి అధ్యక్షత వహించిన సంక్షేమ, సాంస్కృతిక శాఖా మంత్రిణి శ్రీమతి డాక్టర్ జె గీతారెడ్డి ప్రసం గిస్తూ రాజ్యాంగ రచనలో డాక్టర్ అంబే ద్కర్ నవయుగ సృష్టికర్తగా భావి భారత చరిత్రలో రూపుదిద్దుకున్నట్లు చెప్పారు న్యాయశాస్త్రవేత్తగా, సంఘ సంస్కర్తగా బలిష్ఠిగా సాంప్రదాయాలనే సర్వస్వంగా భావించని ప్రగతి వాది అంబేద్కర్ అని ఆమె అన్నారు

మట్టిదీపం వెలుగులో విద్యనభ్య సించి రాజ్యాంగ నిర్మాతగా పేరుగాం చిన గొప్ప వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని ఆమె కొనియాడారు

రాష్ట్రప్రభుత్వం త్వరలో షెడ్యూల్డు తెగలకు 30 హాస్టళ్లు, వెనుకబడిన తరగ తులకు 46 హాస్టళ్లు నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి చెప్పారు

ఆంధ్ర, తెలంగాణా రాయలసీమ లలో బలహీనవర్గాలకు రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తు న్నట్లు మంత్రి చెప్పారు

అంటరానితనం, కుల మత భేదా లకు వ్యతిరేకంగా పోరాడిన మహావ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని రాష్ట్ర శిశు సంక్షేమ ప్రాథమిక విద్యాశాఖా మంత్రిణి శ్రీమతి శమంతక మణి అన్నారు నిమ్నజాతుల ఉద్ధరణకి కృషి చేసిన వ్యక్తి అంబేద్కర్ అని ఆమె కొనియాడారు

చార్మినార్ నుండి ర్యాలీ

అంబేద్కర్ జన్మదిన సందర్భంగా వివిధ హరిజన సంఘ నాయకులు చార్మి నార్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ పెద్ద ఊరేగింపు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు

శ్రీకాంతా 'కృష్ణకాంతా'

సభకు అధ్యక్షత వహించిన సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి జె గీతారెడ్డి గవర్నర్ ప్రసంగానికి ముందు మైకు వద్దకు వచ్చి ఇప్పుడు మనరాష్ట్ర గవర్నర్ శ్రీకాంత్‌గారు ప్రసంగిస్తారు అని అనగానే సభలోని వారంతా ఆశ్చ ర్యపోయారు

తూర్పుజర్మనీలో ప్రథమ కమ్యూనిస్టేతర ప్రభుత్వం

బెర్లిన్, ఏప్రిల్ 14 తూర్పుజ ర్మనీలో మూడుపార్టీల ఐక్యసంఘటన ప్రప్రథమ స్వేచ్ఛాయుత ఎన్నికలలో అఖండ విజయం సాధించిన నెలరోజుల తర్వాత గురువారం ప్రప్రథమ కమ్యూ నిస్టేతర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు

నూతన మంత్రివర్గానికి క్రైస్తవ ప్రజాస్వామ్యసంఘం (సి డి యు) అధ్య క్షుడు లోథర్ డిమైజీరే నాయకత్వం వహిస్తున్నారు

జర్మన్ సోషల్ యూనియన్, డెమొక్రాటిక్ అవేకెనింగ్, సోషల్ డెమొక్రాటిక్‌పార్టీ, లిబరల్ ఫ్రీ డెమో క్రాట్ల పార్టీల ప్రతినిధులు మంత్రివర్గంలో వున్నారు

తూర్పుజర్మన్ పార్లమెంటు వాల్క్ స్కేమర్‌లో మైజీరే ప్రధానిగా ప్రమా ణస్వీకారం చేసినతర్వాత జర్మనీ పున రేకీకరణ, యూరపు ఐక్యత సాధించ డమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రకటించారు. తమ మిశ్రమప్రభుత్వం దేశం ఎదుర్కొంటున్న అన్ని సమస్య లను పరిష్కరించడం తన సామాజిక కర్తవ్యంగా భావిస్తుంది అని ఆయన హామీ యిచ్చారు

ఎరిక్‌హోనెకర్, కమ్యూనిస్టు నాయ కత్వం కూలిపోయిన తర్వాత అధికా రంలోకివచ్చిన హోన్సేమొద్రో నాయకత్వం లోని ప్రభుత్వం చాలా కష్టపడిందని ఆయన తెలిపారు

తమ ప్రభుత్వ ప్రథమ విధాన ప్రక టనను మైజీరే పార్లమెంటులో వచ్చే గురువారం ప్రవేశపెడతారు

గతనెల 18న జరిగిన ఎన్నికలలో 42శాతం ఓట్లు సాధించిన సి డి యు కి చెందిన పదిమందికి మంత్రివర్గంలో స్థానం కల్పించారు ఎస్ పి డి కి చెందిన ఏడుగురు మంత్రివర్గంలో చేరారు జర్మన్ సోషల్ యూని యన్‌కిచెందిన యిద్దరు, డెమొక్రాటిక్ అవేకెనింగ్‌కు చెందిన ఒకరు, లిబరల్‌కి చెందిన ముగ్గురు మంత్రివర్గ సభ్యుల య్యారు

బుష్‌కే నీగ్రోల మొగ్గు

న్యూయార్క్, ఏప్రిల్ 14 అమెరికన్ నల్లజాతి వారిలో అధ్య క్షుడు బుష్ అంటే భలే మోజు నట్లు ఇటీవల వెల్లడయింది సి బి ఎస్ టెలివిజన్ వారు, న్యూయార్క్ టైమ్స్ దినపత్రిక సంయుక్తంగా నిర్వహించిన అభిప్రాయ సేకరణలో 56 శాతం మంది నల్ల జాతీయు లకు బుష్ అంటే అభిమానమని తేలింది కానా బుష్‌లాగానే అధి కారం చేపట్టిన కొద్ది మాసాల తర్వాత రీగన్‌పై అభిప్రాయ సేక రణ జరపగా, 13శాతం మంది నల్ల వారు మాత్రమే ఆయనపట్ల మొగ్గు చూపారు 1982 మేలో నిర్వహిం చిన పోల్‌లో 73శాతం మంది నల్ల వారు రీగన్ అంటే ఇష్టం చూప లేదు ఇప్పుడా పరిస్థితి బుష్‌కు ఎదురవ్వలేదు 26శాతం మంది మాత్రమే ఆయనంటే వ్యతిరేకత చూపారు గత 30ఏళ్ళల్లో ప్రతి అరుమంది నల్లవారిలో అయిదుగురు డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి ఎవ రయినా ఓటువేశారు అయితే ప్రస్తుతం బుష్ గాలి వీస్తుండడంతో ఇప్పటికీప్రజు అక్కడ ఎన్నికలు పెట్టిన తమ అభ్యర్థిగా ఎవరిని నిలబెట్టాలా అని డెమొక్రాటిక్ పార్టీ ఆలోచిం చవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఉపాధ్యాయులనియామకాల నిషేధం పునరాలోచన

విశాఖపట్టణం, ఏప్రిల్ 14 (నవ వార్త) ఆంధ్రా యూనివర్శిటీలో ఉపాధ్యాయ నియామకాల నిషేధం విష యంలో జరుగుతున్న ఆందోళన గురించి, ఆర్థిక విద్యాశాఖల మంత్రి శ్రీ రోశ య్యను విలేకరులు ప్రశ్నించగా అన్ని యూనివర్శిటీలలో ఈ సమస్య ఉందని ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తోం దని, తర్వాత తాము ఒక నిర్ణయం తీసుకుంటామని, ఆయన అన్నారు

మెరిట్ ఉన్న వ్యక్తిగత కేసులను ఈ నిషేధానికి సంబంధంలేకుండా పరి శీలిస్తూనే ఉన్నామని అన్నారు నిషేధ వుత్తర్వుల ఉపసంహరణ విషయంకూడా తగు నిర్ణయం త్వరలో ప్రభుత్వం తీసుకో గలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసారు

అసెంబ్లీ సమావేశాల్లో జరు గుతున్న సభాకార్యక్రమాల అల్లర్లపై మాట్లాడుతూ ఈ విషయంలో ప్రజలు విమనుకుంటున్నారోనన్న ఆలోచన ప్రభ త్వానికి ఉందని దీనికి పరిష్కారంగా, గౌరవప్రదంగా, ప్రాముఖ్యత గల విష యాలనే చేపడుతూ నడుచుకోడానికి తాను అంగీకరిస్తూన్నానని అన్నారు

నిబంధనలకు అనుగుణంగా ఏ విషయం ప్రస్తావనకు వచ్చినా తగు సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉందని నియమనిబంధనలు మార్చుకోదలిస్తే అంద కూర్చుని చర్చించి మార్పులు చేసుకోవ చ్చని ఆయన అన్నారు

సహకార రోగాల మాఫీపై ఒక విలేకరి ప్రశ్నించగా ఎన్నికలలో నేషనల్ ఫ్రంట్ ఇచ్చిన హామీని ఆ ప్రభుత్వమే నిలబెట్టుకోవాలని కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడినప్పుడు మేము వారికి ఆహ్వానం పలికి వారు మంజూరు చేసిన కార్యక్రమాలు అమలుజరుపుతు న్నామని అయితే ఫ్రంట్ ప్రభుత్వం అంగీకరించిన ఆర్థిక బరువును మాపెత్తిన

(మిగతా 8వ పేజీలో)

కావలిలో పట్టపగలు యువకునిదారుణహత్య

కావలి, ఏప్రిల్ 14 (నవవార్త) కావలి పట్టణంలో ఎప్పుడూ రద్దీగా ఉండే శ్రీరాంథియేటర్ వీధిలో ఉన్న టీ దుకాణంలో శనివారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో ఆలూరి మాధవరావు (25) అనే యువ కుడు పొత్తుకు గురయ్యాడు మాధ వరావు 'టీ' త్రాగుతున్న సమయంలో గుర్తుతెలియని కొందరు వ్యక్తులు దాడి జరిపి కత్తితో గొంతుకోసారు దాంతో తీవ్రంగా రక్తస్రావం జరగడంతో ప్రాణ రక్షణ కోసం సుమారు వందమీటర్ల దూరంలో ఉన్న ఒక ఇంటిలోకి పరి గెత్తి అక్కడ మృతిచెందాడు దాడికి పాల్పడిన వ్యక్తులు పరారయినట్లు, కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులుచెప్పారు

చమురు అన్వేషణకు ఇతోధికంగా నిధులు

న్యూఢిల్లి, ఏప్రిల్ 14 1989-1990 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో ముడి చమురును ఉత్పత్తి చేసిన ఆయిల్ ఇండియా లిమిటె డ్‌కు 1990-95 సంవత్సరాలకు గాను దేశంలో చమురు-ఇంధన వాయువుల అన్వేషణకు తగినన్ని నిధులు కేటా యించినట్లు ఆ సంస్థ అధ్యక్షులు శ్రీ సురత్ భవిష్ గతరాత్రి యిక్కడ జరిగిన విలేకరుల సమావేశంలో పేర్కొ న్నారు

1990 మార్చి నాటికి ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ ఇండియా లిమిటెడ్ ముడిచమురు ఉత్పత్తిలో 21 శాతం పెరుగుదలను సాధించింది ఈ కాలంలో ముడిచమురు ఉత్పత్తి 2 4 మిలియన్ టన్నుల నుండి 2 9 మిలి యన్ టన్నులకు పెరిగింది

16న 300 వజ్రాల వేలం

వన్నా (ఎం జి), ఏప్రిల్ 14 మొత్తం 175 కారట్ల బరువున్న మూడు వందల వజ్రాలను ఈనెల 16న ఇక్కడ వేలం వేస్తున్నారు

వన్నా గనుల నుండి తవ్విన విలు వైన వజ్రాలు, పారిశ్రామికంగా తయారు చేసిన వజ్రాలు కలిపి వేలం వేస్తున్నట్లు ఒక అధికార సమాచారంలో తెలిపారు విలువైన వజ్రాలలో ఒకటి 8 41 మరొ కటి 2 59 కారట్ల బరువు ఉన్నాయి 1 నుండి 7 కారట్ల బరువున్న మిగతా వజ్రాలను కూడా వేలం వేస్తున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి

మందులకొనుగోళ్ళలో అవకతవకలపై విచారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 14 రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో మందుల కొనుగోళ్లలో అవకతవకలపై విచారణ జరిపి ఒక వారం రోజులలోగా నివేదికను సమర్పించవలసిందిగా ఆరోగ్య శాఖ డైరెక్టర్‌ను ఆదేశించామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శ్రీనివాసులు రెడ్డి గురువారం శాసనసభలో తెలిపారు

శాసనసభ 74వ నిబంధన క్రింద శ్రీయుతులు బి రాజగోపాల్, బి వెంకటేశ్వరరావు, ఎన్ రాఘవరెడ్డి, కె రాములు ప్రభృతులు ఇచ్చిన నోటీ సుకు మంత్రి సమాధానం చెప్తూ అవి నీతి నిరోధక శాఖ డైరెక్టర్ రంగా రెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశా రని, రు 336 విలువచేసే 17 వేల బి కాంప్లెక్స్ మాత్రలు తక్కువగాను, రు 1600 విలువచేసే 320 పార్టిపేడ్ పోకాయిన్ సెన్‌పిలిన్ సీసాలు తక్కువగా వున్నాయని, వివిధ దుకాణాల నుండి కొనుగోలు చేసిన రు 895 విలువచేసే మందులను రిజిస్టర్‌లో నూపించకుండా ఒక మిన్సలీనియస్ రిజిస్టర్‌లో నమోదు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు

దోషులైన అధికార్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చి వారి నుండి సంతా యిషీలను పొందడం జరిగిందని మంత్రి తెలిపారు

రిక్షా కార్మికుల నిరసన

చీరాల, ఏప్రిల్ 14 (నవవార్త) ఒక ప్రయాణీకునికీ, రిక్షా కార్మికునికి మధ్య వచ్చిన వివాదంలో ఐ డి పార్టీ కానిస్టేబుల్స్ జోక్యం కల్పించుకొని రిక్షా కార్మికునిపై దౌర్జన్యం జరిపినం దుకు నిరసనగా గురువారంనాడు రిక్షా కార్మికులు తమ తమ రిక్షాలతో చీరాల పోలీసు స్టేషన్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు పట్నాన చిన్నప్ప అనే రిక్షా కార్మికుడు బుధవారం రాత్రి తన రిక్షాలో ప్రయాణించిన ప్రయాణీకుడిని ముందుగానే డబ్బు అడగగా అతను కత్తి చూపి బెదిరించాడని, ఆ సమయంలో వారి మధ్య వివాదం జరగగా ఐ డి పార్టీ కానిస్టేబుల్ కలుగ చేసుకొని రిక్షా కార్మి కునిపై దౌర్జన్యం జరిపి అతనిని లాకప్‌లో పడవేశారని రిక్షా కార్మికుల నాయకుడు శ్రీ జెట్టి వెంకారెడ్డి ఆరోపించాడు

కాగా పేటపాలెం ఎస్ ఐ శ్రీ టి జయప్రసాద్, చీరాల ఎస్ ఐ శ్రీ ఎస్ సాయిబాబు రిక్షా కార్మిక నాయకులతో సంప్రదింపులు జరిపి ఇకపై ఇటువంటి సంఘటనలు జరగనీయమని చెప్పి వారి ఆందోళనను విరమింపజేశారు

ఢాకాలో భారత్ వ్యతిరేక నినాదాలు

ఢాకా, ఏప్రిల్ 14 వంద లాది మంది ప్రదర్శకులు ఇక్కడ ఉన్న భారత రాయబార కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శనలు జరిపారు. కాశ్మీ ర్‌లో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజల అణచివేతకు నిరసనగా తాము ఈ ఉద్యమం చేపట్టినట్లు పేర్కొ న్నారు నినాదాలు చేస్తూ పోస్టర్లు పట్టుకొని బంగ్లాదేశ్ ముస్లింలీగ్ బ్యానర్‌తో ప్రదర్శకులు ముందుగా ఊరేగింపు నిర్వహించారు

వస్త్రాల ఎగుమతి పెంపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 భారత వస్త్రాల ఎగుమతి 1989-90లో ఊహిం చనిరీతిలో పెరిగింది ఈ సందర్భంలో 6270కోట్ల రూపాయల విలువగల వస్త్రా లను ఎగుమతిచేయాలని లక్ష్యంగాపెట్టు కోగా రు 7వేల కోట్లకు పెరిగింది 1990 ఫిబ్రవరి చివరినాటికి రు 6990ల విలువగల వస్త్రాల ఎగుమతి జరి గింది ఇది నిర్ణయించిన లక్ష్యంకంటే 11 5శాతం ఎక్కువ

ఏప్రిల్ 1989 నుండి ఫిబ్రవరి 1990 వరకు జరిగిన ఎగుమతి గత ఏడాది అదే కాలంలో జరిగిన ఎగు మతికంటే 42 6శాతం ఎక్కువ ఎగు మతైన అన్ని రకాలలో సింథటిక్ వస్త్రాల ఎగుమతి ఎక్కువగా జరిగింది 1988 ఏప్రిల్ నుండి 198 9 ఫిబ్ర వరి వరకు రు 243 44 కోట్లు విలు వగల వస్త్రాలు ఎగుమతికాగా ఏప్రిల్ 1989 నుండి ఫిబ్రవరి 1990 వరకు రు 535 55 కోట్లు ఎగుమతి జరిగింది ఇది 120శాతం ఎక్కువ ఎగుమతులలో రెడీమేడ్ దుస్తులు రెండవస్థానాన్ని అలంకరించాయి ఏప్రిల్ 1988 న

హలో! హలో! శాఖలో అవినీతి హేల

నెల్లూరు, ఏప్రిల్ 14 (నవవార్త) : నెల్లూరు జిల్లాలోని కొన్ని దూరవాణి కేంద్రాల్లో ఆపరేటర్లు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వానికి లక్షలాది రూపాయలు నష్టం చేకూరుస్తున్నట్లు తెలుస్తోంది ఈ శాఖలో గతకొన్నేళ్ళుగా పేర్కొనుకొని వున్న అవినీతి ప్రవాహానికి అడ్డుగోడ వేయ్యాలని కొందరు నిజాయితీ గలిగిన అధికారులు, టెలిఫోన్ శాఖకు సంబంధించిన విజిలెన్స్ అధికారులు చేసిన ప్రయత్నాలు ప్రయత్నాలుగానే మిగిలిపోయాయి కొన్ని దూరవాణి కేంద్రాల్లో పనిచేసే కొందరు ఆపరేటర్లు వినియోగదారులతో కుమ్మకై రికార్డుల కెక్కకుండా, అతికొద్ది మొత్తాలతో వ్యాపార లావాదేవీలు పెచ్చుగా వుండే బొంబాయి, హైద్రాబాద్, మద్రాసు, కలకత్తా, ఢిల్లీ తదితర ప్రాంతాలకు ట్రంకాల్స్ అవధికారికంగా ఇస్తూ అవినీతికి పాల్పడుతున్న ఆరోపణలు ఈ శాఖలోని ఉన్నతాధికారుల దృష్టికి వచ్చినా వారు విమ్మకుమీరిత్తినట్లు వుంటున్నారే కాని ఎలాంటి చర్యలుగైకొన్న దాఖలాలు మాత్రం కనుపించడంలేదు

నెల్లూరు జిల్లాలోని దూరవాణి కేంద్రాల్లో ఈ అవినీతి ప్రవాహనం ఎలా ఉన్నా కావలి పట్టణంలో మాత్రం బాహాటంగానే అవినీతి జరుగుతోంది పండగ అకు, పబ్బాలకు మామూళ్ళు ఇవ్వలేకపోయినా, ఈ శాఖ ఉద్యోగులు కక్ష సహించడం, అయా టెలిఫోన్ వాడకందార్లను ఇబ్బంది పెట్టడం నిత్యకృత్యమైంది కావలిలో స్థానికంగా నీళ్ళ తరబడి అధికారుల ఆశీర్వాదబలంతో ఎలాంటి బదిలీలు లేకుండా వున్న కొందరు ఆపరేటర్లు వినియోగదారులతో పరిచయాలు పెరిగిపోవడంతో తమ అవినీతి కార్యక్రమం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగించుకుంటూ ఉన్నారు

స్థానికంగా వున్న అరుణోదయా క్లాత్ మార్కెట్, అన్నపూర్ణా క్లాత్ మార్కెట్ తదితర వ్యాపార సంస్థల్ని ఈ ఆపరేటర్లు కేంద్రంగా పెట్టుకొని కొందరు వాడకందారులతో లాలూచీ పడి కేవలం 20, లేదా 30 రూపాయలకు ఇతర రాష్ట్రాలలోని ముఖ్య నగరాలకు ట్రంకాల్స్ అందిస్తూ అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి ఆపరేటర్లు తమ డ్యూటీ దిగిపోతూ ఆయా వ్యాపార సంస్థల వద్దకు వచ్చి తమకు రావలసిన సొమ్ము లెక్కలు కట్టుకొని తీసుకెళ్ళడం ఆనవాయితీగా వస్తోంది ఇలా అక్రమంగా కొందరు వాడకందారులతో లాలూచీ పడుతున్న ఈ ఆపరేటర్లపై నిఘా వేయాల్సిన బాధ్యత కలిగిన ఎన్ డి వొ టి శ్రీ వి సుబ్రహ్మణ్యశాస్త్రి, కావలిలో వుండాల్సిందిపోయి నెల్లూరులో ఉంటూ ప్రతి రోజూ ఉదయం కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరు నుండి కావలి రావడం, తిరిగి కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో సాయంత్రానికి తన గూటికి చేరడం జరుగుతుండటంతో, కొందరు ఆపరేటర్లకు ఇష్టారాజ్యమైంది బాధ్యత కల్గిన ఎన్ డి వొ టి కూడ కొందరు ఆపరేటర్లతో సంబంధాలు పెంచుకొనివున్నట్లు అభియోగాలు లేకపోలేదు ఆపరేటర్ల అవినీతి అరికట్టడానికి "అబ్జర్వేషన్" చేయవలసిన ఈ అధికారి ఇలా రోజూ వచ్చిపోవడం, క్యాంపు పేరుతో అసలు రాకుండా వుండటం జరుగుతుండటంతో ఈ శాఖలో కొందరు అవలంబించే అవినీతి ప్రవాహం కట్టలు తెంచుకొని ప్రవహిస్తోంది

ఆపరేటర్ల అవినీతి భాగోతం ఇలా వుంటే ఇక టెక్నీషియన్ల అవినీతి మరోలా వుంది కావలికి ఇటీవల గత రెండు సంవత్సరాల క్రితం ఎన్ టి డి సదుపాయాన్ని ఆ శాఖ ప్రవేశపెట్టింది ఈ ఆటో ఎక్స్చేంజికి ఒక జూనియర్ ఇంజనీర్‌ను, కొందరు టెక్నీషియన్లను ప్రత్యేకంగా నియమించడం జరిగింది ఎన్ టి డి సదుపాయాన్ని ఎంతో మహాద్భాగ్యంగా వినియోగించుకోవాల్సిన కావలిలోని టెలిఫోన్ వినియోగదారులు ఎన్ టి డి పేరు చెబితేనే బెంబేలెత్తిపోతున్నారు ప్రతి వినియోగదారుడు మోజు పడి మొదటి నెలలో ఈ ఎన్ టి డి సౌకర్యం వినియోగించుకొన్నా రెండో నెలలో మాత్రం నా కొద్దు బాబూ ఈ ఎన్ టి డి అంటూ అధికారుల్ని కోరడం జరుగుతుంది ఒక్క నెలలో వారికి వచ్చే బిల్లు తడిసి మోపెడు కావడంతో లబోదిబోమంటూ తక్షణం ఎన్ టి డి సౌకర్యం తొలగించమని అధికారుల్ని లిఖితపూర్వకంగా వేడుకొని అమమేఘాలమీద ఎన్ టి డి తొలగించి వేసుకొంటున్నారు ఈ వినియోగదారుల ఎన్ టి డి కనెక్షన్లకు వేరే వినియోగదారుల కనెక్షన్లు టెక్నీషియన్లు ఇస్తుండటం వల్ల రు 2 వందలు అయ్యే బిల్లు రు 2 వేలు కావడం జరుగుతుందని, అందుకే ఎన్ టి డి సౌకర్యం నిలిపి వేశామని కొందరు వినియోగదారులు ఆరోపణలు చేస్తున్నారు అలాగే ఈ టెక్నీషియన్లు కొందరు వాడకందారులతో కుమ్మక్కై నెలవారి మామూళ్లు ఏర్పాటు చేసుకొని అనధికారికంగా, రికార్డుల కెక్కకుండా ఎస్ టి డి సౌకర్యం కల్పిస్తున్నారు ఆటో ఎక్స్చేంజిలో మీటరు పనిచేయకుండావారి చేతి విద్య ప్రదర్శిస్తూ గంటల తరబడి ఎస్ టి డి మాట్లాడుకున్నా బిల్లు పడకుండా వీరు తమ అవినీతి కార్యక్రమం నిర్వర్తిస్తుండంతో ఇదే మంచి చౌకబేరంగా భావించి వినియోగదారులు కొందరు ఏకంగా ఈ టెక్నీషియన్లతోనే తమ బేరసారాలు కొనసాగించుకుంటున్నారు తమ శాఖకు చెందిన అధికారులు తనిఖీలు వున్నట్లు ఇతర కేంద్రాల నుండి మెరుపు కాల్స్‌లో సమాచారం తమ తోటి ఆపరేటర్ల, టెక్నీషియన్ల ద్వారా తెలుసుకొంటూ ఆ సమయాల్లో మాత్రం ఈ అడ్జస్ట్‌మెంట్స్ తీసివేయడం జరుగుతుంది అధికారుల తనిఖీ చేసి తిరుగుముఖం పెట్టగానే తిరిగి యధాతథంగా తమ కార్యక్రమం సజావుగా సాగించుకొనిపోవడం జరుగుతుంది ఎవరైనా నిజాయితీగా పనిచేసే అధికారులు ఈ ఆపరేటర్ల, టెక్నీషియన్ల ఆట కట్టించడానికి ప్రయత్నిస్తే యూనియన్ల పేరుతో అధికారులపై ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయితీ అయివుందని ఒక అధికారి తెలిపారు ఆపరేటర్లకు, టెక్నీషియన్లకు మధ్య వున్న అభిప్రాయబేధాల కారణంగా మధ్యలోవున్న అధికారులు నలిగిపోతున్నట్లు కొందరు అధికారులు చెబుతున్నారు

ఇది ఇలా వుండగా గత అక్టోబర్ నెలలో దసరా మామూళ్ల సందర్భంగా ఆపరేటర్ల మధ్య టెక్నీషియన్ల మధ్య మామూళ్ళ తేడాలో తలెత్తిన గొడవలు తీవ్రస్థాయికి చేరుకొన్నాయి అందులో భాగంగా ఇద్దరు టెక్నీషియన్ల మధ్య తలెత్తిన వివాదం శుక్రవారం ఆ వుద్యోగుల పెద్ద ఎత్తున కావలిలో దూరవాణి కేంద్రం వద్ద ధర్నా చెయ్యడానికి దారితీసింది ఆటో ఎక్స్చేంజిలో పనిచేస్తున్న ఒక టెక్నీషియన్‌ను యూనియన్‌లో పలుకుబడి వున్న శ్రీ ఎల్ భావనాచారి అనే వుద్యోగి ట్రంక్ ఎక్స్చేంజికి మార్పించి అతని స్థానంలో బదిలీ అయిన ఛార్జు ఎప్పుడూ లేని వింత ధోరణిలో రొటేషన్ పద్ధతి అన్నపేరు తగిలించి సంవత్సరం తిరక్కముందే తోటి వుద్యోగిని బదిలీ చేయించి ఆయన స్థానంలో శ్రీ భావనాచారి నియమితులయ్యారు ఈ ఇద్దరు వుద్యోగుల మధ్య వివాదం విషయంలో ఒక వినియోగదారుడు శ్రీ కేతి రెడ్డి మల్లిఖార్జునరెడ్డికి మాత్రం ఇబ్బంది కలిగింది కొత్త టెక్నీషియన్ భావనాచారి వుద్యోగంలోకి రాగానే శ్రీ మల్లిఖార్జునరెడ్డి టెలిఫోన్ చార్జీ గతంలో రు 5 వందల వుండగా ఇప్పుడు 6 వేలకు ఒక్కసారి బిల్లు పెరిగిపోయింది ఒకసారి తన థియేటర్‌కు భావనాచారి వచ్చి ఉచితంగా సినిమా చూడాలని కోరాడని, తమ సిబ్బంది ఉచితంగా అనుమతి ఇవ్వకపోవడంతో తనపై కక్షకట్టి ఫోను బిల్లు రు 6 వేలు చేసి కక్ష తీర్చుకున్నాడని శ్రీ మల్లిఖార్జున రెడ్డి ఆరోపించారు ఆయన థియేటర్ వుద్యోగుల సంఘం థియేటర్ వద్ద దూరవాణి కేంద్రంలో పనిచేసే భావనాచారి, సుందరం అనే వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బోర్డులు తగిలించి శుక్రవారం నుండి నిరసనదీక్ష ప్రారంభించారు

ధర్నా చేస్తున్న దూరవాణి వుద్యోగులు మాత్రం తమ తోటి వుద్యోగి ఎల్ భావనాచారిని సినిమా పోలు యజమాని దుర్భాషలాడాడని అందుకని అతని టెలిఫోన్ డిస్ కనెక్ట్ చేసేంతవరకు ఆందోళన సాగిస్తామని చెబుతున్నారు

శిస్తు చెల్లించండి: ప్రభుత్వానికి సహకరించండి

చీరాల, ఏప్రిల్ 14 (నవవార్త) వేటపాలెం మండల రెవెన్యూ అధికారులు భూమిశిస్తు వసూళ్ల కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టినప్పటికి వసూళ్లు 40శాతాన్ని మించలేదని, రావలసిన బకాయిలు మొత్తం రైతుల వద్దనే స్థంభించి పోయిందని ఎం ఆర్ ఓ శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు కొందరు రాజకీయ నాయకులు శిస్తు వసూళ్లు నిలిపివేయాలని కోరుతూ తమకు విజ్ఞప్తులు చేస్తున్నారని, శిస్తులు కట్టవద్దని పత్రికలలో ప్రకటిస్తూ రైతులను ఆటంక పరుస్తున్నారని అయితే అలా ప్రకటనలు ఇస్తున్న టి డి పి కి చెందిన శ్రీ పలగాని పానుమంతరెడ్డి, శ్రీ పి సాంబయ్య వంటి నాయకులు తమ శిస్తు బకాయిలను పూర్తిగా కట్టివేసి అమాయక రైతాంగాన్ని మాత్రం పెడమార్గన పట్టించి వారిని శిస్తులు కట్టవద్దని సలహా లివ్వడం శిస్తు వసూళ్లకు ప్రభుత్వానికి సహకరించక పోవడం వల్ల ఆయన ఆందోళన వ్యక్తపరిచారు

వేటపాలెం మండల గ్రామాలలోని రైతులు నీటి తీరువా మరియు మురుగు నీరు శిస్తు చెల్లించి ప్రభుత్వోద్యోగులకు సహకరించవలసిందిగా శ్రీవెంకటేశ్వరావు విజ్ఞప్తి చేసారు

చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు

పర్చూరు, ఏప్రిల్ 14 (నవవార్త) పంచాహ్నిక దీక్షతో జరిగిన ఉప్పటూరు శ్రీ వేంకటేశ్వర, చెన్నకేశవస్వామివార్ల బ్రహ్మోత్సవములు వైభవంగా ముగిసాయి

బోలాబాలచే ప్రతిష్టింపబడి కాలక్రమేణ శ్రీ చెండపూడి వంశీయుల దర్మదర్శత్వంలో 104 సంవత్సరముల ఎట్టి అవిచ్ఛిన్నంగా బ్రహ్మోత్సవములు నిర్వహింపబడుతున్న ఈ దేవాలయం ప్రాంతం జిల్లా నుండి కాక ఇతర ప్రదేశములనుండి కూడా భక్తులు రావటం విశేషం

ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా గరుడు మోహిని, కల్యాణోత్సవములు ప్రజలను విశేషంగా ఆకర్షించాయి చేలాది మంది భక్తులు స్వామి వార్లను దర్శించారు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింపబడినాయి

ఈ సందర్భంగా జరిగిన కళ్యాణోత్సవంలో పంచపారంపర్య దర్మకర్తలైన శ్రీ చెండపూడి కుటుంబీకులే శ్రీదారికి తలంబ్రాలు సమర్పించుకొన్నారు

లారీ ప్రమాదంలో 4గురి దుర్మరణం

తిరుపతి, ఏప్రిల్ 14 (నవవార్త) ఇక్కడికి 31 కిలోమీటర్ల దూరములో తిరుపతి - చిత్తూరు రోడ్డులో స్టైల్స్ కంపెనీ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించగా మరో ఆరుగురికి తీవ్ర గాయాలు తగిలాయి పాట్నా నుండి బెంగుళూరుకు 12 టన్నుల ఇనుప రాడ్స్‌ను తీసుకొని వెళుచున్న ఆ లారీ కోనంగివారిపల్లి వద్దనున్న స్టైల్స్ కంపెనీవద్ద కల్వర్ట్ రిపేరు కొరకు సగం రోడ్డును మట్టితో దిమ్మకట్టి ఉన్నందున గమనించని లారీ డ్రైవరు షడన్ బ్రేక్ వేయడంతో సిట్టగోడను డీకొని లారీ ఏటవాలుగా కాలువలోకి పడిపోవడంతో లారీ వెనుకనున్న ఇనుప కమ్ములు కాబిన్‌లోనికి దూసుకొనివచ్చి క్యాబిన్‌లో ఉన్న డ్రైవర్‌తో సహా ఐదుమందిలో నలుగురు అక్కడికక్కడే మరణించారు క్యాబిన్ భాగం అంతా రూపురేఖలు మాసిపోయి తుక్కు తుక్కు అయిపోయాయి లారీ వెనుక ఇనుప కమ్ములమీద కూర్చుని ప్రయాణిస్తున్న క్లీనర్ మోహన్ (30), రమణారెడ్డి, ఒంగోలుకు చెందిన సుబ్బారావు (33), బైరాగమ్మ దంపతులలో సుబ్బారావు చనిపోయారు బైరాగమ్మ కాళ్లు విరిగి ఆమె పరిస్థితి తీవ్రంగా వుంది డ్రైవరు హరిబాబు (35) మరో ముగ్గురిని తిరుపతిలోని రూయా హాస్పటల్‌లో చికిత్సకోసం చేర్పించారు చంద్రగిరి సి ఐ శ్రీ గోవిందస్వామి, ఎస్ ఐ శ్రీ సత్యనారాయణ ప్రమాద స్థలానికి హుటాహుటిన వెళ్లి గాయపడిన వారిని రూయా హాస్పటల్‌లో చేర్పించారు

కందుకూరుడివిజన్‌లో 24 ఉత్తమ పంచాయతీలు

కందుకూరు, ఏప్రిల్ 14 (నవవార్త) కందుకూరు డివిజనులో మండలానికి ఒక పంచాయితీ చొప్పున 24 గ్రామ పంచాయితీలను 1987-88వ సంవత్సరమునకు ఉత్తమపంచాయితీలుగా యిటీవల ఎన్నికచేసినట్లు డివిజనల్ పంచాయితీ ఆఫీసరు శ్రీ ఎస్ నరసింహారావు తెలిపారు

కందుకూరు మండలానికి ఓగూరు, పొన్నలూరు మండలానికి విప్పగుంట, ఒలేటివారిపాలెం మండలానికి పోలినేని పాలెం, దొనకొండ మండలానికి మంగినపూడి, కురిచేడు మండలానికి ఉలవపాడు, తర్లుపాడు మండలానికి సీతానాగులవరం, కొండేపి మండలానికి కొండేపి, శింగరాయకొండ మండలానికి పాకల, పొదిలి మండలానికి ఏబులక్కపల్లి, కొనకమిట్ల మండలానికి చినమునుగుండం, మర్రిపూడి మండలానికి గార్లపేట, ముండ్లనూరు మండలానికి బొప్పిడివారి పాలెం, తాళ్ళూరు మండలానికి బొద్దికూరపాడు, దర్శి మండలానికి మారెడ్డిపల్లి, పామముంతునిపాడు మండలానికి పాముంతునిపాడు, చంద్రశేఖరపురం మండలానికి పి ఎస్ పురం, వెలిగండ్ల మండలానికి గన్నవరం, పామూరు మండలానికి పామూరు, పెద్దచెర్లోపల్లి మండలానికి పి సి పల్లి, కనిగిరి మండలానికి శాఖవరం, లింగసముద్రం మండలానికి విశ్వనాథపురం, ఉలవపాడు మండలానికి రామాయపట్నం, గుడ్లూరు మండలానికి వెంకంపేట, జిరుగుమల్లి మండలానికి వందనవనం గ్రామ పంచాయితీలను ఉత్తమ పంచాయితీలుగా ఎంపికచేసినట్లు ఆయన చెప్పారు

ఇంక్రిమెంట్లు రాని పశువైద్య సిబ్బంది

దరిశి, ఏప్రిల్ 14 (నవవార్త) ప్రకాశం జిల్లాలోని కందుకూరు డివిజన్ పరిధిలో పనిచేస్తున్న పశువైద్య అసిస్టెంట్లకు గత సంవత్సరం జూలై నుండి నేటికి ఇంక్రిమెంట్లు అందకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ఈ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న కాంపౌండర్లకు సకాలంలో ఇంక్రిమెంట్లు అందజేస్తున్నారని, అయితే అధికార్లు తమ పట్ల నిర్లక్ష్య ధోరణితో ప్రవర్తిస్తున్నారని, సిబ్బంది తెలియజేశారు అధికార్లు ఇప్పటికైనా వెంటనే చర్యలు తీసుకుని తమకు రావల్సిన ఇంక్రిమెంట్లను ఇప్పించాలని, వారు విజ్ఞప్తి చేస్తున్నారు

చెరువులోపడి వ్యక్తి మృతి

నెల్లూరు, ఏప్రిల్ 14 (నవవార్త) స్థానిక ఇరశాలమ్మ గుడివద్ద వున్న చెరువులో మరణించివున్న ఒకవ్యక్తి మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు అతని జేబులో బంగారు వుంగరం వుందని, అతని ప్యాంటు జేబులో కొవ్వూరులో స్టాంపులు విక్రయించే వ్యక్తి అడ్రసు కూడా లభించిందని, ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నామని నెల్లూరు రూరల్ సి ఐ సి హెచ్ జకరయ్య వ్యక్తం చేసారు

1990 మార్చి 31 లోగా జీతాలు పొందవచ్చునని ఆశతో ఎదురు చూసుచున్న సిబ్బందికి నిరాశ ఎదురైందని ఆయన అన్నారు

ఇంటర్‌మీడియెట్ బోర్డు డైరెక్టర్ శ్రీ మాధవరెడ్డి తన పరిధిలోని పనిని పూర్తిచేసి బడ్జెట్ రిలీజ్‌కోసం సిద్ధంగా వుంచినప్పటికి ఆర్థిక శాఖామాత్యులు శ్రీ కె రోశయ్య ఖజానాలో డబ్బులేదనే నెపంతో మార్చినెలను దాటవేయటం విచారకరమని వారు తెలిపారు

గత ప్రభుత్వం ఏడ్పించి ఎట్టకేలకు ఒకఅవకాశం కల్పిస్తే, ప్రస్తుత ప్రభుత్వం తాత్సారమునకు పూర్తి బాధ్యత ఆర్థిక మంత్రి బాధ్యుడనే అనుమానించవలసి వచ్చుచున్నదని, కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టే ప్రభుత్వానికి 84 లక్షల రూపాయల బడ్జెట్ విడుదల ఏమంత కష్టతరము కాదని, ఇకనైనా ముఖ్యమంత్రి అయినా వెంటనే కలుగచేసికొని అన్‌ఎయిడెడ్ కళాశాల సిబ్బంది దీనస్థితిని గమనించి వెంటనే గ్రాంటును విడుదల చేయించవలసిందిగా శ్రీ జకరయ్య కోరారు

మాటుమడుగులో దారుణహత్య

నెల్లూరు, ఏప్రిల్ 14 (నవవార్త) జిల్లాలోని డక్కిలి మండలంలోగల మాటుమడుగు గ్రామంలో ఇరువర్గాల మధ్య వున్న పాత కక్షలు భగ్గుమని రేవూరు ఈశ్వరరెడ్డి అనే వ్యక్తి బుధవారం హత్య గావింపబడ్డాడు

హత్య గావింపబడ్డ వ్యక్తి మృతదేహం కనుపించకపోవడంతో ఒకరోజు అటు పోలీసులకు ఇటు ప్రజలకు కలవరం కలిగింది ఎట్టకేలకు పోలీసులు రంగప్రవేశం చేసి దండపోలు గ్రామ చెరువులోవున్న ఈశ్వరరెడ్డి మృతదేహాన్ని కనుగొని వెలికితీశారు

మాటుమడుగు గ్రామానికి చెందిన రేవూరు ఈశ్వరరెడ్డి గత కొంత కాలంగా గ్రామం వదలి నెల్లూరులో కాపురం వుంటున్నట్లు తెలిసింది ఈశ్వరరెడ్డి బుధవారం ఒక కేసుకు సంబంధించి కోర్టుకు హాజరుకావలసి వుండి వెంకటగిరి కోర్టుకు వెళ్లి హాజరై తిరుగు ప్రయాణంలో తన గ్రామమైన మాటుమడుగు చేరాడు

గూడూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ రాధ కథనం ప్రకారం ఆ గ్రామంవచ్చిన ఈశ్వరరెడ్డి తన మిత్రుడుతో కలిసి ఆ గ్రామంలోని ఆరుంధతీయ వాడలో మద్యం సేవించాడు అనంతరం అతను గ్రామంలోకి వస్తుండగా రాత్రి 9 గంటల సమయంలో ఆ గ్రామానికి చెందిన నరసారెడ్డి మరికొందరు మారణాయుధాలతో దాడిచేసి హత్య గావించినట్లు తనకు ప్రాథమిక విచారణలో వెల్లడైందని ఆయన చెప్పారు ఈ హత్యకు పూర్వం నిందితుడు నరసారెడ్డి తనను మృతుడు ఈశ్వరరెడ్డి హత్య గావించడానికి ప్రయత్నించినట్లు ప్రభుత్వ వైద్యశాలలలో చేరి పోలీసులకు ఫిర్యాదు ఇచ్చాడని ఆయన తెలిపారు అయితే నరసారెడ్డి ఫిర్యాదు పురస్కరించుకొని విషయావ్వేషణకై ఆ గ్రామం వెళ్లిన పోలీసులకు ఈశ్వరరెడ్డి హత్య గావించబడినట్లు తెలిసిందని అయితే మృతుడి జాడ తెలియరాలేదని, ఆ తరువాత తన సిబ్బంది గ్రామం వెళ్లి గాలింపు చేపట్టగా మృతుని మృతదేహం దండపోలు గ్రామ చెరువులో శుక్రవారం దొరికిందని ఆయన తెలియజేశారు

గూడూరు డి వై ఎస్ పి శ్రీ రమణకుమార్ శుక్రవారం సంఘటన జరిగిన స్థలాన్ని సందర్శించారు ఈశ్వరరెడ్డి హత్యోదంతం చుట్టుపక్కల గ్రామాల్లో సైతం ఆందోళన రేకెత్తించింది

వినియోగదారుల చైతన్యానికై సదస్సులు

పాల్వంచ, ఏప్రిల్ 13 (నవవార్త) వినియోగదారులను చైతన్యపరచి, వినియోగదారుల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించుకునే పద్ధతులను వివరించి వారిని జాగృతం చేసేటందుకు జిల్లా వినియోగదారులమండలి ఇంతవరకు కొన్ని మండల కేంద్రాలలో సదస్సులను నిర్వహించింది మండలి సంయుక్త కార్యదర్శి శ్రీ బోడేపూడి శేషగిరిరావు తెలిపారు

ఈ ఉద్యమం గ్రామీణప్రాంతాలలోకూడా వ్యాప్తిచెందటానికి ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు తమ సంస్థ చేపట్టిన ఈ స్వచ్ఛంద కార్యక్రమానికి అన్ని రాజకీయపార్టీల నాయకులు సహకారం అందిస్తున్నారని ఆయన తెలిపారు వ్యక్తిగత వైషమ్యాలతో వినియోగదారుల మండలి ఉద్యమాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నించడం సమంజసం కాదని ఆయన తెలిపారు

జీతాలులేక సిబ్బందిపాట్లు

పరుచూరు, ఏప్రిల్ 14 (నవవార్త) గత ప్రభుత్వం జి ఓ యం యస్ నెం 333/1989 ద్వారా జూనియర్ కళాశాలలను గ్రాంట్ ఇన్‌ఎయిడ్‌కు అడ్మిట్‌చేసి 5 మాసాలు గడచినా బడ్జెట్ విడుదల చేయక జాప్యం చేయుటవలన ఏళ్లతరబడి అన్-ఎయిడెడ్ కళాశాలలో పనిచేయుచున్న వేలాదిమంది సిబ్బందికి జీతాలు లేక ఆకలికి అలమటించే దురదృష్టకర పరిస్థితి ఏర్పడిందని, దీనిపై ప్రస్తుత ప్రభుత్వ జాప్యం కూడా ఒక కారణమని ఆంధ్రప్రదేశ్ జె సి టి ఎ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబరు శ్రీ సి హెచ్ జకరయ్య వ్యక్తం చేసారు

1990 మార్చి 31 లోగా జీతాలు పొందవచ్చునని ఆశతో ఎదురు చూసుచున్న సిబ్బందికి నిరాశ ఎదురైందని ఆయన అన్నారు

ఇంటర్‌మీడియెట్ బోర్డు డైరెక్టర్ శ్రీ మాధవరెడ్డి తన పరిధిలోని పనిని పూర్తిచేసి బడ్జెట్ రిలీజ్‌కోసం సిద్ధంగా వుంచినప్పటికి ఆర్థిక శాఖామాత్యులు శ్రీ కె రోశయ్య ఖజానాలో డబ్బులేదనే నెపంతో మార్చినెలను దాటవేయటం విచారకరమని వారు తెలిపారు

గత ప్రభుత్వం ఏడ్పించి ఎట్టకేలకు ఒకఅవకాశం కల్పిస్తే, ప్రస్తుత ప్రభుత్వం తాత్సారమునకు పూర్తి బాధ్యత ఆర్థిక మంత్రి బాధ్యుడనే అనుమానించవలసి వచ్చుచున్నదని, కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టే ప్రభుత్వానికి 84 లక్షల రూపాయల బడ్జెట్ విడుదల ఏమంత కష్టతరము కాదని, ఇకనైనా ముఖ్యమంత్రి అయినా వెంటనే కలుగచేసికొని అన్‌ఎయిడెడ్ కళాశాల సిబ్బంది దీనస్థితిని గమనించి వెంటనే గ్రాంటును విడుదల చేయించవలసిందిగా శ్రీ జకరయ్య కోరారు

వ్యవసాయరంగంలో ఉత్పత్తిలక్ష్యాలను అధిగమించిన రాష్ట్రం

తిరుపతి, ఏప్రిల్ 14 (నవవార్త) : 1990-91 సంవత్సరానికి ఆహారధాన్యాలను 139 లక్షల టన్నులు గానూ, మామిడిఅలను 24 లక్షల టన్నులు గానూ ఉత్పత్తి లక్ష్యాన్ని కేంద్రం నిర్ణయించినట్లు వ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎస్. జనార్దనరెడ్డి తెలిపారు ఇటీవల ఢిల్లీ ప్రధాన దేవాలయాల్లో ఏర్పాటు చేసిన రాష్ట్రాల వ్యవసాయ శాఖామంత్రుల సమావేశానికి శ్రీ జనార్దనరెడ్డి హాజరైనారు. 1989-90 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌లో ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం 130 లక్షల టన్నులు కాగా,133 లక్షల టన్నులు ఉత్పత్తి అయ్యాయని ఆయన అన్నారు అదేవిధంగా గత సంవత్సరం మన రాష్ట్రం నూనె గింజల ఉత్పత్తిలో ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించి అదనంగా 4 లక్షల టన్నులను ఉత్పత్తి చేయటం జరిగిందని ఆయన తెలిపారు. వ్యవసాయరంగంలో ఆంధ్రప్రదేశ్ యొక్క గణనీయ కృషికి కేంద్రం ఎంతో సంతృప్తి చెంది, రాష్ట్రంలోని వ్యవసాయ రంగానికి తన కేటాయింపును పెంచిందని ఆయన అన్నారు ఈ కేటాయింపు గత సంవత్సరం16 75 కోట్ల రూపాయలుండగా, ఈ సంవత్సరం 25 75 కోట్ల రూపాయలు ఉందని ఆయన వివరించారు ఇది 1990-91 సంవత్సరానికి అన్ని రాష్ట్రాల కేటాయింపు కంటే అధికమని మంత్రి అన్నారు

కేంద్రం రాష్ట్రాలకు సరిపడినంత ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు సరఫరా చేయకుండా, ప్రతి రాష్ట్రానికి ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించి చేతులు దులుపుకుంటున్నదని, ఈ విషయంలో సమగ్రమైన విధానం అనుసరించాలని తాను ఢిల్లీ సమావేశంలో డిమాండ్ చేసినట్లు శ్రీ జనార్దనరెడ్డి తెలిపారు

వ్యవసాయ కూలీల సంక్షేమానికై ఒక నిర్దిష్ట పథకాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని తాను ఆ సమావేశంలో కేంద్రాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు

కర్షక పరిషత్ భవితవ్యం ఏమిటని ప్రశ్నించినప్పుడు, దీన్ని గురించి ముఖ్యమంత్రితో ఏప్రిల్ 17వ తేదీన తాను సమావేశమవుతున్నట్లు, దీని విషయమై తుది నిర్ణయాన్ని ప్రస్తుత విధాన సభ సమావేశాల ముగింపులోగా తీసుకోవటం జరుగుతుందని అన్నారు

జనార్దనరెడ్డి

చెన్నాతో చర్చలు వాయిదా

నెల్లూరు, ఏప్రిల్ 14 (నవవార్త) జిల్లాలో నెలకొని వున్న కరువు పరిస్థితుల్ని ప్రజా ప్రతినిధులతో కలిసి వెళ్లి ఈ నెల 16వ తేదీ ముఖ్యమంత్రితో జరిపే చర్చలు వాయిదాపడ్డట్లు జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ డేగా నరసింహారెడ్డి తెలియజేశారు

ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అరోజు ఢిల్లీ వెళుతున్నట్లు తెలియడంతో తమ చర్చలు వాయిదాపడ్డట్లు, త్వరలో చర్చల తేది తెలియవరుస్తున్నట్లు ఆయన తెలిపారు

కిరోసిన్ కోటా లేక ప్రజల ఇక్కట్లు

పర్చూరు, ఏప్రిల్ 14 (నవవార్త) మార్చినెల కిరోసిన్ కోటా పర్చూరు మండలమునకు విడుదల చేయకపోవటంవలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నట్లు పర్చూరు మండల ఆహార సలహా సంఘ సభ్యులు శ్రీ తులసి వెంకటేశ్వర్లు, శ్రీ షేక్ మస్తాన్‌వలి తెలిపారు

తెలుగుగంగపై తిరుపతిలో చర్చలు

తిరుపతి, ఏప్రిల్ 14 (నవవార్త) తెలుగుగంగ విషయమై తిరుపతిలో ముఖ్యమంత్రి చెన్నారెడ్డిచే ఈనెల 21, 22 తేదీలలో ఏర్పాటు చేయబడిన ముఖ్యమంత్రుల స్థాయి సమావేశానికి హాజరుకావడానికి, కర్నాటక ముఖ్యమంత్రి తన అంగీకారాన్ని తెలిపారని, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్ పవార్ తన హాజరు విషయమై ఇంకా నిర్ధారించవలసి వుందని పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖామంత్రి శ్రీ చెంగారెడ్డి తెలిపారు

మద్రాసుకు 15టి యం సి ల మంచినీటిని సరఫరా చేసేందుకై కోట్ల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన తెలుగుగంగ పథకాన్ని అమలుపరచటంలో ఎదురయ్యే అడ్డంకులను అధిగమించడానికి ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో, ఆయా శాఖల మంత్రులు, కార్యదర్శులు పాల్గొనగలరని శ్రీ చెంగారెడ్డి తెలిపారు

ముఖ్యమంత్రి డా చెన్నారెడ్డి, నీటిపారుదల శాఖకు ఈ ప్రాజెక్టు పనుల అభివృద్ధిపై తమిళనాడు ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు పంపవలసిందిగా ఆదేశాలు జారీచేసినట్లు మంత్రి తెలిపారు

కృష్ణానదీ మిగులు జలాల పంపిణీ విషయం ఈ సమావేశంలో చర్చించటం భావ్యంకాదని, బచావత్ అవార్డు నిర్ధారించిన మేరకు 2000సంవత్సరం తర్వాతనే ఈ విషయం చర్చించవలసి వుంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలిపారు

మండల వ్యవస్

మరో మన్వంతరం (65)

బొల్లిముంత నాగేశ్వరరావు

ఈ సీరియల్ సమర్పిస్తున్న వారు MINAR FANS

సంధ్య చిన్నగా నవ్వుకుంది! ఆమెకు తెలుసు- తను చిన్నగా నవ్వుకునే సమయంలో, తండ్రి మనసులో వేయి డైనమేట్లు పేలుతుంటాయని అయితే- తండ్రి కోరుతున్న ఆ వ్యక్తి ముందు నిలబడినపుడు డైన మేట్లు పేలిన వేడి వేడిగానే వుంటుందో- చల్లారుతుందోనని ఆనంద్- అతను అనుచరులూ గెస్ట్ హౌస్‌లో కూర్చున్నారు

రాత్రి సంధ్య అవినాష్‌లు సాగర్‌ను తీసుకెళ్ళటం- తనను, తల్లి తండ్రి చివాట్లు పెట్టటం అన్నీ అతని బ్రెయిన్‌లో తిరుగుతున్నాయి ఏదో ప్రతీకార వాంఛ మనిషిని దహిస్తోంది

దీనంతకీ మూలం అవినాష్!

అతడు తనకోసం ఎందుకొచ్చాడో అర్థంకావటంలేదు

తన ప్రతిష్ఠనూ అతడు భగ్నం చేశాడు

సంధ్యను కూడా తనకు దూరం చేశాడు

ఇంతలో ఫోన్ మ్రోగింది

ఆనంద్ కళ్ళు క్షణక్షణం ఎర్రగా ఉబ్బుతున్నాయి ముఖం కందగడ్డలా మారింది

మెల్లిగా పోయి ఫోన్ అందుకున్నాడు

"హలో "

ఆనంద్ ముఖంలో రంగు మారింది

"ఎందుకు?"

" "

ఆనంద్ ముఖంలో చిరునవ్వు-

"అయితే త్వరగా బయలుదేరివస్తాను "

" "

ఆనంద్ ఫోన్ పెట్టేశాడు

తమ బాస్ ముఖంలో కనిపించిన ఆ చిరునవ్వు అనమయానికి ఆశ్చర్యం కలిగించినా- కారణం తెలుసుకోవాలని వారంతా కుతూహలంగా ఎదురు చూశారు

"మాకీ! నువ్ నాతో బయలుదేరు " ఆనంద్ అని లోపలికి పోయాడు తండ్రి మంత్రిగా మారినప్పుడు తమకు వచ్చిన ఫిస్టల్‌ను ఆనంద్ లోడ్ చేసుకున్నాడు ఆనంద్ వాలకం చూసి మారి భయపడ్డాడు

'ఆ ఫిస్టలేమిటి? ఈ బయలుదేరటం ఏమిటి? ఎక్కడికి బాస్!'

'ప్రమాదం ఏంజరుగదు ముందు బయలుదేరు'

బాస్ ముఖం మరలా గంభీరంగా మారిపోయింది వారిరువురూ తమ మారుతీ వాన్ ఎక్కి బయలుదేరారు

* * * *

'చేపల్ని గాలంద్వారా పేటాడేవాడు చిన్న చేపలకు ఒక గాలమూ, పెద్దచేపలకు మరో రకం గాలమూ వేసినట్టు-అతని వంచనాశిల్పం ఇక్కడ మాటల్ని మార్చుకుంది మొదటి మనుష్యులకు ప్రేమ అనే మాటల్ని వాడాడు సంధ్య విషయంలో ఆరాధనే మాటను వాడాడు ప్రేమ-ఆరాధన వేరు వేరుగా వుండవు, ప్రేమ ఉన్నచోటే స్త్రీ-పురుష సంబంధాల్లో ఆరాధన వుంటుంది అదే విషయాన్ని సంధ్యకు అప్పుడే చెపుదామనుకున్నాడు తను! అతగాడ్ని చూశాకే-అతని సమక్షంలోనే అన్నీ చెప్పాలి అతని నయవంచన్ని కుమార్తె ముందు బయట పెట్టాలి ఈ అంకురాన్ని ఈ క్షణమే తుంచి పారవేయాలి లేకుంటే ఈ విషబీజం తన కుమార్తెనీ, తననూ, తన సమస్తాన్ని, ఆక్రమించి సర్వనాశనం చేస్తుంది

తనకు నీతుల్ని, ఉపాయాల్ని వల్లించే సంధ్య, తనెంతగానో గర్వపడే సంధ్య, ఈ విషయంలో ఇంత అమాయకంగా ప్రవర్తించిందేం? వాడి నైజం తెలిసినప్పుడు, అప్పుడే వాడికెందుకని బుద్ధిచెప్పలేకపోయింది ఈ విషయాన్ని తెలివితక్కువగా తనదాకా తీసుకొచ్చిందేం !?

శ్రీధర్‌గారు గంభీరంగా అలాగే తన గదిలో కూర్చున్నారు ఆనంద్ కిచ్చి పెళ్లి చేద్దామనుకున్న సంధ్య ఇలా ఎందుకు మారిందో, ఈ కొత్తగా ఈ కుర్రవాడెవరో, సంధ్య మనసునిలా ఆకర్షించటమే మిటో ఆయనకు గజిబిజిగా వుంది సైగా కోపంగా వుంది

తమ సంధ్య ఇలా అమాయకంగా మాట్లాడిందేం?!

అతనిది ప్రేమకాదు-ఆరాధనాకాదు అతనిజీవితంలో అదివరకు తారసపడిన అమ్మాయిలకు పెద్దగా అస్తులుండివుండవు సంధ్యకు అస్తీ, అందం అన్నీ వున్నాయి

వయసు నైజాలా?

ఎంతవయసునైజమైనా, కొంత ఇంగితం ఉండాలి గదా?

ఆయన మనసులో ఆలోచనల హెళహెళలు!

ఇంతలో తలుపు మెల్లిగా నెట్టుకుని కుమార్తె లోనికి వచ్చింది

'డాడీ!'

'యస్ కమిన్'

'నేను చెప్పిన కుర్రవాడొచ్చాడు లోనికి తీసుకు రమ్మంటారా?'

'లోనికొద్దు బయటే వెయిటింగ్ రూంలో ఉంచు నేనే వచ్చి చూస్తాను '

శ్రీధర్‌గారికి ఆ వ్యక్తి లోపలికి రావటంకూడా యిష్టంలేదు ఆయన షర్టు తొడుక్కుని, చేతుల్ని తిరిగే మరో కుర్రవాడు కూర్చున్నాడు ఆయన్ను చూడగానే ఆనంద్ లేచినిలబడ్డాడు

రాత్రి తను చేసినదానికి శ్రీధర్ నుండి చివాట్లు వస్తాయని ఆనంద్ అభిప్రాయపడ్డాడు

ఇంతకుముందు సంధ్య తనకు ఫోన్‌చేసింది మా డాడీ నిన్ను చూడటానికి వెంటనే రమ్మన్నాడు ఏదో ముఖ్యమయిన విషయం మాట్లాడటానికని -

శ్రీధర్ గారిని కలిసి- తనెందుకు సాగర్‌ను కిడ్‌నాప్ చెయ్యాల్సి వచ్చిందో-సంధ్య స్థాయిమరచి అతనితో చనువుగా ఎందుకు తిరుగుతుందో అన్ని వివరాలు శ్రీధర్‌గారికి సమ్ముఖంగా వివరిద్దామనుకున్నాడు అందుకు సాక్ష్యంగా నూరికూడా కొంత వంత పాడటానికి ఉపయోగపడతాడనుకుని అతన్ని కూడా వెంటబెట్టుకువచ్చాడు (ఇంకాఉంది)

మినార్ ఫ్యాన్లు ఎవరైతే
మచ్చలేని పనితనమొక్కటే
నిజమైన గ్యారంటిగా,
నమ్మి కోరుకుంటారో
-వారి కోసమే
MINAR
ఇంటిని మైమరపించేది
మినార్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్
134 1వ అంతస్తు చంద్రలోక్ కాంప్లెక్స్ సరోజినిదేవి రోడ్
సికింద్రాబాద్ 500 003 ఫోన్ 844992 841341

రచయితతో ముఖాముఖీ.....

సి. హెచ్. రామారావు,
కుంకలగుంటు, నరసరావుపేట తాలూకా

మరో మన్వంతరం అర్థం ఏమిటో? తప్పకుండా వివరించాలి ప్లీజ్

మన్వంతరం అంటే డెబ్బై ఒక్క (71) దివ్య యుగాలనే అర్థంవుంది మనం ఇరవయ్యోశతాబ్దంలోకి అడుగు పెడుతున్నాం ఇంతవరకు నడిచిన 'మన్వంతరం'మయిక ఇక్కడితో ముగిద్దాం పాత తరాలకు చెందిన కాలదోషం పట్టిన ఆచారాలు, సాంప్రదాయాలు, కులాలు మానసిక సంకుచిత ఆలోచనలూ అంతంచేసి కొత్త తరానికి సరికొత్త యుగానికీ అవసరమయిన నవభావాలు, చైతన్యంతోకూడిన నూతన ధర్మాలూ ఆలోచనలు శాస్త్రీయమైన పరిష్కారాలే యువతరం దృక్పథంగా ఉండాలి "మరో మన్వంతరాని"కి ఆరంభం అక్కడే

* * * *

రచయిత చిరునామా
బొల్లిముంత నాగేశ్వరరావు
శాఖమూరివారివీధి, తెనాలి

లలిత కళా తరంగిణి

వృత్యం భావాశ్రయమైనది దీనిని పదార్థాభినయ రూపమైన మార్గం అని అంటారు ఇక వృత్తం తాళ లయాశ్రయమైన దేశీ పథమంటారు వృత్యము కంటె నాట్యం ఉదాత్తమైనది రసాశ్రయమైనది దీనిని సమాహార కళ అని అంటారు సమాహార కళ అంటే అనేకములైన కళల లక్షణాలతో కూడు కున్నదని అర్థం నాట్యశాస్త్రాన్ని గురించిన చాలా తాళపత్ర గ్రంథాలు తెలుగు లిపిలోనే లభ్యమయ్యాయని అంటారు అంటే ప్రాచీన కాలం నుంచీ తెలుగు వారు నాట్య కళ పట్ల ఎంతో అభిమానం చూపుతూ వచ్చారని అవగతం అవుతుంది క్రీస్తు శకం 11వ శతాబ్దికి పూర్వం లోనే ఆంధ్ర దేశంలో స్త్రీలు చతుష్షష్టి కళల్లో నిపుణులై వున్నారని, నృత్య, సంగీతాల్లో విస్తాతులని చెప్పబడింది

గీతం, వాద్యం, నృత్యం, ఆలేఖ్యం (చిత్రలేఖనం), విశేషకచ్ఛేద్యం (తిలక, పత్రభంగరచన), తండుల కుసుమబలి వికారాలు (బియ్యపు పిండితో, పూలతో భూత తృప్తికోసం పెట్టే ముగ్గులు), పుష్పాస్తరణం (పూలశయ్యలు, ఆసనాలు పేర్చడం), దశనవసనాంగరాగం(దంతాలకు, వస్త్రాలకు రంగులు అద్దటం), మణిభూమికా కర్మ (మణులతో బొమ్మలు నిర్మించడం) శయన రచనం (ఋతువులు, శీతోష్ణ పరిస్థితుల్ని బట్టి శయ్యలు సమకూర్చడం), ఉదకవాద్యం (జలతరంగిణి), ఉదకాఘాతం(వసంత కేళిలో పిచికారీతో నీళ్లు చిమ్మటం), చిత్రయోగములు (రకరకాల వేషాలతో పంచరించడం), మాల్య గ్రథనవికల్పాలు (చిత్రవిచిత్రాలైన పూల మాలికలు కూర్చటం), శేఖరకాపీడ యోజనం (పూలతో కిరీటాన్ని , తలచుట్టూ అలంకరించుకొనే పూల నగిషీలు కూర్చడం), నేపథ్య యోగములు (అలంకరణ విధానాలు), కర్ణపత్ర భంగములు (నిమగు దంతాలతోను, శంఖాలతోను చెవులకు అలంకారాలు కల్పించుకోవడం), గంధయుక్తి (అత్తరులు మొదలగునవి చేసే నేర్పు), భూషణ యోజకములు (సొమ్ములు పెట్టుకొనే విధానం), ఇంద్రజాలములు (చూపేవారి కళ్లను భ్రమింపచేయడం), కీసుమరయోగం (సుభగంకరణాది యోగములు), హస్తలాఘవం(చేతుల్లో వున్న వస్తువులు మాయం చేయటం) , విచిత్ర శాకయూషక్ష్య వికార క్రియలు (రకరకాల తినబండారాలు వండటం), పానక రస రాగాసవ యోజనం (పానకాలు, మద్యాలు తయారుచేయడం), సూచీవాన కర్మ (బట్టలు కుట్టడం), సూత్రక్రీడ (దారాలని ముక్కలుచేసి, కాల్చి, మళ్లీ మామూలుగా చూపడం), వీణాడమరక వాద్యములందునేర్పు, ప్రహేళికలు (సామాన్య అర్థం మాత్రం పైకి కనిపించేస్తూ, గంభీరమైన అర్థం గర్భితమయేట్టు కవిత్వం చెప్పడం), ప్రతిమాల (కష్టపద్యాలు చదవడం), దుర్వాచక యోగములు (విలాసం కోసం క్లిష్టరచనలు చదవటం) పుస్తక వాచనము (అర్థవంతంగా చదివే నేర్పు), నాటకాఖ్యాయికా దర్శనం (నాటకాలు, కథలకు సంబంధించిన జ్ఞానం), కావ్యసమస్యాపూరణం, పట్టికా వేత్ర బాణ వికల్పాలు (ప్రేముతో కుర్చీలు, మంచాలు అల్లడం), తక్షకర్మ (విలాసం కోసం బొమ్మలు చెయ్యడం), తక్షణము (క్రరవనితో నేర్పు, వాస్తువిద్య), రూప్య రత్నపరీక్ష, ధాతువాదం, మణిరాగాకరజ్ఞానం, వృక్షాయుర్వేద యోగాలు, మేషకుక్కుట లావక యుద్ధ విధి, శుకసారికా ప్రలాపనము, ఉత్పాదనం, సంవాహక కేశమర్దన కౌశలం, అక్షర ముష్టికా కథనం, మ్లేచ్ఛిత కవి కల్పములు, దేశభాషా విజ్ఞానం, పుష్పశకటిక, నిమిత్తజ్ఞానం, మంత్రమాతృక, ధారణమాతృక, సంపాద్యము, మానసేక్రియ, కావ్యక్రియ, అభిదన కోశపుందోవిజ్ఞానం క్రియాకల్పం, భవితకి యోగాలు (మారువేష ధారణ), వస్త్రగోపన, దూత్యవిశేషాలు, ఆకర్షక్రీడలు, బాల క్రీడనకములు వైనయికీ జ్ఞానం (గజ, అర్థశాస్త్ర పరిజ్ఞానం), వైజయికీ విద్యలు, వ్యాయామికీ జ్ఞానం, వీటిని చతుష్షష్టి కళలని అంటారు

కాకతీయ రాజుల కాలంలో నాట్యకళకు మంచి ప్రోత్సాహం లభించిన దనడానికి మనకు దృష్టాంతాలు కనిపిస్తాయి గణపతి దేవుని సేనానాయకుల్లో ఒకడైన జాయపుడు నృత్య రత్నావళి అనే నాట్య గ్రంథాన్ని వ్రాశాడని రామప్ప దేవాలయంలో కనిపించే నృత్యరూపమైన సుందర విగ్రహాలు నృత్యరత్నావళి గ్రంథంలోని లక్షణాలకు అనుగుణంగా మలచబడినవని అంటారు

అలాగే రెడ్డి రాజులు, పద్మనాయకరాజులు కూడా నాట్య సంగీతాలను బాగా పోషించారు కుమార గిరిరెడ్డి వసంతరాజీయమనే నాట్యశాస్త్ర గ్రంథాన్ని వ్రాశాడు విజయనగర రాజులు కూడా లలిత కళలను గొప్పగా ఆదరించారు ఆరోజుల్లో దేవాలయాల్లో నాట్యమండపాలుండేవి దేవదాసీలు ఆ మండపాల్లో నాట్యం చేసి ప్రజల్ని ఆనందింపచేసేవారు కూచిపూడి వారు అప్పటికే నాట్యకళలో లబ్ధప్రతిష్ఠులయారు అలాగే మధుర, తంజావూరు నాయకులు, దక్షిణదేశాన్ని పాలించే సమయంలో యక్షగానాలనబడే దేశీ నాటకాలు ప్రాచుర్యం పొందాయి ఈ కాలం నాటి వాడే అయిన క్షేత్రయ్య వ్రాసిన మొవ్వగోపాల పదాలు శృంగార రసపూరితములైనవి రస భావ పూరితములైన క్షేత్రయ్య పదాలు రమణీయ వర్ణనలతో అభినయానికి బాగా అనుకూలమయ్యాయి ఈ కారణంగానే నట్టువరాండ్రు తమ అభినయానికి క్షేత్రయ్య పదాలను ఆలంబనం చేసుకుంటూవచ్చారు కృష్ణాజిల్లా మొవ్వగ్రామస్థుడైన క్షేత్రయ్య తంజావూరు మొదలైన దక్షిణదేశపు పట్టణాలకు వెళ్లి, అచ్చటి ఆలయాలని, రాజులను దర్శించి పెక్కు పదాలు రచించాడు కృష్ణభక్తుడైన క్షేత్రయ్య పేల సంఖ్యలో పదరచనలు చేశాడంటారు కాని అందులో మనకు లభ్యమైనవి వందల సంఖ్యలోనే క్షేత్రయ్య మువ్వగోపాల పదాలలో మచ్చుకి ఒక ఉదాహరణ

ఎవ్వడే ఎవ్వడే? ఓ భామ వీడెవ్వడే
ఎవ్వడే నేను పవ్వళించిన పేళ
పువ్వు బాణమేసి రవ్వచేసిపోయె
గరిత వానికి నేను సతమా? నన్ను
గద్దించి పలుకుటుచితమా? నా
పురుషుడూరలేని ప్రొద్దుమాపటిపేళ
నుద్దులుదేలించి ముద్దులిట్టుకపోయె
నీలమేఘశ్యామలాంగుడు మంచి
మేలు పీతాంబరధరుడు
వాడు లీలతో పదియారు వేల గోప
స్త్రీల నేలిన మువ్వగోపాలుడని పోయె
క్షేత్రయ్య పదాలేలేకపోతే దక్షిణాదిన అభినయకళే లేదని ఈ నాట్యకళాకోవిదులంటారు క్షేత్రయ్యకు కొన్ని శతాబ్దాలముందు జయదేవుడు అష్టపదులు రచించాడు అవి కూడా శృంగార రస నిలయాలై నాయికా నాయకుల విరహ వియోగాన్ని వర్ణిస్తాయి ఈ అష్టపదుల్ని కూడా ఆంధ్రదేశంలో నర్తకీలు విరివిగా ప్రదర్శిస్తారు కాని క్షేత్రయ్య పదాల్లోనే అభినయానికి ఎక్కువ అవకాశం వుండటంవల్ల వాటి పట్ల ఎక్కువ మక్కువ ప్రదర్శితమౌతూ వుంటుంది

నాట్యాచార్యులు శ్రీ వనమర్తి వెంకటేశ్వర శర్మ శిష్యురాలు, కుమారి మాజేటి శోభారాణి చక్కని అభినయ కౌశలంకల నర్తకి నృత్యనాటికలలో ఈమె పోషించిన పాత్రలు కళాభిమానుల ప్రశంసలందుకున్నాయి. పార్వతి పరిణయంలో పార్వతి, తులసీ జలంధరలో పార్వతి, దక్షయజ్ఞంలో చంద్రుడు, మహిషాసురమర్దనలో శ్రీమహిషుడు, కీచకవధలో మధేష్ణ, వాసవికన్యకాపరమేశ్వరిలో వాసవి మొదలయిన పాత్రల్లో అభినయం ఈమెకు మంచి పేరు తెచ్చాయి విజయవాడ రోటరీక్లబ్, వాసవీ మహిళా మండలి, శారదా కళాసమితి, త్యాగరాజ కళా సమితి, నిడుదవోలు సంగీతసభ, రసతరంగిణీవారి ఆధ్వర్యంలోను, కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర కళాక్షేత్రం, శ్రీ బాలాత్రిపురసుందరి కూచిపూడి నాట్యకళా క్షేత్రంలోను కుమారి శోభారాణి నృత్య ప్రదర్శనలిచ్చారు ఇంత వరకు ఆమె 85 ప్రదర్శనలు వరకు ఇచ్చారు బహ్మాండలిలో ప్రారంభించి అష్టపదులు, నారాయణీయం, శివపార్వతుల నృత్యం , గోపికాకృష్ణ, వినాయక క్షేత్రం, తరంగం, కృష్ణశబ్దం, దశావతారాలు, తిల్లానా వరకు ఏకబిగిన పూర్తి కార్యక్రమం ప్రదర్శించి ప్రశంసలందుకొనే ఈవర్ధమాన నర్తకి నృత్య పోటీల్లో బహుమతులు కూడా పొందింది.

-పుష్పమి

మృత్యుముఖాన కరుణాసప్తస్వరాలు

అది క్రీశ. 30వ సంవత్సరం. శుక్రవారం ప్రపంచానికి వడిబోడ్డున నున్న ఎరూషలేము పట్టణవీధుల్లో కోలాహలం "శిలువ వేయండి" "శిలువ వేయండి" కొందరలా కేకలు వేస్తుంటే, ఎందుకు?

ఈ కరుణామయునికా శిలువశిక్ష!

కుంటివారికి కాళ్ళిచ్చి, గ్రుడ్డివారికి చూపునిచ్చి, కుష్టురోగుల్ని స్పృష్టపరచి మరణించిన వారిని సహితం లేపిన ఈ జీవవాదునికా మరణశిక్ష! దుఃఖితుల్ని ఓదార్చి, అనాథల్ని ఆదరించి, ఆకలిగొన్న వారికి ఆహారాన్ని పంచిపెట్టి అద్భుతాలెన్నో జరిగించిన ఆపద్బాంధవునికా ఈ శాపకరశిక్ష! కంటికి కన్ను, పంటికి పన్ను అన్న ధర్మశాస్త్ర వచనాలకు తిలోదకాలిచ్చి, ఒకరు ఒక చెంపపై కొడితే మరో చెంప చూపమని, ద్వేషించే వారిని ప్రేమించమని, దూషించే వారిని దీవించమని నవచైతన్య ప్రేమైక శాంతి విప్లవ బాటలపై మానవాళిని నడిపించ వచ్చిన యేసుక్రీస్తుకా ఈ క్రూర కఠోర శిలువ శిక్ష!!

పారమార్థిక సత్యాలను సామాన్యమానవులకు సహితం అర్థంకావడానికి వీలుగా మలచబడిన ఉపమానాలతో ప్రబోధిస్తూ తన చూపులో మాటలో అడుగులో ప్రతిక్రియలో పవిత్రతనే ప్రవహింపజేస్తూ కరుణనే కనిపించజేస్తూ పెదకి పట్టుకోడానికైనా విమర్శించ అగుపించకుండా మానవాళికి మార్గదర్శియై ప్రవర్తించిన దయా సముద్రునకు దాసశీలునకు విరాడంబరునకు సమమవ నిష్కళంక నిర్మల నిస్వార్థ

తేజోమూర్తికా ఈ మరణశిక్ష!! ఎందరో రోధిస్తున్నారు రొమ్ము కొట్టు కొంటున్నారు ప్రధాన యాజకుల్ని, ప్రజల పెద్దల్ని ఇదేమి అన్యాయమని అడిగే ధైర్యంలేక లోలోన కుమిలి పోతున్నారు రోమా గవర్నరు పిలాతు సహితం కేవలం అనూయచేత మాత్రమే వారు ఆయనను తనకు అప్పగించి పిలువ వేయమని కేకలు వేస్తున్నారని గ్రహించి ఆయనను విడుదల చేయడానికి ప్రయత్నించాడు అయితే వారు మరింతగా కేకలు వేస్తూ యేసుని శిలువవేయాలని వినాదాలు చేస్తుండగా ఇక గత్యంతరం లేని రోమా గవర్నరు పిలాతు "ఈ నీతిమంతుని రక్తాన్ని గూర్చి నేను నిరపరాధినంటూ" ప్రజా సమూహముందు నీళ్ళతో తన చేతులు కడుగుకొని యేసుని వారి కప్పగించాడు

అంతట సైనికులు పంచోల్లా ఆయన పై ఎగబడ్డారు ఆయన వస్త్రాల్ని తీసివేసి ఎర్రని అంగీని తొడిగారు గాలపుముళ్ళు కలిగిన కొరడాలతో ఆయన దేహాన్ని దెబ్బలతో చీల్చి వేశారు

ముళ్ళ కిరీటాన్ని ఆయన తలకు చుట్టి, గడ్డపు వెంట్రుకలు లాగుతూ పిడిగుద్దులు గుద్దుతూ ఉమ్మి ముఖానవేస్తూ, దుమ్ము నెత్తినజల్లుతూ "యూదులరాజా"! శుభమూ అంటూ వారిపై ఆయనకు పగలేదు - తన పెదవి విప్పి ఒక్క పరుష వాక్యమైనా పలుకలేదు మౌనంగా వారి క్రౌర్యాన్నంతా భరిస్తూ పరలోకపు తండ్రికి వారిని క్షమించమంటూ ప్రార్థిస్తున్నాడు - ఏ ప్రేమ సందేశాన్ని ఇన్నేళ్లుగా తాను భూమిపై అందించినవాడో, ప్రేమతో వ్యవహరించినవాడో, ఆ ప్రేమలో రవ్వంతైనా తరిగిపోక శిలువ వేదనతో సహితము నిలబడినాడు అమాయూ ద్వేషాగ్ని జ్వాలల్లో మాడిమసైపోతున్న ప్రపంచాన్ని రక్షించగలిగింది శాంతి సమాధానాల నందించగలిగింది ప్రేమ మాత్రమే యని ఈ మొదటి మాట ద్వారా ఆయన తెలియజేస్తున్నాడు -

రెండవదిగా ఆయన పలికిన మాట

"నేడు నీవు నాతో కూడా పరదైసులో వుందువు" యేసుక్రీస్తు ఈ లోకంలో వున్నప్పుడు పాపులతోనే స్నేహంచేశాడు పాపుల మధ్యనే సంచరించాడు పాపుల స్నేహితుడని పిలువబడ్డాడు జబ్బుగా వున్నవారికి వైద్యుడెట్లు అవసరమో అట్లే నేను పాపులనే పిలువ వచ్చానన్నాడు ఆయన శిలువ వేయబడినప్పుడు సహితం ఇద్దరు నేరస్థులమధ్య ఆయన శిలువ వేయబడినాడు వారిలో యేసుకు కుడివైపున వ్రేలాడుతున్న "దిన్‌మన్" అనే దొంగ యేసు ప్రేమచేత ఆకర్షించబడ్డాడు యేసు మానవమాత్రుడు కాదని గ్రహించాడు ఈ శిలువ శిక్ష తనకు న్యాయమే ఏ పాపామెరుగని యేసు కెందుకీ శిక్ష! పదే పదే బాధపడ్డాడు ఆ ప్రేమమూర్తి సన్నిధిలో తన పాప జీవితాన్ని తలపోసి పశ్చాత్తపడ్డాడు కొన్ని క్షణాలలో తమ కన్నుమూయడం ఖాయమే ఆ తడువరి యుగయుగాల నరకాగ్ని తనకు తప్పదు అయితే ఈ నరకాన్ని తప్పించగలిగేవాడు దివ్యరాజ్యంలో రాబోయే వాడు యేసు మాత్రమే ఈ క్షణాన్ని జారవిడవకుండా యేసుని అర్థిస్తున్నాడు

దిన్ మన్ "యేసూ! నీవు నీ రాజ్యములో వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకం చేసికో" యేసు వెంటనే జవాబు చెప్పాడు "నేడు నీవు నాతో కూడా పరదైసులో వుందువు" అభయమిచ్చాడు పశ్చాత్తాప్తులకు ప్రభుని ప్రాపకం దొరుకుతుందని పరలోకం వారికి సమీపంగా వుంటుందని తన జవాబు ద్వారా ప్రపంచానికి ప్రభువు తెలియజేస్తున్నాడు

మూడవదిగా ఆయన పలికిన మాట "అమ్మా! ఇదిగో నీ కుమారుడు" శిష్యనిమాచి- ఇదిగో నీ తల్లి

ఆ శిలువ చిత్రహింసలలో సహితం యేసు ఈ లోకములో తాను మానవునిగా జన్మించడానికి సాధనమైన తన తల్లి బాధ్యతను విస్మరించలేదు ఆనాడు పీఠాయి కొండపై "నీ తల్లి దండ్రులను ప్రేమించమని ఆజ్ఞాపించిన దేవుడు కుమారుని రూపంలో వెరవేరుస్తున్నాడు. తమ ప్రేమించిన శిష్యునికి తల్లి బాధ్యత అప్పగిస్తున్నాడు- తల్లిదండ్రులను సన్మానించి ప్రేమించి పుత్రధర్మమందు ఆదరించు బాధ్యత ప్రతి బిడ్డ

తప్పనిసరిగా వెరవేర్చవలసినదిగా శిలువ నుండి ప్రభువు ప్రబోధిస్తున్నాడు వాళ్లనదిగా ఆయన "నాదేవా! నాదేవా! నన్నెందుకు వెయ్యి విడిచితివి?" భయంకరమైన కారుచీకటి మధ్యాహ్నం మొదలుకొని 3 గంటల వరకు వ్యాపించింది- వింత గొలిపే ఆ పరిస్థితిలో ఆయన ప్రార్థన చేస్తున్నాడు ఈ లోకంతో కష్టములనే కారుచీకట్లు మానవ జీవితంలో తాత్కాలికముగా కమ్ముకొనవచ్చునుమగాని తను నమ్మిన దేవుడు అట్టి పరిస్థితి నుండి తనను విడిపించగలడని ఆయన ఎన్నడు విడనాడేవాడుకాడనే గొప్ప సత్యాన్ని ఈ మాట ద్వారా ప్రభువు తెలియజేస్తున్నాడు-

ఐదవదిగా ఆయన పిలువలో పలికిన మాట "నేను దప్పిగొనుచున్నాను" ఆ శిలువ చిత్రహింసలలో ఎంతో రక్తము కారుటవలన కారిపోగా ఆయన దప్పిగొనుట వాస్తవమే-అయితే అంతకు మించి పాపపు తృష్ణతో ఎండ మావులలో పయనించే మానవ జీవిత పరివర్తనకై ఆయన దప్పిగొనుచున్నాడు-ఆరవదిగా ఆయన పలికిన పలుకు "సమాప్తమైనది" విశ్వచరిత్రలో యేసు ఒక్కడు తప్ప తమ కార్యాలు సమాప్తమైనవని చెప్పి విజయ నినాదంతో ఈ లోకాన్ని విడిచిన వారు మరెవ్వరూ లేరు-హిట్లర్, నెపోలియన్, అలెగ్జాండర్ ఎందరోవీరులు ప్రపంచాన్ని జయించిన విజేతలు ఈ మాట పలుకలేకపోయారు శిలువలో గొప్ప సంతృప్తితో యేసు ఈ మాట చెబుతున్నాడు-

చివరిగా "తండ్రీ! నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను" అంటూ ప్రాణము పెట్టుటకు తిరిగి తీసికొనుటకు తనకు అధికారము కలదని ఆయన వదే వదే వక్కాణించిన మాటలలోని సత్యమును ఋజువు చేస్తున్నాడు- మానవ పాప ప్రాయశ్చిత్తార్థమై తన దేహమును మహాయజ్ఞముగా అర్పించవచ్చిన ఆ త్యాగమూర్తి ఆ మహోన్నత కార్యమును విజయవంతముగా ముగించి తన ఆత్మను దేవుని కప్పగించినాడు విడిపోయిన దైవమానవ మైత్రిని పునరుద్ధరించినాడు



-కంభం వేదనాయకం

ఒరులేయవి యొనరించిన వరవర యప్రియము తన మనంబునకగుదా
నొరులకువి పేయకునికి పరాయణము పరమ ధర్మపదములకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు · 1938-1972

యుద్ధ మేఘాలు?

భారత ఉపఖండంపై మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకొంటున్నాయా? దాదాపు ఇరవై ఏళ్ళ తర్వాత భారత- పాకిస్తాన్‌ల మధ్య మరో యుద్ధం ప్రజ్వరిల్లనున్నదా? పాకిస్తాన్ వాలకం చూస్తుంటే అలాగే అనిపిస్తున్నది మన ప్రధాని శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ వెచ్చరికలు వింటూ ఉంటే యుద్ధం మన పొలిమేరల్లో పొంచి ఉన్నదనే అనిపిస్తున్నది

ప్రధాని శ్రీ విశ్వనాథ ప్రతాప్‌సింగ్ గత వారం పదిరోజులలో పాకిస్తాన్ యుద్ధోన్మాద పోకడను గురించి పలుసార్లు ప్రస్తావించారు. పాకిస్తాన్ మన మీదికి దండెత్తి వచ్చే పక్షంలో దాని సంగతి తేల్చివేసేదాక ఊరుకోబోమని ప్రధాని శ్రీ సింగ్ లోక్‌సభలో ప్రకటించారు పాకిస్తాన్‌తో మరో యుద్ధానికి మానసికంగా సన్నద్ధం కావలసిందని అట్టి పరిస్థితులలో శత్రువును ఉక్కు బలంతో ఎదుర్కోవలసి ఉంటుందని దేశ ప్రజలకు ఆయన పిలుపు ఇచ్చారు జాతీయ సమగ్రతామండలి సమావేశానికి పోజరైన ముఖ్యమంత్రులనుద్దేశించి మాట్లాడినప్పుడు కూడా ప్రధాని పాకిస్తాన్ కాలుదువ్వే ధోరణిని గురించి ప్రస్తావించారు కాశ్మీర్‌లో అది సాగిస్తున్న విద్రోహకాండను వివరించారు కాశ్మీర్ సమస్య పరిష్కారంలో కేంద్రానికి తమ పూర్తి మద్దతు, అండదండలు ఉంటాయని ముఖ్యమంత్రులందరూ ఒక్క కంఠంతో ప్రకటించారు బాహ్య, అంతర విద్రోహశక్తులు దేశ సమగ్రతకు ముప్పు తలపెట్టినప్పుడు రాజకీయ విభేదాలను విస్మరించి దేశ ప్రజలందరమూ కలిసి సంఘటిత శక్తిగా అట్టి ముప్పును ఎదుర్కోవాలనే దీక్ష ముఖ్యమంత్రుల ప్రకటనలో ప్రస్ఫుటమయింది

పాకిస్తాన్ మనపై యుద్ధానికి సన్నద్ధమౌతున్నదని తాజాగా శుక్ర, శనివారాలలో కూడా ప్రధాని హెచ్చరించారు పాకిస్తాన్ తన సైనిక రాడార్‌లను సరిహద్దులకు చేరువగా జరిపిందని, వైమానికదళ స్థావరాలను యుద్ధ సన్నద్ధతలో ఉంచిందని ప్రధాని పేర్కొన్నారు.

కాశ్మీర్‌లో వేర్పాటువాద విద్రోహులకు పాకిస్తాన్ బాహాటంగా సహాయాన్ని అందజేస్తున్నది ఈ తప్పుడు పనిని తక్షణమే మానుకోవలసిందని మనం చేస్తున్న విజ్ఞప్తులను వెడచెవిని పెడుతున్నది 1972నాటి సిమ్లా ఒప్పందాన్ని గౌరవించి ఇండియాతో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవలసిందని తన హితులు, సన్నిహితులు చెప్పిన మాటలను సైతం వినిపించుకోలేదు కాశ్మీర్ విద్రోహుల ఆగడాలు నానాటికీ మరింత తీవ్రమౌతున్నాయి ఢిల్లీలో, బొంబాయిలో బస్సులలో, రైళ్లలో బాంబు పేలుడు సంఘటనలు విద్రోహకాండ విస్తరణకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి ఉపేక్షిస్తే విద్రోహ మూకలు మరింత పెచ్చరిగిపోయే ప్రమాదమున్నది ఇదిలా వుంచి కాశ్మీర్ పెల్లుబికిన్నట్టులకు పాకిస్తాన్ నైతిక మద్దతుతోబాటు ఆర్థిక, పారార్థికమైన సహాయాన్ని విద్రోహకాండలో శిక్షణను అందజేస్తున్నది కాశ్మీర్‌లో తిరుగుబాటుకు మద్దతు ఇవ్వడానికి పాకిస్తాన్ ప్రధాని బేనజీర్ భుట్టో 10కోట్ల రూపాయల నిధిని ప్రకటించారు అలాగే ఆమె రాజకీయ ప్రత్యర్థి, పంజాబ్ ముఖ్యమంత్రి నవాజ్ షరీఫ్ ఐదుకోట్ల రూపాయల విరాళాన్ని ప్రకటించారు కాశ్మీర్‌లో కిడ్నాప్‌లు, హత్యలు జరుపుతున్న జమ్ము- కాశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ విద్రోహుల నాయకుడు అమానుల్లాఖాన్‌కు పాకిస్తాన్ ఆశ్రయం ఇస్తున్నది అమానుల్లాఖాన్ ఇటీవలనే పాకిస్తాన్ నుంచి అమెరికా వెళ్లి, అక్కడ ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో పత్రికాగోష్ఠి ఏర్పాటు చేసి ఇండియాపై అవాకులు, చెవాకులు వాగాడు ఇదంతా ఏమి చెబుతున్నది? కాశ్మీర్‌లో కల్లోలాగ్నులమీద పాకిస్తాన్ కడవలతో ఆజ్యం పోస్తున్నదనే సంగతి రుజువు కావడం లేదా?

ఇండియాను కవ్వించి కదనానికి రప్పించే కుట్రను పాకిస్తాన్ అమలు చేస్తున్నది పాకిస్తాన్‌లో చిరకాలం తర్వాత ఎన్నికల ద్వారా సప్రజాస్వామికంగా అధికారంలోకి వచ్చిన బేనజీర్ భుట్టో ప్రభుత్వం సైన్యం నుంచి మతోన్మాద ప్రత్యర్థి శక్తుల నుంచి ఎదురౌతున్న ముప్పును తాత్కాలికంగానైనా తప్పించుకోవటానికి సైన్యం ఆకాంక్ష మేరకు యుద్ధానికి సిద్ధపడుతున్నదని రూఢి అవుతున్నది

అయితే, పాకిస్తాన్ ఏ పద్ధతిలో యుద్ధానికి వస్తుందనేది రూఢిగా చెప్పలేము దానికి పలురకాల మోసకారి పద్ధతులు తెలుసు అందులోని ఒక పద్ధతే కాశ్మీర్ విద్రోహులకు అది సహాయం అందజేయటం ఈ పద్ధతిద్వారా భారత ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా చేసి అప్పుడు నేరుగా దండెత్తి రావడం అది ఆచరించదలచుకొన్న ఒకానొక వ్యూహం అయి ఉండవచ్చు అప్పుడు కూడా నేరుగా మిలిటరీ దుస్తులలో రాకుండా దొంగచాటుగా పౌర దుస్తులలోనే సైన్యాన్ని కాశ్మీర్ భూభాగం మీదికి పంపించే ఆలోచన పాకిస్తాన్‌కు ఉండి ఉండవచ్చు 1965 యుద్ధానికి ముందు పాకిస్తాన్ ఈపనే చేసింది పాకిస్తాన్ ఎన్ని విధాలైన కుట్రలు, కూహకాలు పన్ని భారతదేశ సమగ్రతను దెబ్బతీయాలని చూసినా వాటివల్ల ఇండియాకు తాత్కాలికంగా తలనొప్పికలుగుతుందేగాని శాశ్వత నష్టం మాత్రం అవతలిపక్షమే భరించవలసి వస్తుంది యుద్ధమే తథ్యమైతే భారతదేశం పాకిస్తాన్ పీచమణిచే వరకు నిద్రపోదని ప్రధాని శ్రీ విశ్వనాథప్రతాప్‌సింగ్ లోక్‌సభాముఖంగా చేసిన హెచ్చరిక ముమ్మాటికీ వాస్తవమౌతుంది

అయితే ప్రపంచంలో పలుప్రాంతాలలో ఉద్రిక్తతలు నడలి, ఉక్కుపాదాలు తొలగి సామరస్య పూర్వక, సప్రజాస్వామిక వాతావరణం నెలకొంటున్న దశలో స్వేచ్ఛా, శాంతి కాముకులైన భారత ఉపఖండం ప్రజలు యుద్ధ బీభత్సంలోకి నెట్టవేయబడుతూ ఉండడమే అత్యంత బాధాకరమైన అంశం

పార్టీలో అసమ్మతి పెరుగుతున్నా చెన్నా చేతిలోనే తురుపుముక్కలు

అందరికీ ఆశ్చర్యం కలిగించే విధంగా రికార్డును స్పష్టిస్తూ నాలుగు నెలలకింద అధికారంలోకి వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్‌లో అసమ్మతి నానాటికీ ముదిరిపోతున్నది మంత్రివర్గ విస్తరణలో అన్నివర్గాలవారికి సమాన ప్రాతినిధ్యం లేకపోవడం, ముఖ్యమంత్రి ఏకపక్షంగా కొన్ని నియామకాలు చేస్తున్నారని ఆరోపణలు రావడం, నక్సలైట్ల సమస్య పరిష్కారంలో అనుసరిస్తున్న పద్ధతి ఈ అసమ్మతికి ముఖ్యకారణాలుగా చెప్పవచ్చు అయితే ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల ఎంపిక ఈ అసమ్మతికి మరింత ఆజ్యం పోసింది తెలుగుదేశం పాలన సాగించిన గత ఏడేళ్ళలో, ఆరేళ్ళు అమెరికాలో గడిపిన శ్రీ ఎం ఎం హషీంకు పార్టీ టిక్కెట్టు ఇవ్వడానికి బహిరంగంగా నిరసన ప్రకటిస్తూ డాక్టర్ పై ఎన్ రాజశేఖర్‌రెడ్డి చేసిన ప్రకటన అసమ్మతివర్గం సంబంధించిన మొదటి బాణంగా భావించవచ్చు శ్రీ రాజశేఖర్‌రెడ్డి చేసిన ప్రకటన పలువురు మంత్రులు, ఎం ఎల్ ఏ లనే కాదు పార్టీ కార్యకర్తలను కూడా బాగా ఆకట్టుకుంది పదునైన విమర్శలతో పార్టీలో సంచలనం రేపిన శ్రీ రాజశేర్‌రెడ్డిపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని అందుకోసం పార్టీ అధిష్టానవర్గాన్ని అభ్యర్థిస్తూ సి ఎల్ పి సమావేశంలో తీర్మానాన్ని కూడా చేయాలని అనుకుంటున్నట్లు వార్తలు పొక్కాయి అయితే అటువంటి తీర్మానం ప్రవక్తితెస్తే ప్రతిఘటించేందుకు శ్రీ రాజశేఖర్‌రెడ్డి ప్రకటనను సమర్థిస్తున్న కొంతమంది సభ్యులు సమాయత్తమయ్యారు కూడా మొత్తానికి సి ఎల్ పి సమావేశంలో ఆ ప్రవక్తి రాకపోవడంవల్ల తాత్కాలికంగా వివాదం సమసిపోయింది

శ్రీ రాజశేఖర్‌రెడ్డి ప్రకటనకు రగం ఢిల్లీలో తయారైంది మెజారిటీ ఎం పీ ల అసమ్మతివర్గం నాయకులు కలిసి తీసుకున్న నిర్ణయంలో భాగంగానే ఈ ప్రకటనను అయన జారీచేశారు శ్రీ రెడ్డి ప్రకటనను, బలహీనవర్గాలకు సముచిత ప్రాతినిధ్యంకోరుతూ పి సి సి లో కొంతకాలంనుంచి అసమ్మతి ఉద్యమం నడిపిన బి సి ఎస్ సి నాయకులు కూడా బలపరుస్తున్నారు రాజ్యసభకు బి సి ల ప్రాతినిధ్యం కింద మాజీ మంత్రి శ్రీ మాణిక్‌రావుకు టిక్కెట్టు ఇవ్వాలని వారు కోరితే కాదని శ్రీ ప్రగడ కోటయ్యకు ఇచ్చారు వృద్ధాప్యం కారణంగా శ్రీ కోటయ్య చురుకుగా పనిచేయలేదని తాము చెప్పినట్లు వింటారనే ముఖ్యమంత్రి ఆయనను ఎంపికచేశారని ఈ నాయకులు ఆగ్రహం ప్రకటిస్తున్నారు మంత్రివర్గంలో కూడా బి సి, ఎస్ సి లకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వలేదని మంచి శాఖలుకూడా కేటాయించలేదని వీరు ఆరోపిస్తున్నారు

రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక వివాదం సంగతి అలావుంచితే నక్సలైట్ల సమస్యపై అనుసరిస్తున్న విధానాన్ని దుయ్యబడుతూ శ్రీ రాజీవ్‌గాంధీకి ఫిర్యాదు చేయడంద్వారా అసమ్మతివాదులు మరొక అడుగు ముందుకు వేశారు ముఖ్యమంత్రి విధానం కారణంగా నక్సలైట్లకు, సంఘవ్యతిరేక శక్తులకు పట్టపగ్గాలులేకుండా పోయాయని, రాష్ట్రంలోని ఏడెనిమిది జిల్లాల్లో ప్రభుత్వం లేకుండాపోయిందని శ్రీ రాజశేఖర్‌రెడ్డి, శ్రీ బాలాగౌడ్ తదితరులు ఫిర్యాదు చేశారు నక్సలైట్లు ఇటీవల ఎల్లారెడ్డిలో శ్రీ బాలాగౌడ్‌కు చెందిన ఆస్తులను ఆయన బంధువులు నరుపుతున్న కల్లు, సారాయి డిపోలను దగ్ధం చేశారు తాను అసమ్మతివర్గానికి చెందినందువల్ల పోలీసులు కూడా ఎటువంటి చర్య తీసుకోలేదని శ్రీ బాలాగౌడ్ శ్రీ రాజీవ్‌గాంధీతో చెప్పినట్లు తెలుస్తున్నది అసమ్మతివర్గం ఫిర్యాదు తర్వాత ముఖ్యమంత్రి శాసనసభలో ఒక సందర్భంలో ప్రకటన చేస్తూ నక్సలైట్ల సమస్యా పరిష్కారానికి అఖిలపక్ష సమావేశం జరుపుతామని ప్రకటించారు ఇది కాంగ్రెస్ అసమ్మతివర్గం రాజీవ్‌గాంధీకి చేసిన ఫిర్యాదు పుణ్యమేనని మిత్రపక్షాల నాయకులు వ్యాఖ్యానించారు

ఇక కాంగ్రెస్‌లోకి అందరి కళ్లు ఇప్పుడు పి సి సి కి నియమించలోయే అధ్యక్షుడిపైనే కేంద్రీకృతమై ఉన్నాయి కొత్తగా ఎవరిని నియమిస్తారు అనే అంశం పైన కాక ముఖ్యమంత్రికి అనుకూలమైన వారిని నియమిస్తారా? లేక అసమ్మతి వర్గానికి అనుకూలమైన వారిని నిమిస్తారా అనే విషయంపై అందరిలోనూ ఆసక్తి వ్యక్తమవుతున్నది రాజ్యసభకు శ్రీ చెన్నారెడ్డి చెప్పినవారినే ఎంపికచేసినందువల్ల పి సి సి కి తాము సూచించినవారికి ఎంపికచేస్తారని అసమ్మతివర్గం ఆశిస్తున్నది అయితే ముఖ్యమంత్రికికాదని ఆయనకు పోటీగా ఉండే వ్యక్తిని నియమించారని శ్రీ చెన్నారెడ్డివర్గం వారు అంటున్నారు అయితే ఈ రెండువర్గాలకు సంబంధంలేక వారిని కూడా అధిష్ఠానవర్గం నియమించే అవకాశం కూడా ఉంది ఒక్కటి మాత్రం నిజం ఇరువర్గాలలో ఏ ఒక్కవర్గానికి చెందిన వారిని నియమించినా పార్టీలో కలతలు ఉధృతంకావడం ఖాయం

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి మాత్రం అసమ్మతివాదానికిగానీ, అసమ్మతివర్గం నాయకులకు గాని ప్రాముఖ్యం ఇవ్వడంలేదు తనదైన ప్రత్యేకశైలిలో ఆయన పరిపాలన సాగిస్తూ ముందుకు పోతున్నారు అసమ్మతి పెరిగితే దానిని అదుపులో పెట్టేందుకు తగిన అవకాశాలు కూడా ఆయనకు ఉన్నాయి మంత్రివర్గవిస్తరణ, కార్పొరేషన్లు, రాబోయే కౌన్సిల్ స్థానాల భర్తీ వంటి మూడు మార్గాలద్వారా మూడు దశల్లో అసమ్మతికి ఆయన చికిత్సచేయవచ్చు ఇందులో ప్రథమంగా మంత్రివర్గ విస్తరణ గురించి చెప్పవలసి ఉంటుంది ఇప్పుడు ముఖ్యమంత్రికాక మంత్రివర్గంలో 18 మంది మంత్రులు మాత్రమే ఉన్నారు ఏడు జిల్లాలకు అసలు ప్రాతినిధ్యంలేదు ఆయా కులాలవారికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వవలసి ఉంది అసెంబ్లీ సమావేశం తర్వాత మంత్రివర్గ విస్తరణ చేస్తామని ఆయన ఇదివరకే ప్రకటించారు అయితే రెండవదఫా కూడా అన్ని భర్తీ చేయకుండా మూడవసారి విస్తరణకు ఆయన కొన్ని ఖాళీలను అట్టే పెట్టవచ్చునని అంచనా వేస్తున్నారు మంత్రివర్గ విస్తరణ తర్వాత కార్పొరేషన్ల ఖాళీలను భర్తీచేయాలని, ఈ తర్వాత కౌన్సిల్‌కు పునర్జన్మలభిస్తే ఆ స్థానాలను భర్తీచేస్తే అసమ్మతికి అవకాశం ఉండదని ముఖ్యమంత్రి సన్నిహితవర్గాలవారు అంచనా వేస్తున్నారు

పార్టీలో అసమ్మతి కథ ఇలా ఉండగా స్పీకర్ శ్రీ రామచంద్రారెడ్డికి అధికారపార్టీకి మధ్య వాగ్వాదం పెరిగిపోతున్నది శాసనసభలో, స్పీకర్‌కు, ప్రభుత్వపక్షానికి మధ్య తరచు పొరపొచ్చాలు వస్తున్నాయి స్పీకర్ వైఖరి తెలుగుదేశాన్ని, మిత్రపక్షాలను ప్రోత్సాహించేదిగా ఉందని అధికార పక్షాలవారు అనుమానిస్తుండగా తాము నిబంధనలు ప్రకారం సభను నడపడానికి ప్రయత్నిస్తున్నామని శ్రీ రామచంద్రారెడ్డి అంటున్నారు తాము తెలుగుదేశానికి అనుకూలమని కాంగ్రెస్‌లో కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని స్పీకర్ ఆరోపిస్తున్నారు ఈ అనుమానాల కారణంగా స్పీకర్, ప్రభుత్వపక్షం ఎక్కువ కాలం సర్దుకొని పోవడం కష్టమనే ఊహాగానాలు కూడా మొదలయ్యాయి

- కె. వేణుగోపాల్

హుస్సేన్ సాగరతీరం

అచ్చిరాని ఆ అయిదోగది

ఎన్నికలలో పరాజయం పొందిన రాజకీయ పక్షాల వారు ఓటమికి స్వయంకృతాపరాధం కారణాలు మాత్రం పదిలేసి పనికిమాలిన కారణాలు ఏకరువు పెడతారు ఈ కారణాలు కొన్ని విచిత్రంగా వుంటాయి

ఇటీవల బి జె పి కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు అద్వానీ, పార్లమెంటు భవనంలోని అయిదో నంబరు గదిలో జ్యోస్యాదేవి తిష్ట వేసిందని తేల్చేశారు ఇంతకీ దాని కథేమిటంటే-

1980 పార్యంతిక ఎన్నికలలో ముప్పై నాలుగు లోక్‌సభ సీట్లు గెలుచుకున్న బి జె పి కి పార్లమెంటు రీసర్చ్ కార్యాలయంగా పార్లమెంటు భవనంలోని అయిదో నంబరు గదిని కేటాయించారు ఆ గదిలో వుంటూ తరువాత 1984లో జరిగిన ఎన్నికలలో బి జె పి కేవలం రెండంటే రెండే లోక్‌సభ సీట్లు మాత్రమే గెల్చుకుని డీలా పడిపోయింది. దీనితో ఆ పార్టీకి పార్లమెంటు భవనంలోని ఒక చిన్న గదిని కేటాయించారు

ఆ ఎన్నికలలో ముప్పై లోక్‌సభ సీట్లు గెలుచుకుని తెలుగుదేశం పెద్ద ప్రతిపక్షంగా అవతరించింది. దీనితో ఆ, అయిదో నంబరుగదిని తెలుగుదేశం పార్టీకి కేటాయించారు. ఆ గదిలో కాపురముంటూ ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో తెలుగుదేశం కూడా కేవలం రెండే లోక్‌సభ స్థానాలకు పరిమితమయింది.

తన అభిప్రాయాన్ని సమర్థించుకుంటూ అద్వానీ పై వంటివన్నీ ఉదహరించారు. మన రాజకీయ నాయకులలో అనేక మంది ఇటువంటి మూఢ నమ్మకాలంటే మాచెడ్డ గురి అన్న సంగతి తెలిసిందే

మిగతా పార్టీలు కూడా అద్వానీ మాటలనే ఒంటపట్టించుకుంటే (పట్టించుకుంటారనే పరిశీలకుల అభిప్రాయం) పార్లమెంటు భవనంలోని ఆ అయిదో నంబరు గదిని పార్టీ గత రాజకీయ శవాల మ్యూజియంగా మార్చివేయాల్సి వస్తుందేమో! లేకుంటే ఆ గది బూజుపట్టడం ఖాయం

రికార్డుల్లోకెక్కిన విడాకులు

అమెరికాలోని బదాన్టైల్స్, సైమన్ అనే భార్యాభర్తలు 1984లో విడాకులు తీసుకొన్నారు కోర్టు వీరికి విడాకులు మంజూరు చేసినప్పుడు భార్య బదాన్టైల్స్ వయసు తొంభై ఒక్క సంవత్సరాలు కాగా, భర్త సైమన్ వయసు తొంభై ఏడు సంవత్సరాలు.

బయోగ్యాస్‌వల్ల బహుళ ప్రయోజనాలు

ప్రత్యామ్నాయ ఇంధనవనరుల అన్వేషణ విస్తృతంగా జరిగిన ఫలితంగా బయోగ్యాస్ లేదా గోబర్ గ్యాస్ ప్లాంటు నిర్మాణాన్ని ప్రభుత్వం చాలాకాలం క్రితమే ప్రవేశపెట్టింది పంటచేరకును సగటు మనిషి వినియోగిస్తుంటే గ్యాస్ పొయ్యి ధనికులు ఉపయోగించడం జరుగుతూంది అయితే బీదవర్గాల వారు వంటచేరకు గర వివిధ ప్రాంతాలలో విపరీతంగా పెరిగిపోతూ ఉండటం వల్ల, మధ్య తరగతివారు పట్టణాల నుండి గ్యాస్ పొందలేకపోవడం వల్లఅనేక ఇబ్బందులకు గురిఅవుతూ ఉన్నారు అయితే ఈ ఇబ్బందులను అధిగమించడం పెద్ద కష్టమేమీ కానప్పటికి సరియైన సమాచారం లేకపోవటం వల్ల బీద, మధ్య తరగతి కుటుంబాలకు బయోగ్యాస్‌ల ఉపయోగాలపై పెద్దగా అవగాహనలేదు

గ్యాస్‌లను సాంప్రదాయ ఇంధనం, సంప్రదాయేతర ఇంధనాలుగా విభజించవచ్చు సంప్రదాయ గ్యాస్ ఇంధనాల్లో కాల్‌గ్యాస్, ఇండేన్ గ్యాస్ మొదలైన రకాలు ఉంటే సాంప్రదాయేతర గ్యాస్ ఇంధనవనరుల్లో బయోగ్యాస్ లేదా గోబర్‌గ్యాస్‌లను పేర్కొనవచ్చు సంప్రదాయ ఇంధనవనరులు ద్రవరూపంలో తయారు అయి వినియోగదారులకు సరఫరా చేయబడితే బయోగ్యాస్‌లో సహజ సిద్ధంగా గ్యాస్ నిర్మాణం అవుతుంది సంప్రదాయ ఇంధనం సామాన్యుడికి పల్లె ప్రజల వారికి, సన్నకారు, మధ్యకారు రైతులకి అందుబాటులో లేకపోవటం, వారికి బయోగ్యాస్‌ల వినియోగ ప్రాధాన్యత పెరుగుతూ వచ్చింది అందులో భాగంగానే ఇటీవల ప్రభుత్వం దీనబంధు బయోగ్యాస్‌లను అనేక గ్రామాల్లో ప్రవేశపెట్టింది

గతంలో కె వి ఐ సి బయోగ్యాస్ నమూనాలు దేశంలో విస్తృతంగా వినియోగంలో ఉన్నాయి వీటి కారణంగానే ప్రజలలో బయోగ్యాస్‌ల వినియోగం పట్ల ఆశక్తి నశించింది ఈ తరహా బయోగ్యాస్‌లలో అనేక లోపాలుండంటమే దీనికి కారణం తరచు ప్లాంట్లు చెడిపోవడం వలన, చెడిపోయినప్పుడు దానిని బాగుచేసే మెకానిక్‌లు లభించకపోవడం వలన అనేక అసౌకర్యాలకు వినియోగదారులు గురి అవుతూ ఉండేవారు అంతే కాక ఈ పద్ధతిలో గ్యాస్ కూడా సరిగా రాకపోవడం, వచ్చినప్పుడు విపరీతంగా రావడం వల్ల వినియోగదారులు భయభ్రాంతులకు లోనయ్యేవారు పైగా దీని ధర కూడా ఎక్కువ

పై లోపాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని సంప్రదాయేతర ఇంధనవనరుల అభివృద్ధి సంస్థ (పెడ్ కాఫ్) వారు 'దీనబంధు బయోగ్యాస్‌ను ఇటీవల కనుగొని కొన్ని ప్రాంతాల్లో ప్రవేశపెట్టారు కె వి ఐ సి బయోగ్యాస్‌లోని లోపాలు ఈ పద్ధతిలో లేకుండా చేయడమే కాకుండా, ఇంధనం పొదుపు, తక్కువ ధర, ఎక్కువ మన్నిక, సులభవాడకం ప్రధాన అంశాలుగా ఈ దీనబంధు బయోగ్యాస్‌లను ప్రవేశపెట్టారు ఈప్లాంటును నెలకొల్పిన రోజు నుండే చక్కగా పనిచేస్తున్నందున అనేకమంది ఈ బయోగ్యాస్ పట్ల మోజుచూపుతూ ఉన్నారు ఈ ప్లాంటు ఖరీదు రు 3400లు అయితే పెడ్‌కాఫ్ సంస్థవారు రు 2350లు, ఉచితంగా ఇస్తే రు 1050లు బ్యాంకువారు రుణంగా ఇస్తున్నారు బ్యాంకు రుణం పొందలేనివారు నేరుగా రు 1050లు చెల్లించి ఈ ప్లాంటును పొందవచ్చు పెడ్‌కాఫ్ వారే ప్లాంటు నిర్మాణంచేసి వినియోగదారునికి హ్యాండింగ్ ఇచ్చి వెళతారు

ఈ దీనబంధు బయోగ్యాస్‌లో ఇన్‌లెట్, డాట్ లెట్‌లని రెండు విభాగాలుంటాయి ఇన్‌లెట్ గుండ్రటి తొట్టికాగా, డాట్‌లెట్ దీర్ఘచతురస్రాకారపు తొట్టి ఇవికాక పెద్ద గోతిని సిమ్మెంట్‌తో ప్లానింగ్ చేసి భూమిలో కప్పుతారు గ్యాస్ సృష్టించడానికి ఇన్‌లెట్‌లో పేడను వుంచాతారు. అప్పుడు ప్లాంట్‌లో గ్యాస్ తయారయి గ్యాస్‌ను డాట్‌లెట్‌లోకి నెట్టబడుతుంది ఇన్‌లెట్‌లో వుంచిన పేడ గొట్టంద్వారా డాట్‌లెట్‌లోకి నెట్టబడి వేరే కాలువ ద్వారా బయటకి వస్తుంది విశేషమేమిటంటే ఈ పేడ స్వచ్ఛమైన ఎరువుగా వుపయోగించుకోవచ్చు అంటే పేడ వృధాకాదు ఇక డాట్‌లెట్ ద్వారా గ్యాస్ ప్లాంటు స్థలం నుండి గ్యాస్ పైపు ద్వారా నేరుగా ఇంట్లో గల స్టవ్‌కు వచ్చేస్తుంది అప్పుడు మామూలు గ్యాస్ స్టవ్‌ను ఉపయోగించునట్లు వంట చేసుకోవచ్చు గతంలో వచ్చిన కె వి ఐ సి మోడల్

నర్సరావు పేటవద్ద 'రూ పెనగుంట్ల' దీనబంధు బయోగ్యాస్ ప్లాంట్

బయోగ్యాస్‌లో ఉన్న లోపాలు ఈ దీనబంధు బయోగ్యాస్‌లో లేనందువల్ల ఎక్కువ పొదుపు చేయడానికి అవకాశం వుంది అంతేకాక పేడ ద్వారా గ్యాస్ తయారయిన తరువాత పేడ అలా వల్లగా తయారవుతుంది పేడలోని గ్యాస్ మాత్రమే పోయి చక్కని ఎరువుగా ఉపయోగించుకోవచ్చు అని అధికారులు చెప్పతున్నారు గతంలో పాడిపశువులు ఉన్న సన్న, మధ్యకారు రైతులకే బయోగ్యాస్ ప్లాంట్లు లాభదాయకం అనే అభిప్రాయం ఉండేది ఇప్పుడు అలాకాక పశువులు లేని వారైనా పేడనుకొని గ్యాస్ తయారయిన తరువాత ఆ పేడను ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చు ఈ ప్లాంట్ ఏర్పాటుకు అవరసమయ్యే స్థలం కూడా తక్కువ అవడంతో కొద్దిపాటి స్థలం ఉన్న ఇళ్లల్లో కూడా దీనిని అమర్చుకోవచ్చు

ఈ దీనబంధు బయోగ్యాస్‌లు మన్నిక కలిగినవిగా చెప్పుకోవచ్చు రెండు క్యూబిక్ మీటర్ల కెపాసిటీ కలిగిన ఈ ప్లాంటును మూడు క్యూబిక్ మీటర్లకు పెంచితే ఇంకా ప్రయోజనకారిగా ఉంటాయని భావిస్తున్నారు

బయోగ్యాస్ వాడకం పట్ల ప్రజలలో అనేక అనుమానాలు, అపోహలు ఉన్నాయి అయితే ప్రస్తుతం ఈ బయోగ్యాస్‌లు ఆ అనుమానాలన్నింటికీ అతీతంగా పనిచేస్తున్నాయి అందువల్ల ప్రజలు ముఖ్యంగా గ్రామీణ ప్రజానీకం ఈ ప్లాంట్లను నిర్మించుకుంటే అనేక లాభాలు ఉంటాయి ప్రజలలో ఉన్న అపోహలు తొలగించడానికి అటు ప్రభుత్వంతో పాటు విద్యాధికులు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ విద్యాసంస్థలు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది

-ఎస్. లాల్‌జాన్

వెన్ను ముదరని తల్లులు

మన దేశంలో జన్మించే బిడ్డల్లో మూడోవంతు మంది బరువు తక్కువగా పుడుతూంటే, పిల్లల కంటున్న తల్లుల్లో 24శాతం మంది పోషకాహార లోపంతో సతమతమౌతున్నారు దీనివల్ల బాల్యరిష్టాలు, ప్రసూతి వ్యాధుల ముప్పు పిరిని పెచ్చుకోట వుంటున్నది. గ్రామ ప్రాంతాలలోనయితే ఈ స్థితి మరీ దారుణంగా కనిపిస్తుంది. తల్లి- బిడ్డల స్థితి ఇలా శోచనీయంగా వుండడానికి వెన్ను ముదరని పెళ్ళిళ్ళేకారణమంటున్నారు శాస్త్రజ్ఞులు!

జనాభా లెక్కలనమవరించి చూస్తే దేశంలో స్త్రీల వివాహ వయసు సగటున 16.7 సం. లు. బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో ఆడపిల్లలకు 15.5 నుండి 14 9 సంవత్సరాల వయసులోపే పెళ్ళిళ్ళు జరుగుతూండగా 25.2శాతం బాలికల వివాహాలు ఉత్తరప్రదేశ్‌లో 14ఏళ్ళకు ముందే జరిగిపోతున్నాయి బాలిక యుక్త వయసుకు చేరడమే గీటుగా పెళ్లిళ్ళు జరిపేస్తుండడం వల్ల వారు అంత చిన్న వయసులోనే కాన్పులకు సిద్ధపడాల్సి వచ్చి ప్రసూతి వ్యాధి- బాధలకు ఎర అవుతున్నారట!

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కోఆపరేషన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యాన గత సెప్టెంబర్ 4వ తేదీ ఢిల్లీలో జరిగిన ఓ సెమినార్ ఈ అంశాలను ప్రముఖంగా వెలికి తెచ్చింది

గ్రామస్థాయిలో ఆరోగ్య, పోషకాహార పథకాల నిర్వహణకై తగిన నిధులు, అధికారాలతో స్వతంత్ర ప్రతిపత్తిగల మహిళా మండలులను ఏర్పరచి ఈ పరిస్థితిని ఎదుర్కోవాలని, గ్రామస్థాయి ఉద్యోగులంతా పల్యులుగా వుండే ఈ మండలులు గ్రామంలోని బాల బాలికలకు తగు శిక్షణ యిచ్చి తోడ్పాటు తీసుకోవాలని నూట్రిషనల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ పి. గోపాలన్ సెమినార్‌లో ముఖ్యోపన్యాసం ఇస్తూ సూచించారు

తర తమ భేదాలతో ప్రపంచమంతటా తల్లి బిడ్డల దుస్థితి ఇలాగే వుంది ప్రపంచంలో నేడు, సుమారు 15కోటి 50లక్షల మంది ఐదేళ్ళలోపు పసిబిడ్డలు మృత్యువాత పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదిక వెల్లడించింది.

'-వియల్'

అంబేద్కర్‌కు ఘన గౌరవం

ఆర్ ఎస్ ఎస్ నాగపూర్ జాతీయ మహాసభ - దళిత జనోద్ధరణకై పోరాటాలతోపాటు, జాతీయ సమైక్యతకు ఎనలేని సేవలు చేసిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ శతజయంతి ఉత్సవాలు దేశమంతటా జరుపుటకు తీర్మానించడం సంతోషదాయకం

పార్లమెంటు సెంట్రల్ హాలులో బాబా సాహెబ్ చిత్రపటావిష్కరణకే గాక, 'భారత రత్న' ప్రదానము చేయుటకు నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం నిర్ణయం చేయుటకూడా ఎంతో హర్షించదగినది

- వడ్డి చంద్రశేఖరరావు
జలాలు పేట, మచిలీపట్నం

తాతా మనుమరాళ్లకు అభినందనలు

సుప్రసిద్ధ సీసీ నిర్మాత శ్రీ బి నాగిరెడ్డికి గౌరవడాక్టరేట్ బిరుదును ఆయన కళలకు, సాహిత్యాలకు చేసిన కృషికి గుర్తింపుగా అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ప్రదానం చేశారు ఆయన 14 ఏండ్ల మనుమరాలు కుమారి ఆరాధన ప

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రకటన

కలెక్టరు, విశాఖపట్నం వారి కార్యావర్తనములు

రిక 2239/90, తే. *10-3-90.*

1923వ సం 38వ చట్టము వలన నవరింపబడిన 1894వ సం పు భూ అధిగ్రహణ చట్టం సెక్షన్ 4 ననుసరించి ప్రకటన.

విశాఖపట్నం జిల్లా, పరవాడ మండలం, ఈదులపాక బోవంగి గ్రామం లోనున్న ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనమునకై అనగా పెట్రోకెమికల్స్ కాంప్లెక్స్ నిర్మాణము నిమిత్తము కావలయునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923వ సం 38వ చట్టమువలన నవరింపబడిన 1894 సం భూ అధిగ్రహణ చట్టము సెక్షన్ 4 (1) నిబంధనల ననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి యిందు మూలముగా నోటీసు జారీ చేయబడినది

స్పెషల్ తహశీల్దారు, భూ అధిగ్రహణం, రెవిన్యూ డివిజన్, విశాఖపట్నం వారికి, వారి సిబ్బందికి, పని వారలకు ఈ భూముల అదిగ్రహణమునకై సెక్షన్ 4 (2) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారిచే అధికారమివ్వబడినది

పదరు చట్టం సెక్షన్ 17 సబ్ సెక్షన్ 4 క్రింద కేసుయొక్క త్వరితగతి దృష్ట్యా కేసుకు సెక్షన్ 5వ నిబంధనలు వర్తింపవని ఆదేశించిరి

షెడ్యూలు

జిల్లా విశాఖపట్నం — గ్రామము ఈదులపాక బోవంగి

మండలం పరవాడ — బ్లాకు నెం 4

సర్వే నెం మరియు సబ్ డివిజన్	భూమి యొక్క అనుభవదారుని పేరు	విస్తీర్ణము ఎ సెం	భూమిపై గల కట్టడముల వివరములు
(1)	(2) (3)	(4)	(5)
125-1	జి మెట్టు తెడ్ల అప్పలనాయుడు బొడ్డపు మాకాలు తండ్రి అప్పలనాయుడు ఎర్రా మరలి ఎర్రా రామునాయుడు ఎర్రావిన్నారావు తండ్రి మునలయ్య వలాది అప్పలనాయ్డు తండ్రి మునలయ్య	0-50	—
125-2	,, వలాది నరవయ్య వలాది సింహాచలం తండ్రి నరవయ్య వలాది అప్పలనాయుడు తండ్రి నరవయ్య వలాది రామునాయుడు తండ్రి నరవయ్య	0-11	డాబా ఇల్లు
125-3	,, ఎర్రా అప్పలనరసయ్య అట్టా రాములు తండ్రి పైడన్న	0-09	—
125-4	,, గొంతిన అప్పలనరసయ్య అట్టా రాములు తండ్రి పైడన్న అట్టా నన్యాసప్పారావు తండ్రి రాములు వూటా మంగరాజు తండ్రి అప్పన్న అట్టా అప్పారావు తండ్రి కోరయ్య	0-16	తాటియాకుల ఇల్లు తాటియాకుల ఇల్లు
125-5	,, వలాది నరవయ్య మేడిశెట్టి చిట్టిబాబు అలియాస్ సింహాచలం బొడ్డపు కామలు తండ్రి అప్పలనాయుడు పిలిదేముడు తండ్రి చిన్నయ్య పిలి నన్యాసి	0-40	—
125-6	,, వలాది మునలయ్య వలాది రామునాయ్డు తండ్రి నరవయ్య వలాది అప్పలనాయుడు	0-48	—
125-7	,, చడ్డంకి అప్పన్న బొడ్డపు నాగేశ్వరరావు తండ్రి తాతారావు వలాది అప్పలనాయ్డు తండ్రి మునలయ్య చడ్డంకి రమణ తండ్రి అప్పలనాయ్డు మేడిశెట్టి మహాలక్ష్మి తండ్రి సోములు మేడిశెట్టి తాతారావు తండ్రి అప్పలస్వామి మేడిశెట్టి పెదమహాలక్ష్మి తండ్రి సింహాచలము మేడిశెట్టి అప్పలనాయ్డు తండ్రి అప్పలస్వామి సాలాపు అప్పారావు కాతా అప్పారావు	0-52	— తాటియాకుల ఇల్లు కిడితోట
125-8	,, పియ్యాద్రి కిట్టయ్య కంచిపాటి తాతారావు తండ్రి అప్పలస్వామి మేడిశెట్టి సోములు తండ్రి పెదప్పన్న మేడిశెట్టి పెదమహాలక్ష్మి తండ్రి సింహాచలం	0-20	తాటియాకుల ఇల్లు డాబాఇల్లు 3గదులు
125-9	,, పియ్యాద్రి పెద నన్యాసి పియ్యాద్రి చిన అప్పలనాయ్డు పియ్యాద్రి దాలన్న తండ్రి యర్రయ్య పియ్యాద్రి అప్పారావు తండ్రి అప్పలస్వామి పియ్యాద్రి అప్పారావు తండ్రి నాయుడు పియ్యాద్రి నరవాలు తండ్రి అప్పలనాయ్డు	0-64	—
125-10	,, బుద్ధ వీరునాయ్డు పియ్యాద్రి అప్పన్న	0-46	వర్గుడు
125-11	,, వలాది మునలయ్య పియ్యాద్రి నీలమ్మ భర్త అప్పలనాయుడు	0-08	వర్గుడు
125-12	,, చడ్డంకి అప్పన్న పియ్యాద్రి నరవాలు తండ్రి అప్పలనాయ్డు	0-08	వర్గుడు
125-13	,, చడ్డంకి ఎర్రయ్య పియ్యాద్రి తాతారావు పియ్యాద్రి అప్పారావు తండ్రి నాయుడు	0-56	

(1)	(2)	(3)	(4)	(5)
125-14	జి మెట్టు	చడ్డంకి అప్పలనాయుడు తండ్రి అప్పన్న చడ్డంకి రమణ చడ్డంకి నూరిబాబు తండ్రి సన్యాసినాయ్డు	0-41	-
125-15	,,	చడ్డంకి నాగులు తండ్రి అప్పన్న	0-24	-
125-16	,,	చడ్డంకి సన్యాసి చడ్డంకి అప్పలనాయ్డు	0-31	-
150-1	,,	పియ్యాద్రి సన్నమ్మ పియ్యాద్రి రాజన్న వురఫ్ అప్పారావు కుంచా నూకరాజు	1-60	-
150-2	,,	పియ్యాద్రి దాలెన్న తండ్రి చిన ఎర్రి పియ్యాద్రి తాతారావు తండ్రి నాయుడు పియ్యాద్రి అప్పారావు తండ్రి నాయుడు	0-48	-
150-3	,,	కుంచా పోలివల్లి కుంచా నూకరాజు తండ్రి పోలివల్లి	0-18	వర్గుడు
150-4	,,	వుల్లింగల అప్పలస్వామి పియ్యాద్రి దాలెన్న తండ్రి ఎర్రయ్య వుల్లింగల చిన్న భర్త అప్పన్న	0-38	-
150-5	,,	పియ్యాద్రి దాలెన్న తండ్రి చిన ఎర్రి పియ్యాద్రి దాలన్న తండ్రి ఎర్రయ్య వుల్లింగల చిన్న తండ్రి తండ్రి అప్పన్న	0-12	-
150-6	,,	పియ్యాద్రి పెద నన్యాసి పియ్యాద్రి వరపాలు తండ్రి అప్పలనాయుడు	0-42	-
150-7	,,	పియ్యాద్రి దాలెన్న తండ్రి చిన ఎర్రి పియ్యాద్రి అప్పారావు తండ్రి అప్పలస్వామి	0-22	-
150-8	,,	బొడ్డపు మాకాలమ్మ భర్త కవకయ్య	0-15	-
150-9	,,	వుల్లింగల అప్పలస్వామి పియ్యాద్రి దాలన్న తండ్రి ఎర్రయ్య వుల్లింగల చిన్న భర్త అప్పన్న	0-40	-
150-10	,,	పియ్యాద్రి పెద నన్యాసి పియ్యాద్రి వరపాలు తండ్రి అప్పలనాయ్డు	0-36	-
150-11	,,	పియ్యాద్రి చినన్యాసి పియ్యాద్రి చెల్లమ్మ భర్త నన్యాసి పియ్యాద్రి తాతారావు తండ్రి నన్యాసి పియ్యాద్రి అప్పలనాయ్డు తండ్రి నన్యాసి	0-28	-
150-12	,,	పియ్యాద్రి కిట్టయ్య పియ్యాద్రి నీలమ్మ భర్త అప్పలనాయుడు	0-24	-
150-13	,,	కుంచా పోలివల్లి పియ్యాద్రి పెద నన్యాసి పియ్యాద్రి చిన నన్యాసి పియ్యాద్రి కిట్టయ్య పియ్యాద్రి అప్పలనాయ్డు పియ్యాద్రి నీలమ్మ భర్త అప్పలనాయ్డు కుంచా నూకరాజు తండ్రి పోలివల్లి	0-13	-
150-14	,,	పియ్యాద్రి కిట్టయ్య పియ్యాద్రి నీలమ్మ భర్త అప్పలనాయుడు	0-04	-
150-15	,,	పియ్యాద్రి చిన నన్యాసి పియ్యాద్రి చెల్లమ్మ భర్త నన్యాసి	0-02	-
150-16	,,	పియ్యాద్రి కిట్టయ్య పియ్యాద్రి నీలమ్మ భర్త అప్పలనాయ్డు	0-04	-
150-17	,,	పియ్యాద్రి పెద నన్యాసి పియ్యాద్రి తాతారావు అప్పలనాయ్డు తండ్రి నన్యాసి	0-12	-
150-18	,,	పియ్యాద్రి అప్పన్న పియ్యాద్రి అప్పారావు తండ్రి అప్పలస్వామి	0-06	-
150-19	,,	పియ్యాద్రి పెదనన్యాసి పియ్యాద్రి వరపాలు తండ్రి అప్పలనాయుడు	0-05	-
150-20	,,	పియ్యాద్రి దాలన్న తండ్రి చిన ఎర్రి వుల్లింగల చిన్న భర్త అప్పన్న	0-10	-
150-21	,,	పియ్యాద్రి కిట్టయ్య పియ్యాద్రి నీలమ్మ భర్త అప్పలనాయుడు	0-24	-
150-22	,,	పియ్యాద్రి చిన నన్యాసి పియ్యాద్రి నీలమ్మ భర్త అప్పలనాయ్డు పియ్యాద్రి తాతారావు తండ్రి నన్యాసి	0-10	-
150-23	,,	పియ్యాద్రి నన్యాసి పియ్యాద్రి దాలన్న తండ్రి ఎర్రయ్య వుల్లింగల చిన్న భర్త అప్పన్న	0-04	-
150-24	,,	పియ్యాద్రి దాలన్న తండ్రి చిన ఎర్రి పియ్యాద్రి వరపాలు తండ్రి అప్పలనాయ్డు	0-03	-
150-25	,,	పియ్యాద్రి చిన నన్యాసి పియ్యాద్రి అప్పలనాయ్డు తండ్రి నన్యాసి	0-08	
150-26	,,	కుంచా పోలివల్లి కుంచా పోలివల్లి కుంచా మాకరాజు తండ్రి పోలివల్లి	0-96	-
150-27	,,	పియ్యాద్రి నన్నమ్మ	0-21	నత్రిక బయలు
151-1	,,	బొడ్డపు పోలయ్య గొల్లపల్లి అప్పలనాయ్డు తండ్రి పైడియ్య	0-38	-
151-2	,,	బొండా పోలివల్లి	0-38	-

(1)	(2)	(3)	(4)	(5)
		భర్త ముసిలి గొల్లపల్లి అప్పలనాయుడు తండ్రి పైడయ్య		
151-3	జి మెట్టు	పియ్యాద్రి పన్నమ్మ	4-92	రాతిగుట్ట
152-1	,,	పియ్యాద్రి పెదనన్యాసి పియ్యాద్రి వరపాలు తండ్రి అప్పలనాయ్డు	0-13	-
152-2	,,	వుల్లింగల అప్పలస్వామి పియ్యాద్రి దాలన్న తండ్రి అప్పలస్వామి	0-13	-
152-3	,,	పియ్యాద్రి నాయ్డు పియ్యాద్రి అప్పారావు పియ్యాద్రి తాతారావు తండ్రి నాయుడు	0-02	-
152-4	,,	పియ్యాద్రి అప్పలస్వామి పియ్యాద్రి అప్పారావు తండ్రి అప్పలస్వామి	0-02	-
152-5	,,	పియ్యాద్రి నాయుడు పియ్యాద్రి అప్పారావు పియ్యాద్రి తాతారావు తండ్రి నాయుడు	0-10	-
152-6	,,	పియ్యాద్రి దాలన్న తండ్రి చిన ఎర్రి వుల్లింగల చిన్న భర్త అప్పన్న	0-06	-
152-7	,,	పియ్యాద్రి తాతయ్య పియ్యాద్రి అప్పారావు తండ్రి అప్పలస్వామి	0-04	-
152-8	,,	పియ్యాద్రి తాతయ్య పియ్యాద్రి దాలన్న పియ్యాద్రి పెద నన్యాసి పియ్యాద్రి వరపాలు పియ్యాద్రి అప్పలనాయుడు పియ్యాద్రి అప్పారావు కుంచా నూకరాజు	0-19	పశువుల పాకలుగ్
152-9	,,	కుంచా పెద నన్యాసి కుంచా వరపాలు తండ్రి అప్పలనాయ్డు	0-06	-
152-10	,,	కుంచా చిన నన్యాసి కుంచా నీలమ్మ భర్త అప్పలనాయుడు	0-04 0-04	-
152-11	,,	కుంచా కిట్టయ్య కుంచా అప్పలనాయ్డు తండ్రి పెద నన్యాసి	0-04	-
152-12	,,	కుంచా పెద నన్యాసి కుంచా వరపాలు తండ్రి అప్పలనాయ్డు	0-08	-
152-13	,,	కుంచా అప్పన్న కుంచా అప్పారావు తండ్రి అప్పలస్వామి	0-12	-
152-14	,,	కుంచా దాలన్న తండ్రి చిన ఎర్రి వుల్లింగల చిన్న భర్త అప్పన్న	0-07	-
152-15	,,	వుల్లింగల అప్పలస్వామి పియ్యాద్రి దాలన్న తండ్రి చిన ఎర్రి వుల్లింగల చిన్న భర్త అప్పన్న	0-14	-
152-16	,,	పియ్యాద్రి దాలన్న తండ్రి చిన ఎర్రి వుల్లింగల చిన్న భర్త అప్పన్న	0-14	-
152-17	,,	పియ్యాద్రి పెద నన్యాసి పియ్యాద్రి వరపాలు తండ్రి అప్పలనాయుడు	0-28	-
152-18	,,	కుంచా పోలివల్లి కుంచా నూకరాజు తండ్రి పోలివల్లి	0-06	-
152-19	,,	పియ్యాద్రి దాలన్న తండ్రి చిన ఎర్రి వుల్లింగల చిన్న భర్త అప్పన్న	0-07	-
152-20	,,	పియ్యాద్రి అప్పన్న	0-06	-
152-21	,,	పియ్యాద్రి కిట్టయ్య	0-10	-
152-22	,,	పియ్యాద్రి చిన అప్పన్న	0-22	-
152-23	,,	వుల్లింగల అప్పలస్వామి	0-07	-
152-24	,,	పియ్యాద్రి చిన నన్యాసి	0-05	-
152-25	,,	పియ్యాద్రి పెద నన్యాసి	0-20	-
152-26	,,	పియ్యాద్రి నాయ్డు	0-06	-
152-27	,,	పియ్యాద్రి దాలన్న తండ్రి చిన ఎర్రి	0-05	-
152-28	,,	వుల్లింగల అప్పలస్వామి	0-06	-
152-29	,,	వుల్లింగల పెద నన్యాసి	0-05	-
152-30	,,	వుల్లింగల కిట్టయ్య	0-05	-
152-31	,,	కుంచా పోలివల్లి	0-58	-
152-32	,,	వుల్లింగల అప్పలస్వామి	0-14	-
152-33	,,	పియ్యాద్రి దాలన్న తండ్రి చిన ఎర్రి	0-12	-
152-34	,,	కుంచా పోలివల్లి	0-09	-
152-35	,,	పియ్యాద్రి కిట్టయ్య	0-08	-
152-36	,,	పియ్యాద్రి దాలన్న తండ్రి చిన ఎర్రి	0-10	-
152-37	,,	పియ్యాద్రి నన్నమ్మ	0-27	-
		మొత్తం ఎ	21-97సెంట్లు	

(సం.) పి. దయాచారి,
జిల్లా కలెక్టర్, విశాఖపట్నం

TSRO No 3-244/VSP/Advt I/C1/89/dt 6-3-90
Ref LR No 8412/89 G8, Dt 31-3-90 of the Collector, Vizag

యుధిష్ఠిరుని బంధించడానికిబలిపశువుగాసుశర్మ

కురుక్షేత్రంలో పగటిపూట యుద్ధం జరుగుతుంటే రాత్రిపూట కౌరవ శిబిరంలో ఉద్విగ్నంగా వుంటోంది శ్రీకృష్ణుని అండ వుండటంతో పాండవులు నిశ్చింతగా వుండగలుగుతున్నారు ద్రోణుడు, కృపాచార్యులు వంటి యోధాను యోధులున్నప్పటికి కౌరవులు కలత చెందక మానడం లేదు

అటువంటి ఉద్విగ్నపు సాయంసంధ్యవేళ దుర్యోధనుడు ద్రోణుని శిబిరం లోకి వెళ్లాడు శిబిరంలో ద్రోణుడు లేడు ఎప్పుడు వచ్చేది ద్వారపాలకులకు తెలియదు ఏమున్నది అల్లుడా అచార్యులు పాండవ శిబిరానికి వెళ్లుంటారు రేపు తాను చేయబోయే ఎత్తుకు పైఎత్తు ఏమి చేయాలి, తనని ఏ విధంగా అడ్డు తొలగించాలి చెప్పడానికి వెళ్లుంటారు అని శకుని వెటకారంగా అన్నాడు శకుని వ్యంగ్యం అంగరాజుకు కర్ణకఠోరంగా అనిపించింది భీష్మద్రోణాదులపై అతనికి ఏమాత్రం వదభిప్రాయం లేనప్పటికి వారిని ఆ విధంగా కించపరుస్తూ మాట్లాడడాన్ని కర్ణుడు సహించలేకపోయాడు శకుని మాటలకు చకితులైన కర్ణదుర్యోధనులను చూసి ఎందుకలా చూస్తారు, తనను ఎలా అడ్డు తొలగించాలో భీష్ముడు పాండవులకు చెప్పలేదా ద్రోణుడు చెప్పడని నమ్మకమేమిటి అని ప్రశ్నించాడు శకుని

భీష్మద్రోణుల విశ్వాసాన్ని శంకించడమంటే పాపాన్ని మూటకట్టుకోవడమేనని కర్ణుడు వారించాడు వారు మనక్షేమం వున్నారంటే అది మన అదృష్టమనుకోవాలి వారి గురించి అగౌరవంగా మాట్లాడటం ఉచితంకాదని కర్ణుడు అన్నాడు

ఎవర్ని గౌరవించాలో వాకు తెలుసు కర్ణా, ద్రోణుడు యోధుడే, అయితే ఏ అంత నమ్మకస్తుడు కాదు అన్నాడు శకుని

మామా నేను విశ్వాసపాత్రుడను అయినా కాకపోయినా రుణగ్రస్తుడను అన్నది మాత్రం నిజం రుణగ్రస్తుడు కావడానికి విశ్వాసపాత్రుడని కావడానికి చాలా తేడా వుంది నేను రుణవిముక్తుణ్ణి అయినవాడే నా విశ్వ ఎంతవరకు అనేది తెలుస్తుంది అన్నాడు కర్ణుడు ఏ మాటలు చిత్రంగా వుంటాయి, ఎప్పుడెటు మాట్లాడతావో అర్థం కాదయ్యా అన్నాడు శకుని కర్ణుని మాటలు వివి దుర్యోధనుడు చింతాక్రాంతుడయ్యాడు ఇన్నాళ్లు నీవు నా మిత్రుడవనుకు న్నాను ఈ క్షణం నుండి నిన్ను రుణవిముక్తుణ్ణి చేస్తున్నాను. నీ ఇష్టమొచ్చిన చోటకు వెళ్లవచ్చు ఎవరు ఎలాపోయినా నువ్వు నాకు విశ్వాసపాత్రుడవని

ఇన్నాళ్లు అనుకున్నాను అన్నాడు దుర్యోధనుడు బాధగా. నేను రుణ విముక్తుని అయిన తర్వాత కాని నా విశ్వాసాన్ని నిరూపించుకోలేను అన్నాడు కర్ణుడు. నిన్ను రుణవిముక్తుణ్ణి చేశాను కదా అన్నాడు దుర్యోధనుడు. కర్ణుడు దానం చేస్తాడేకాని దానాన్ని స్వీకరించడు నామీద నమ్మకం లేకపోతే నన్ను విధించు అని కర్ణుడు దుర్యోధనుణ్ణి అర్థించాడు అది చూసి చలించిపోయిన దుర్యోధనుడు క్షమించమని అడిగాడు ఆ సమయానికి ద్రోణాచార్యుడు అక్కడకు వచ్చాడు

ఇప్పటివరకు ఎక్కడున్నారు గురుదేవా అని అడిగాడు దుశ్శాసనుడు. తాను గాంగేయునివద్దకు వెళ్లిన సంగతి చెప్పాడు ద్రోణుడు. అర్జునుడు వున్నంత వరకు యుధిష్ఠిరుని తాను బంధించలేనని ద్రోణుడు ఖచ్చితంగా చెప్పాడు. అర్జునుని సంగతి నాకు వదిలేయండి ఆచార్యా అన్నాడు కర్ణుడు అర్జునుని శౌర్యం ఏపాటిదో విరాటయుద్ధంలో నీవు చూశావుగా కర్ణా అని ద్రోణుడు గుర్తు చేశాడు అయితే నేను ఇక ఆత్మార్పణ చేసుకోవాల్సిందేనని కర్ణుడు పోలికగా అన్నాడు నువ్వన్నది నిజమే కర్ణా అని శకుని ఆజ్యం పోశాడు. వీరి మాటలకు ద్రోణుడు మండిపడ్డాడు వీరందరు ఈ విధంగా రెచ్చిపోవడం చూసి దుర్యోధనుడు సహించలేకపోయాడు మీరు దయచేసి ఘర్షణ పడకండి. మీలో మీరు ఇలా గొడవపడితే నేను ఓడిపోవడం ఖాయం అని దుర్యోధనుడు వారిని ప్రార్థించాడు. యుధిష్ఠిరుని బంధించాలంటే ఎవరోఒకరు అర్జునుని యుధిష్ఠిరునికి దూరంగా తీసుకుపోవాలి అంతే కదా, ఆ బాధ్యత ఎవరికి అప్పజెప్పాలో ఆలోచించండి అని దుర్యోధనుడు అన్నాడు పిరికితనం నటించడం తన వల్లకాదని కర్ణుడు తెలిపాడు ఈ విషయంలో త్రిగర్త దేశాధిపతి సుశర్మ సహాయం తీసుకుంటే బావుంటుందని దుర్యోధనుడు సూచిస్తాడు

ఆ ప్రకారం ద్రోణదుర్యోధనులు సుశర్మ శిబిరానికి వెళ్లి ఈ విషయం చెబుతారు అర్జునుని సవాలు చేయడమంటే మృత్యువును కవ్వించడమేనని వాకు తెలుసు అయినా ప్రస్తుత సన్నివేశ పోరాడటానికి వచ్చాను. నేను, నా సోదరుడు అర్జునుని చేతిలో మరణించడానికి సిద్ధమేనని సుశర్మ వారికి చెప్పాడు

పథకం ప్రకారం రణభూమిలో సుశర్మ అర్జునుని రెచ్చగొట్టాడు. నీకు చేవ ఉంటే మాతో యుద్ధం చేయి అని సవాలు విసిరాడు. ఇది విని ఆగ్రహోదగ్రుడయ్యాడు అర్జునుడు అర్జునా ఇది సవాలు కాదు గురుదేవుని యుద్ధనీతి నిన్ను అన్నగారి నుంచి దూరం తీసుకువెళ్లి అయువము బంధించాలని గురువర్యులు ఈ వ్యూహాన్ని రచించారు అని భీముడు అర్జునుని వారించాడు. అయినా త్రిగర్తసోదరుల కవ్వింపును సహించలేక అర్జునుడు వారి వెంటపడ్డాడు. వారు అర్జుణ్ణి కొద్దిదూరం తీసుకువెళ్లారు యుధిష్ఠిరుని బంధించారేం గురు దేవా అని దుర్యోధనుడు అడిగాడు. అర్జునుడు దగ్గరలోనే వున్నాడు వెళ్ళి వచ్చేస్తాడు అన్నాడు ద్రోణుడు త్రిగర్త సోదరులు నన్ను చూసినంతలో నిలబడి పోరాడటంతో పరిస్థితి తారుమారయ్యింది. అర్జునుడు దూరమెళ్లున్నా డని పాండవులు ఉత్కంఠతతో వుంటే అర్జునుడు తగినంత దూరం వెళ్లలేదని కౌరవులు బాధపడ్డారు

సువర్ణావకాశం చేజారిపోతోందేనని దుర్యోధనుడు ఆందోళన చెందాడు. యుధిష్ఠిరుని బంధించాలంటే అర్జునుని దూరంగా పంపించి అన్నాడు, అదని చేశాం, ఇప్పుడు చూస్తూ ఊరుకుంటున్నారు. అసలు మిమ్మల్ని విశ్వసించ వచ్చునా అని దుర్యోధనుడు ద్రోణుణ్ణి మాటా అడిగాడు.

నీ విశ్వాసాలతో నాకు నిమిత్తం లేదు దుర్యోధనా. అర్జునుడు వెళ్ళాల్సి నంత దూరం వెళ్లలేదు అర్జునుని రంగం నుంచి తొలగిస్తే యుధిష్ఠిరుని నేను బంధిస్తాను అన్నాడు ద్రోణుడు రేపు నేను పద్మవ్యూహం పన్నుతాను దాన్ని ఛేదించడం కృష్ణార్జునులు మినహా ఇంకెవ్వరికీ చేతకాదు అన్నాడు దుర్యోధనుడు.

రాత్రి వేళ కౌరవ శిబిరం నుండి ఒక సైనికుడు పాండవ శిబిరం సైన్యపు వెళ్తూ పట్టుబడ్డాడు అక్కడకు ఎందుకు వెళ్తున్నావని సైన్యాధిపతి ద్రోణుడు అడిగాడు యుధిష్ఠిరునికి పద్మవ్యూహం గురించి చెప్పడానికి వెళ్తున్నానని అతను నిర్భయంగా చెప్పాడు యుద్ధానంతరం పట్టిన ప్రభువుకి నీకు తగిన న్యాయం చేస్తారు అని ద్రోణుడు అతన్ని సైనికులకు అప్పజెప్పాడు.

పాండవ శిబిరంలో అభిమన్యుడు ఉత్తర దగ్గరకు వచ్చాడు. యుద్ధంలో మీకెన్ని వ్యూహాలు తెలుసువని ఉత్తర ప్రశ్నిస్తుంది. ఒక్క పద్మవ్యూహం తప్ప అన్నీ తెలుసువని అభిమన్యుడు చెప్పాడు నేను నా తల్లి గర్భంలో వుండగా నా తండ్రి ఈ వ్యూహం గురించి చెపుతుండగా తల్లి సగం నిద్ర నిద్రపోయింది. అందుకని దాని గురించి పూర్తిగా తెలుసుకోలేకపోయాను అని చెప్పాడు అభిమన్యుడు

సుశర్మ కవ్వింపు పట్టించుకోవద్దని శ్రీకృష్ణుడు కూడా అర్జునుడికి హితవు చెప్పాడు క్షత్రియ ధర్మం ప్రకారం నేను అతన్ని ఎదిరిస్తానని అర్జునుడు అన్నాడు సరే నీ ఇష్టం అలాగే చెయ్యి అన్నాడు కృష్ణుడు.

సుశర్మ యుద్ధం చేయకూడదని, అర్జునుని యుద్ధ భూమినుండి దూరంగా తీసుకువెళ్లాలని దుర్యోధన దుశ్శాసనులు సుశర్మకు నచ్చజెప్పారు. అందుకు సుశర్మ సరేతు విధించాడు విరాట యుద్ధంలో తాను బందీ అయినప్పుడు యుధిష్ఠిరుడు తనని విముక్తుణ్ణి చేశాడు అదే విధంగా ఇప్పుడు యుధిష్ఠిరుని బంధిస్తే అతన్ని విముక్తుణ్ణి చేయాలని సుశర్మ అన్నాడు అట్లానే కానిద్దామని దుర్యోధనుడు పోమి ఇచ్చాడు.

ముందు నని జరిగితే తర్వాత చేయాలనుకున్నది చేయవచ్చునేని దుర్యోధనుని ఆలోచన

అకాలీదళ్ సమావేశంలో గందరగోళం

తల్వాండీసాబో, ఏప్రిల్ 14 వైశాఖి ఉత్సవాలలో భాగంగా శుక్ర వారం ఇక్కడ జరిగిన అకాలీదళ్ (మాన్)-ఎ ఐ ఎస్ ఎస్ ఎఫ్ సమావేశంలో రణగొణధ్వనులు పోటుచేసుకున్నాయి ఎ ఐ ఎస్ ఎస్ ఎఫ్ (మంజిత్‌వర్గం) అధ్యక్షుడు శ్రీ మంజిత్‌సింగ్ ఉపన్యసించేందుకు వంకల్పించిన వెంటనే ప్రత్యర్థి అయిన ఎ ఐ ఎస్ ఎస్ ఎఫ్ చావలా మెహతా వర్గం ఆయనను నిరోధించేందుకు ప్రయత్నించటంతో గందరగోళం చెలరేగింది

అయితే వ్యర్థీయ శ్రీ జర్నైల్‌సింగ్ భిండ్రన్‌వాలే మేనల్లుడు శ్రీ భాయ్ జస్బీర్‌సింగ్ రోడే జోక్యం చేసుకొని ఇరువర్గాలను శాంతిపజేయటంతో గందరగోళం సద్దుమణిగింది

అనంతరం అకాలీదళ్ (మాన్) అధ్యక్షులు శ్రీ సిమ్రాన్‌జిత్ సింగ్ మాన్ ప్రసంగిస్తూ సిక్కుల కష్టాలను తీర్చేందుకు గాను మధ్య వర్తిత్వం నెరపవలసిందిగా ఐక్యరాజ్యసమితిని కోరాలని తమ పార్టీ నిర్ణయించిందన్నారు జూన్ మొదటి వారంలోతమ పార్టీ పాటించదలచిన 'మల్లుమర వారోత్సవం' పండగ్రంగా సిక్కులు నల్ల బ్యాడ్జీలు ధరించాలని పిలుపునిచ్చారు జూన్ 11వ అమృత్‌సర్ నుండి చండీఘర్ వరకు విరమణ ప్రదర్శన ప్రారంభించి బూటకపు ఎన్కౌంటర్లను నిలుపుచేయాలని కోరుతూ పంజాబ్ గవర్నర్‌కు ఒక విజ్ఞాపనాన్ని సమర్పిస్తామన్నారు.

అనంతరం అదేచోట అకాలీదళ్ (బాదల్ వర్గం) నిర్వహించిన సమావేశంలో శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షులు శ్రీ జి.ఎస్. తోహ్రా ప్రసంగిస్తూ 1984లో అమృత్‌సర్‌లో జరిగిన 'ఆపరేషన్ బ్లూస్టార్'కు తానే బాధ్యుడనని వచ్చిన ఆరోపణలను గట్టిగా ఖండించారు ఈ ఆరోపణలపై దర్యాప్తు జరిపేందుకు గాను ఐదుగురు రిటైర్డ్ న్యాయమూర్తులు సభ్యులుగా కల ఒక సంఘాన్ని నిర్మాణం చేయాలని కోరారు

భాయ్ మంజిత్‌సింగ్ వాయక త్యాన ఎ ఐ ఎస్ ఎస్ ఎఫ్ వర్గాలన్నీ ఒకటికావాలని ఆయన పిలుపు నిచ్చారు.

రాష్ట్ర హైకోర్టులో నూతన భవనసముదాయాన్ని ప్రారంభించిన భారతప్రధాన న్యాయమూర్తి శ్రీ నవ్యసాచి ముఖర్జీ చిత్రంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యోగేశ్వర్‌దయాళ్, ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి వున్నారు

కమీషనర్ ఆదేశించినా పని జరగలేదు

విజయవాడ, ఏప్రిల్ 14 (నవ వార్త) పోలీస్ కమిషనర్ సంతకం చేసి, తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించి 7 నెలలు కావస్తున్నా ఎటువంటి ఫలితం కనిపించలేదని కంకిపాడులోని సమతా సమాజం ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కునా వీరబ్రహ్మం ఒక ప్రకటనలో విమర్శించారు

బందరు రోడ్‌లోని పోరంకి సమీపంలో సెంటర్ వద్ద రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు స్పీడుబ్రేకర్లు వేయించాల్సిందిగా తాము పోలీస్ కమిషనర్‌ను గత సెప్టెంబర్‌లో ఒక వినతి పత్రంలో కోరామని, అందుకు అంగీకరించి, సంబంధిత అధికారికి తగిన చర్యలు చేపట్టవలసిందిగా కమిషనర్, సంతకం చేసి ఎ సి పి ద్వారా గన్నవరం సి ఐ కి పోటురాసి పంపినప్పటికీ ఫలితం కనిపించటంలేదని ఆయన పేర్కొన్నారు ప్రమాదాలు జరుగకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు

'గంగ' వివాదం పరిష్కారానికే సమావేశం

తిరుపతి, ఏప్రిల్ 14 తిరుపతిలో ఏప్రిల్ 21,22 తేదీలో తెలుగుగంగపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి ఏర్పాటు చేసిన సమావేశం పేపాడవరిష్కారానికి ప్రయత్నిస్తుందని పంచాయితీ, ఇరిగేషన్ శాఖల మంత్రి శ్రీ ఆర్ వెంగారెడ్డి నేడిక్కడ చెప్పారు

ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ధృవీకరించారు మహారాష్ట్ర ముఖ్యమంత్రి మండి ఇంకా ధృవీకరణ రావలసి వున్నది ఈ సమావేశంలో ఆయా శాఖల మంత్రులు, అధికారులు కూడా పాల్గొంటారు మిగులు జలాలను సమానంగా విషయంకూడా చర్చనీయాంశంగా వుంటుందా అని ప్రశ్నించగా అటువంటి అవకాశం లేదని శ్రీ వెంగారెడ్డి చెప్పారు

కాంగ్రెస్‌కు రాజీవే తిరుగులేని నాయకుడు

పూనె, ఏప్రిల్ 14 మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి కాంగ్రెస్ (ఐ) పార్టీ తిరుగులేని నాయకుడిగా కొనసాగుతారు

శుక్రవారం పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్టీ ప్రతినిధి అయిన శ్రీ వి ఎన్ గాడ్గిల్ విలేఖరులకు ఈ విషయం తెలిపారు రెండు రోజుల పాటు పాడిగించిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో (సి డబ్ల్యు సి)లో పార్టీ పని తీరుపై విమర్శలు వచ్చినా, ఎవరూ శ్రీ గాంధి నాయకత్వాన్ని ప్రశ్నించలేదని ఆయన చెప్పారు తాను పాల్గొన్న అద్భుతమైన పీడబ్ల్యుసి సమావేశాల్లో ఇది కూడా ఒకటని, ఈ సమావేశాల్లో స్వేచ్ఛగా, నిష్కర్షగా చర్చలు జరిగాయని శ్రీ గాడ్గిల్ తెలిపారు శ్రీ గాంధి చుట్టూ సలహాదారులున్నారనే వార్తల గురించి ప్రశ్నించగా, నాయకుల చుట్టూ ఇలాంటి వారుంటారని ఆయన అన్నారు పండిట్ జవహర్‌లాల్, శ్రీమతి ఇందిరాగాంధిల హయాం నుండీ ఇప్పటి వరకు అలాంటి వారున్నారని ఆయన చెప్పారు అయితే వారు రాజకీయ లేదా రాజకీయేతర వ్యక్తులా అన్నదే ప్రశ్నని శ్రీ గాడ్గిల్ అన్నారు

పార్టీ సంస్థాగత ఎన్నికల గురించి ప్రశ్నించగా, డిసెంబర్‌లో పార్టీ అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందని శ్రీ గాడ్గిల్ చెప్పారు ఈ పదవికై ఆశ ఎవరికన్నా ఉందా అని అడగ్గా ఆయన నవ్వేశారు శ్రీ గాంధికి వ్యతిరేకంగా ఎవరూ నిలబడరని చెప్పారు 'ఒకవ్యక్తికి ఒక పదవి' అనే సూత్రాన్ని కాంగ్రెస్ పాటిస్తుందా అన్న ప్రశ్నకు జవాబిస్తూ తమ పార్టీ ప్రణాళికలో అలాంటి నిబంధన లేదన్నారు శ్రీ నెహ్రూ పార్టీ అధ్యక్షుడిగా, ప్రధానిగా కొనసాగారని, అలాగే శ్రీమతి ఇందిరాగాంధి కూడా నిర్వహించారని శ్రీ గాడ్గిల్ తెలిపారు కాంగ్రెస్ నుండి ఫిరాయింపులకు అవకాశాలున్నాయా అని అడగ్గా, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంవల్ల కాంగ్రెస్ నుండి దళ్, దళ్ నుండి ఫిరాయింపులు జరగవనే భావిస్తున్నానని ఆయన చెప్పారు

పశ్వాన్ హత్యకు గురయ్యారా?

సమస్తిపూర్, ఏప్రిల్ 14 కిడ్నాప్‌కు గురయిన జనతాదళ్ నాయకుడు శ్రీ నుళ్‌దేవ్ పశ్వాన్‌ని ఆయన కుటుంబ సభ్యులు ముగ్గురిని చంపేసి ఉంటారని భయపడుతున్నారు శ్రీ పశ్వాన్‌ను, కుటుంబ సభ్యులను బైద్యనాథ్‌పూర్ గ్రామం నుండి మంగళవారం అపహరించుకుపోయారు

జర్మనీ ద్వంద్వ సభ్యత్వానికి అమెరికా తిరస్కృతి

వాషింగ్టన్, ఏప్రిల్ 14 ఐక్య జర్మనీకి నాటో కూటమిలోను, వార్సా ఒప్పందంలోను సభ్యత్వం తాత్కాలికంగా ఉంచాలని ఒక సోవియెట్ అధికారి చేసిన సూచనను అమెరికా అధ్యక్షుడు శ్రీ జార్జి బుష్ తోసిపుచ్చారు నాటో కూటమిలో మాత్రమే జర్మనీకి సభ్యత్వం ఉండాలని ఆయన సూచించారు

నాటో కూటమిలో జర్మనీ సభ్యత్వం దీర్ఘకాల శాంతికి, నిరవధిక స్థిరత్వానికి హామీ ఇస్తుందని శ్రీ బుష్ భావిస్తున్నట్లు వైట్‌హౌస్ ప్రతినిధి శ్రీ మర్లిన్ ఫిట్జ్‌వాటర్ బుధవారంనాడు చెప్పారు జర్మనీ నాటో సభ్య దేశంగా ఉండాలేకాని వార్సా ఒడంబడికలో ఉండటానికి అమెరికా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు నాటోలో ఐక్య జర్మనీకి పూర్తి సభ్యత్వం ఉండాలన్ని తాము బలపరుస్తున్నామని ఆయన అన్నారు ఐక్య జర్మనీకి వార్సా ఒడంబడికలో, నాటో కూటమిలో ఐదు నుండి ఏడు సంవత్సరాల పాటు సభ్యత్వం ఉండాలని సోవియెట్ అధ్యక్షుడు శ్రీ మైఖేల్ గోర్బచెవ్ ఉన్నత సలహాదారుడు సూచించినట్లు న్యూయార్క్ టైమ్స్‌లో వచ్చిన వార్తకు ఆయన ప్రతిస్పందించారు

ఇదిలా వుండగా ఐక్య జర్మనీగా పరివర్తన చెందే వరకు ఆ దేశానికి నాటో కూటమి, వార్సా ఒడంబడికలో సభ్యత్వం ఉండాలని సూచించిన వారిలో సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఎడ్వర్డ్ షెవర్డ్‌నాడ్జె ఉన్నారు నాటో అధికార పత్రికకు శ్రీ షెవర్డ్‌నాడ్జె ఒక వ్యాసం రాస్తూ పశ్చిమదేశ డిమాండ్‌లకు, సోవియెట్ ప్రతిపాదనలకు మధ్య ఒక రాజీగా ఇది ఉంటుందని అన్నారు ఈ వ్యాసం మే నెలలో ప్రచురితమౌతుంది

పరివర్తన దశ తర్వాత జర్మనీ అఖిల యూరప్ భద్రతా వ్యవస్థలో ఒక భాగంగా ఉండాలని ఆయన ఆ వ్యాసంలో సూచించారు

మహిళల ప్రదర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 సామాన్య మానవుని బ్రతుకును భారం చేసేవిధంగా ధరలు ఆకాశాన్ని అంటుతున్నందుకు నిరసనగా అఖిలభారత మహిళాకాంగ్రెస్(ఐ) ప్రతినిధులు గురువారం యిక్కడ ప్రదర్శన నిర్వహించారు

బీదలను ఆదుకోవడంలో బడ్జెట్ పూర్తిగా విఫలమయిందని వారు ఆరోపించారు

ప్రదర్శన అనంతరం జరిగిన సభలో అఖిలభారత కాంగ్రెస్(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ గులాంనబీ ఆజాద్ మాట్లాడుతూ 'నిత్యావసర వస్తువుల ధరలను నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం తగ్గించకపోయినట్లయితే తాము దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని' హెచ్చరించారు

వంతెనకూలి 9మంది మృతి

ఢాకా, ఏప్రిల్ 14 ఇక్కడికి ఉత్తరంగా 170 కిలోమీటర్ల దూరంలోని షవాజాపూర్ వద్ద వంతెన కూలిపోవడంతో దాదాపు 9మంది కార్మికులు మరణించగా, 18మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు

వంతెనకు మరమ్మతులు చేస్తుండగా పైళ్లాలు కూలిపోయి ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు

పాక్ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 భారతీయ సైనికులు జరిపిన ఎదురు కాల్పులలో పూంచ్ సెక్టార్‌లో గురువారం నాడు 5 గురు పాకిస్తాన్ సైనికులు మరణించారన్న వార్తను పాకిస్తాన్ త్రోసిపుచ్చింది

పాకిస్తాన్ సైనికులు మరణించినట్లుగా భారతీయ వర్గాలు పేర్కొన్నట్లు ఒక పాకిస్తాన్ పత్రికలో ప్రచురించినట్లు పాకిస్తాన్ రేడియో ఒక ప్రకటనలో పేర్కొంది అయితే ఆ రేడియో ఏ విధమైన వివరాలను తెలుపలేదు

కాగా, గత రాత్రి 5 గురు పాకిస్తాన్ సైనికులు, ఒక భారత భద్రతా దళానికి చెందిన హవల్దార్లు మూడవ రోజు కూడా పాకిస్తాన్ వర్గాలు సోకార్, బగియల్‌దరా, డగ్గార్, నకర్కోట్ ప్రాంతాలలో జరిపిన కాల్పులలో మరణించినట్లు జమ్ము నుండి అందిన సమాచారం బట్టి తెలిసింది

ఇంటలిజన్స్ హెచ్చరిక ఖాతరు చేయని ప్రధాని

చండీఘర్, ఏప్రిల్ 14 అమృత్‌సర్‌లో తనపై హత్యాయత్నం జరిగే అవకాశం ఉందని గూఢచారి సంస్థలు తమను హెచ్చరించాయని, అందువల్ల అమృతసర్ పర్యటనను విరమించుకోవాలని అవి సూచించాయని ప్రధాని శ్రీ వి పి సింగ్ వెల్లడించారు

అమృతసర్ పర్యటనను ముగించుకొని భారతీయ వైమానికదళానికి చెందిన ప్రత్యేక విమానంలో ఢిల్లీ తిరిగి వెళుతూ విమానంలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రధాని పై విషయం వెల్లడించారు అఖిలపక్ష సమావేశం జరుగుతున్న స్థలంలో భవనం పై నుండి కానీ, లేదా బాంబు వేల్చడం వల్ల కానీ తనపై హత్యాయత్నం జరగవచ్చని గూఢచారి సంస్థలు హెచ్చరించాయని ఆయన తెలిపారు అయితే ప్రజలతో దగ్గర సంబంధాలు పెట్టుకునే సందర్భంలో ఇటువంటి ప్రమాదం నర్మగర్భితంగా ఎప్పుడూ ఉండనే ఉంటుందని భావించి గూఢచారి సంస్థల హెచ్చరికను లక్ష్యపెట్టకుండా అమృతసర్ పర్యటనను యథావిధిగా కొనసాగించాలని తాను నిర్ణయించినట్లు ఆయన చెప్పారు

తగిన ధైర్యసాహసాలు లేని వారు నాయకునిగా రూపొందలేరు ప్రజలకు సన్నిహితంగా మెలగలేరని ఆయన వ్యాఖ్యానించారు

భారతదేశాన్ని సమైక్యంగా ఉంచేందుకు ప్రధాని ప్రాణాలే తగిన మూల్యమైతే తాను అందుకు సంసిద్ధంగా ఉన్నానని శ్రీ సింగ్ అన్నారు

పాక్‌తో చర్చలు అసాధ్యం

భారతదేశంలో ఉగ్రవాదులకు పాకిస్తాన్ మద్దతు ఇస్తున్నంతకాలం కాశ్మీర్ సమస్యపై ఆ దేశంతో ఎటువంటి చర్చలు జరిపే ప్రసక్తి లేదని ప్రధాని స్పష్టం చేశారు

మన దేశానికి వ్యతిరేకంగా ఉగ్రవాద వైఖరిని అవలంబిస్తూ, ఉగ్రవాదులకు సహాయం అందజేస్తున్న పాకిస్తాన్‌తో చర్చలు ఎలా సాధ్యం అని ఆయన ప్రశ్నించారు

భారతదేశంలో కొన్ని ప్రాంతాలపై పాకిస్తాన్ కన్నేసి ఉంచినట్లు, పాకిస్తాన్‌కు సరిహద్దుకు సంబంధించి ఖచితమైన దురుద్దేశ్యాలు ఉన్నట్లు భారత ప్రభుత్వం అంతర్జాతీయ సమాజానికి స్పష్టంగా, విజయవంతంగా వివరించిందని ఆయన అన్నారు

కాశ్మీర్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్, ఆయన కార్యదర్శి, హెచ్ ఎం టి జనరల్ మేనేజర్‌ల హత్యలను ఆయన ఖండిస్తూ కిడ్నాప్‌ల బారి నుండి వారిని విడుదల చేయించేందుకు ఉగ్రవాదులెవరినీ విడుదల చేయరాదని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం నిర్ణయించిందని ప్రధాని తెలిపారు

పంజాబ్ ప్రజలతో సన్నిహితసంబంధాలు పెట్టుకొనేందుకు త్వరలో పంజాబ్‌లోని గ్రామీణ ప్రాంతాలను సందర్శించాలని తాను నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు

అయ్యప్పసన్నిధిలో ఆంధ్రవసతిగృహం

ఏలూరు, ఏప్రిల్ 14 కేరళ రాష్ట్రంలోని ప్రసిద్ధి చెందిన శబరిమలై అయ్యప్పస్వామి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం 20 గదుల వసతి గృహం నిర్మించడానికి 35 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ మాగంటి రవీంద్రనాథ్ చౌదరి వెల్లడించారు

మండల పూజల సందర్భంలోను, మకరజ్యోతి పర్వదినాలలోను ఆంధ్రప్రదేశ్ నుండి లక్షలాది భక్తులు శబరిమలై వెళ్తున్నారని వారికి కనీస వసతి కల్పించేందుకు కేరళ ప్రభుత్వం వారు ఇచ్చిన రెండున్నర ఎకరాల స్థలంలో ఈ వసతి గృహం త్వరలోనే నిర్మిస్తారు ఇందుకు అయ్యే మొత్తం దేవాలయ సర్వ శ్రేయోనిధి నుండి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు పంపా వద్ద మరో సత్రం నిర్మిస్తారు

జిల్లా ముఖ్య పట్టణాలలో అయ్యప్పస్వామి ఆలయాలు నిర్మించడానికి ముందుకు వచ్చేవారికి ఒక్కొక్క ఆలయంకు లక్ష రూపాయలు ఇవ్వడానికి నిర్ణయించినట్లు మంత్రి పేర్కొన్నారు

గ్రామాలలో హరిజనవాడల్లో 85 రామాలయాలు నిర్మించడానికి దరఖాస్తులు రాగా, రెండువేల చెల్లించిన వారికి 18 వేల రూపాయలు, మూడు వేలు చెల్లించిన వారికి 30 వేల రూపాయలు చొప్పున మంజూరు చేసినట్లు చెప్పారు

ఇతర ప్రాంతాలలో దేవాలయాలు నిర్మించేందుకు ఒక వంతు దాతలు ఇస్తే మిగిలిన రెండు వంతుల సొమ్ము దేవాదాయ శాఖ మంజూరు చేస్తుందన్నారు

మాగంటి మాట

పెరుగుతున్న ఉద్రేకాలు

మాస్కో, ఏప్రిల్ 14 భారత-పాకిస్తాన్‌ల మధ్య పెరుగుతున్న ఉద్రేకాలపట్ల సోవియట్ యూనియన్ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది ఈ ఉద్రిక్తతలను తగ్గించేందుకు శాంతియుత ప్రయత్నాలు జరగాలని, రాజకీయ సంప్రదింపులు ప్రారంభం కావాలని సూచించింది

సిమ్లా ఒప్పందం ప్రాతిపదికపై ఈ సంప్రదింపులు జరగాలని కోరింది

హింసాకాండ, ప్రాణనష్టం పట్ల సోవియట్ ప్రభుత్వం విచారం వ్యక్తం చేస్తున్నదని ఉభయదేశాలు సంయమనాన్ని పాటించి ఉద్రిక్తతలు విస్తరించకుండా చూడాలని వాంఛిస్తున్నదని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

ఇ.ఇ.సి. ఆందోళన

బ్రస్సెల్స్, ఏప్రిల్ 14 భారత-పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు రోజురోజుకి క్షీణించి ఉద్రేకాలు తీవ్రస్థాయికి చేరుకోవటం తమకెంతో ఆందోళనను కలుగచేస్తున్నదని యూరోపియన్ కమ్యూనిటీ ప్రకటించింది.

ఈ పరిస్థితి ఆప్రాంతంలో సుస్థిరతకు తీరని ముప్పుగాను, ప్రజల అభ్యున్నతికి హానికరంగాను వుంటుందని ఒక ప్రకటనలో ఇ ఇ సి తెలిపింది భారత-పాకిస్తాన్‌లు సంయమనాన్ని పాటించాలని విజ్ఞప్తి చేసింది కవ్వింపు ధోరణి ప్రసంగాలకు ఉభయదేశాలుస్వస్తి చెప్పాలని కూడా ఇ ఇ సి కోరింది

నేపాల్‌లో వచ్చే వారంలో ఆపద్ధర్మ ప్రభుత్వం

ఖాట్మండు, ఏప్రిల్ 14 నేపాల్‌లో ఆపద్ధర్మ ప్రభుత్వ స్థాపనలో ఎటువంటి జాప్యం ఎదురికాదని నేపాల్ రాజా బీరేంద్ర అంగీకరించారు ప్రతిపక్షాల 8 డిమాండ్లపై చర్చలు ఆదివారం ప్రారంభమవుతాయని నేపాల్ రాజా తెలియజేసినట్లు నేపాల్ కాంగ్రెస్ పేర్కొంది

వచ్చే వారాంతంలోగా దేశంలో ఆపద్ధర్మ ప్రభుత్వ స్థాపనకు ప్రతిపక్షాలకు వీలు కల్పించాలని రాజా బీరేంద్ర అంగీకరించినట్లు కూడా నేపాల్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ గణేష్‌మాన్‌సింగ్ తెలియజేశారు

శ్రీ బీరేంద్ర, శ్రీ మాన్‌సింగ్‌ల మధ్య శుక్రవారం మధ్యాహ్నం సుమారు గంటసేపు చర్చలు జరిగాయి ఆపద్ధర్మ ప్రభుత్వానికి నాయకత్వం వహించేందుకు శ్రీ బీరేంద్ర అనుమతి వ్యక్తం చేస్తే నాయకత్వం ప్రతిపక్షాలు అభ్యర్థికి ఇవ్వాలని ఈ సమావేశంలో అంగీకారం కుదిరింది

విజయవాడ డివిజన్‌కు లభించిన "జనరల్ మేనేజర్ సామర్థ్య షీల్డు"ను గవర్నర్ శ్రీ కృష్ణకాంత్, అదనపు డివిజనల్ రైల్వేమేనేజర్ శ్రీ ఆర్ శివరామకృష్ణకు అందజేశారు

హేతుబద్ధమైనదీర్ఘకాలిక ద్రవ్యవిధానం: దండావతే

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 హేతుబద్ధమైన దీర్ఘకాలిక ద్రవ్యవిధానాన్ని వీలైనంత త్వరలో రూపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆర్థిక మంత్రి శ్రీ మధుదండావతే శుక్రవారం ఇక్కడ తెలియజేశారు

"పురోగతి కోసం ద్రవ్యవిధానం" అనే అంశంపై వాణిజ్య మండలి, పరిశ్రమల మండలుల సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు దీర్ఘకాలిక ద్రవ్యవిధానం మనకు తక్షణావసరమని ఆయనఅన్నారు

ఆర్థిక సుస్థిరతకు ద్రవ్యామగత స్థిరత్వం అవసరమని శ్రీ దండావతే అన్నారు

ప్రభుత్వం ఋణాలు తీసుకోవడంపై సీలింగ్ విధించే రాజ్యాంగం 272వ అధికరణను పార్లమెంట్ ఆమోదించాలని మంత్రి అన్నారు

ఆర్థిక పురోగతి లేకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని, సామాజిక న్యాయం కోసం పురోగతిని సాధించడానికి ప్రణాళికా వ్యవస్థను వికేంద్రీకరించాల్సిన అవసరం వుందని ఆయన అన్నారు

అంతే కాకుండా పెట్టుబడి సరకులను ఉత్పత్తి చేసే పరిశ్రమలకు ప్రాధాన్యతనిచ్చే మహలానొబిస్ ప్రణాళిక విధానాన్ని మార్చాల్సిన అవసరం ఎంతైనా వుందని శ్రీ మధుదండావతే అన్నారు

కుటీర, చిన్న తరహా, భారీ పరిశ్రమలు పరస్పరం విధ్వంసం చేసుకోకుండా అన్ని కలిసి పని చేయాలనేదే తన కోరిక అని ఆయన తెలిపారు

పంపిణీ, ఉత్పత్తి విధానాలను వేరు చేయలేమని, ఒకోసారి పరైన పంపిణీ విధానమే పురోగతికి ప్రోత్సాహకం అవుతుందని ఆయన అన్నారు ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థాగతంగా, మానసికంగా కలిసి వున్నాయని శ్రీ మధుదండావతే అన్నారు

ఇప్పటి వరకు అనుసరించిన పురోగతి విధానం కొన్ని రంగాలకే పరిమితం అయ్యిందని, వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన తెలిపారు వస్తున్న ఆదాయం ధనికవర్గాల అవసరాలను తీర్చడానికి సరిపోతుందని తెలిపారు రాబోయే ప్రణాళికలో ఉపాధికి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు

తూర్పు యూరపులోకి పెట్టుబడి యూరపు, అమెరికాల పెట్టుబడి ప్రవేశించడం భారత్‌కి నష్టమనే విషయాన్ని శ్రీ దండావతే త్రోసిపుచ్చారు ఎగుమతులను అరికట్టి ఉన్నత సాంకేతిక రంగాల్లో విదేశీ పెట్టుబడులను అనుమతించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆయన అన్నారు

కొన్ని రంగాల్లో తాము వితండవాదానికి పోమని, సామాన్యత్వస్థాయి గురించి పట్టించుకోమని ఆయన అన్నారు

ప్రభుత్వం వీలైనంత త్వరలో దీర్ఘకాలిక ద్రవ్య విధానాన్ని రూపొందించాలని, స్థిరమైన ప్రభుత్వాలు వుండి అస్థిర ద్రవ్య విధానాలు వున్న కొన్ని దేశాలలో భారత్ ఒకటని ప్రఖ్యాత న్యాయవాది శ్రీ ఎన్ ఎ పాల్కీవాలా అన్నారు

తిరుపతికి వారంలో కొత్త బోర్డు

తిరుమల తిరుపతి దేవస్థానంకు ట్రస్టు బోర్డు వారం రోజుల్లో ముఖ్యమంత్రి సలహా మేరకు నియమించడం జరుగుతుందని శ్రీ రవీంద్ర తెలిపారు

రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌గా శ్రీ చంగప్ప నియమితులైనారు ఇంతవరకు వున్న శ్రీ ఇ శ్రీ పార్థసారథిని వేరొక శాఖకు మార్చినట్లు చెప్పారు

సర్వశ్రేయోనిధి

దేవాదాయశాఖ సర్వశ్రేయోనిధి మంజూరు విషయమై ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 85 లక్షలు రూపాయల మేరకు వివిధ పనులకు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు (వి)

కేంద్రమంత్రి పాశ్వాన్ 15న కాకినాడ ఆగమనం

కాకినాడ, ఏప్రిల్ 14 భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కేంద్ర కార్మిక, సంక్షేమ శాఖామంత్రి శ్రీ రాం విలాస్ పాశ్వాన్ ఆదివారం సాయంత్రం ఇక్కడ ఆవిష్కరిస్తారు

ఆ రోజు రాత్రికి ఆయన స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో బసచేసి మరుసటిరోజు ఉదయం 7 గంటలకు విశాఖపట్నం బయలుదేరి వెళ్తారు

తడవద్దు ఆలయం

మద్రాసు ఆంధ్ర సరిహద్దున, జి ఎన్ టి రోడ్డు మీద తడ గ్రామం వద్ద 15 లక్షల రూపాయల వ్యయంతో శ్రీ కంచి స్వాములవారి ఆశీర్వాదాలతో నిర్మించనున్న దేవాలయం నిమిత్తం లక్ష రూపాయలు మంజూరు చేశారు

రాజకీయ పార్టీల బేధం లేకుండా, ఎవరు కోరినా దేవాలయ నిర్మాణ నిమిత్తం దేవాదాయశాఖ వారు నిబంధనల ప్రకారం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన వ్యక్తం చేశారు

అమానుల్లాఖాన్ ప్రవేశంపై దర్యాప్తు

వారాన, ఏప్రిల్ 14 అమెరికాలోకి కాశ్మీర్ తీవ్రవాదుల నాయకుడు' అమానుల్లాఖాన్ ఎలా, ఎందుకు ప్రవేశించారనే అంశాన్ని ఐక్యరాజ్య సమితిలోని అమెరికా ప్రతినిధి వర్గం దర్యాప్తు చేస్తున్నది

అమానుల్లా ఖాన్ ఎప్పుడు, ఎలా ఎందుకు అమెరికాలో ప్రవేశించారనే, అంశాన్ని పరిశీలిస్తున్నామని అమెరికా ప్రతినిధి అన్నారు ఐక్యరాజ్యసమితి ఆవరణలోకి ఛేర్రరిష్ట గ్రూపు నాయకుడు ప్రవేశించటం పై ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శికి భారత్ ఫిర్యాదు చేసింది

RK
SUBMERSIBLE PUMP
రామకృష్ణా
సబ్ మెర్సిబుల్ పంప్స్ & మోటార్స్
ISI
2 HP TO 60 HP
ALL MODELS
అమ్ముకం తదుపరి ఉచిత సర్వీసు!
పంచాయతీరాజ్ రేటు
కాంట్రాక్టు కలదు"
శ్రీ రామకృష్ణా ఇంజినీరింగ్ కంపెనీ
సికింద్రాబాదు, ఫోన్: 832689.
విశాఖపట్నం, ఫోన్: 61713.
రాజమండ్రి, ఫోన్: 75117.
నిడదవోలు, ఫోన్: 71.
MFG B R INDUSTRIES AHMEDABAD

సోవియట్‌లో ఉమ్మడి వ్యాపారం ముమ్మరం

మాస్కో, ఏప్రిల్ 14 సోవియట్ యూనియన్‌లో సమోదైన ఉమ్మడి వ్యాపార సంస్థల సంఖ్య 15 వందలకు దాటింది వీటిలో మొత్తం 5 వేల మిలియన్ డాలర్లకు సైగా పెట్టుబడి ఉంది

ఇవన్నీ ప్రస్తుతం ఉత్పత్తి ప్రారంభించనప్పటికీ ఉత్పత్తి ప్రారంభించిన సంస్థలు 1989లో వెయ్యి మిలియన్ డాలర్లు విలువచేసే వస్తువులను ఉత్పత్తిచేశాయి ఈ ఏడాది మరో నాలుగు వందల సంస్థలు ఉత్పత్తిని ప్రారంభించడంవల్ల గత ఏడాది కంటే ఈ ఏడాది ఉమ్మడి వ్యాపార సంస్థల్లో ఉత్పత్తి పెరగవచ్చని భావిస్తున్నారు

అనేక చట్టాలను రూపొందించడంతో ఉమ్మడి వ్యాపార సంస్థలు ఏర్పడడానికి చట్టపరమైన ప్రాతిపదిక పటిష్టమవుతున్నదని విదేశీ ఆర్థిక వ్యవహారాల డిప్యూటీ చైర్మన్ డాక్టర్ ఇవాన్ ఇవనోవ్ తెలిపారు అస్తులకు సంబంధించి సోవియట్ యూనియన్‌లో చేసిన చట్టాల్లో విదేశీ అస్తులకు అనుమతి కల్పించడం, ఉమ్మడి వ్యాపార సంస్థలకు సమ్మ రాయితీలు కల్పించడం, ద్రవ్యమారకం, బ్యాంకింగ్ సర్వీసులకు సంబంధించినవి ఉన్నాయి

ఉమ్మడి వ్యాపార సంస్థల సమస్యల గురించి ప్రస్తావిస్తూ ఆ సంస్థలకు ముడి సరుకులు సమకూరడం సమస్యగా ఉన్నదని ఆయన అన్నారు హోల్‌సేల్ వర్తక, వ్యాపార సంబంధాలు సమర్థవంతంగా రూపుదిద్దుకున్నప్పుడు ఈ సమస్య పరిష్కార మవుతుందని ఆయన భావించారు మరో సమస్య విదేశీ పెట్టుబడుల, రుణాల పోషీజ సంబంధించినది ఉమ్మడి వ్యాపార సంస్థల స్థిరత్వానికి సంబంధించి ఇచ్చిన హామీపై ప్రపంచ వ్యాప్తంగా రుణాలు లంభించాయని, ఈ విషయమై సుప్రీం సోవియట్ చేసిన చట్టం బలహీనంగా ఉందని ఆయన అన్నారు జాతి ఘర్షణలు కూడ ఈ సమస్యకు కారణమయ్యాయి విదేశీవ్యాపారస్థులు తమ చిన్న దేశాలలో పెట్టుబడి పెట్టడానికి బదులు విస్తృతమైన పెద్ద మార్కెట్‌లో పెట్టడానికి ఇష్టపడుతున్నారు అందువల్లనే సోవియట్ రిపబ్లిక్ లన్నింటిలో కల్లా లిథువేనియాలో ఉమ్మడి వ్యాపారసంస్థలు తక్కువగా ఉన్నాయని డాక్టర్ ఇవనోవ్ అన్నారు

"ది మాంబో కింగ్స్ ప్లే సాంగ్స్ ఆఫ్ లవ్"కు పులుట్జర్ అవార్డు

న్యూయార్క్, ఏప్రిల్ 14 1990 సంవత్సరానికి సంబంధించి అస్కార్ హిజాలస్ రచించిన "ది మాంగో కింగ్స్ ప్లే సాంగ్స్ ఆఫ్ లవ్" నవలకు పులుట్జర్ బహుమతి లభించింది

డ్రామా క్రింద ఆగస్టు విల్సన్ రచించిన "ది పిడూనో లెసర్" డ్రామాకు ఈ బహుమతి లభించింది 1987 నుండి అతను ఈ బహుమతిని రెండుసార్లు గెలుపొందారు

స్టాన్లీ కార్నోవ్ రచించిన "ఇన్ అవర్ ఇమాజ్ అమెరికాస్ ఎంపైర్ ఇన్ ది ఫిలిప్పైన్స్" చరిత్ర పుస్తకానికి డాలె మహోఉడ్డీ-మైఖేల్ విలియం సన్ రచించిన "అండ్ దైర్ చిల్డ్రెన్ ఆఫ్టర్ దెం" పుస్తకానికి, సెబాస్టియన్ డి గ్రాజియా రాసిన "మాచియవెల్లి ఇన్ హెల్" స్వీయచరిత్ర పుస్తకానికి పులిట్జర్ బహుమతులు లభించాయి చార్లెస్ సీమిక్స్ రాసిన "ది వరల్డ్ డస్‌నాట్ ఎండ్" కవితా సంకలనానికి, మెల్ పూవెల్ సమకూర్చిన సంగీతానికి కూడా ఈ బహుమతి లభించింది ఈ బహుమతి మరి గెలుచుకున్న ఒక్కొక్కరు 3వేల డాలర్ల చొప్పున పొందుతారు

మహిళల ప్రదర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 సామాన్య మానవుని బ్రతుకును భారం చేసేవిధంగా ధరలు ఆకాశాన్ని అంటుతున్నందుకు నిరసనగా అఖిలభారత మహిళాకాంగ్రెస్(ఐ) ప్రతినిధులు గురువారం యిక్కడ ప్రదర్శన నిర్వహించారు

బీదలను ఆదుకోవడంలో బడ్జెట్ పూర్తిగా విఫలమయిందని వారు ఆరోపించారు

ప్రదర్శన అనంతరం జరిగిన సభలో అఖిలభారత కాంగ్రెస్(ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ గులాంనబీ ఆజాద్ మాట్లాడుతూ 'నిత్యావసర వస్తువుల ధరలను నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం తగ్గించకపోయినట్లయితే తాము దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని' హెచ్చరించారు

"సాగర గీతం"లో పూజిత

"సాగర గీతం"

సావిత్రి మూవీస్ వారు 'సాగర గీతం' అనే సంగీత భరిత-ప్రేమ కథా వర్ణ చిత్రాన్ని నిర్మించారు

ప్రేమ చాలా పవిత్రమైంది ఒకరి ప్రేమలో త్యాగం వుంది ఒకరి ప్రేమలో స్వార్థం వుంది వేరొకరి ప్రేమలో అంకిత భావన వుంటుంది ఈ మూడు హృదయాల ముక్కోణపు ప్రేమ కథకు రూపు కల్పనే ఈ 'సాగర గీతం' చిత్ర కథాంశం

రఘు-ప్రభు-హీరోలుగా నటించిన ఈ చిత్రంలో 'పూజిత' అనే నూతన నటి నాయికగా నటించింది శివకుమార్-అంబిక-సెంథిల్-రాజా-బాదర్-శ్రీనివాసన్-ఇతర ముఖ్య పాత్రలు ధరించారు

ఈ చిత్రానికి మాటలు రాజశేఖరరెడ్డి, పాటలు సిరివెన్నెల సీతారామశాస్త్రి, సంగీతం ఇళయరాజా, కూర్పు నందకుమారరెడ్డి, దర్శకత్వం షణ్ముఖప్రియ, నిర్వహణ గోగినేని బోసుబాబు, నిర్మాత కళ్లేపల్లి రామరాజు

బాలకృష్ణ కొత్త చిత్రం

యువరత్న నందమూరి బాలకృష్ణ శ్రీ గీతాంజలి ఆర్ట్స్ అనే సంస్థకి

చిత్రం చేస్తానని గతంలో మాట ఇచ్చారు యిప్పుడు ఆ సంస్థ చిత్రంలో నటించేందుకు అంగీకారం తెలిపారు

"మలయాళంలో ప్రజాదరణ పొందిన 'చిత్రనోం' ఆధారంగా ఈ చిత్రాన్ని అక్టోబరు నెల నుండి ప్రారంభించబోతున్నాము రెండు షెడ్యూళ్లలో చిత్రీకరణ పూర్తవుతుందని

సినిమా

నిర్మాత ఎమ్ ఎ రెడ్డి చెప్పారు

బాలకృష్ణ కథానాయకుడుగా నటించే ఈ చిత్రాన్ని హారుహాసన్ సమర్పిస్తున్నారు ఒరిజినల్ చిత్రానికి దర్శకత్వం వహించిన ప్రియదర్శక దర్శకత్వంలో రూపొందించబడుతుంది ఈ చిత్రానికి గణేశ్‌పాత్రో మాటలు, ఇళయరాజా సంగీతం

- కె ఉమామహేశ్వరరావు

యమధర్మరాజు

అడవిలో, కొండలు కోనల్లో తన కంటూ ఒక ప్రత్యేకమైన సాయుధ మురాని తయారు చేసుకున్న యమధర్మరాజు కత్తి ద్వారాను, పట్టణంలో "ఆంధ్రదీప" ఎడిటర్ విజయ్ కలం ద్వారాను సమాజంలోని కుళ్లుని పెకలించి, ధర్మస్థాపనకి నడుంకడతారు అ ఇద్దరూ ఒకే పోరికలో ఉంటారు అది ఓ ఫ్లాష్ బ్యాక్ కథ!

వారి భావాలకి ప్రభావితులయిన అందమైన సుందరాంగులు డాక్టర్ స్పందన, కుమారి రాధలు రాజు, విజయ్‌ల చెంతకి చేరుతారు

బడా ధనవంతుడు భాస్కరరావు, అతడి సుపుత్రుడు దేవేంద్రుడు, పోలీసు ఐ జి ఉమ్మడిగా చేసే దుర్మార్గాలని ఎదుర్కోవడం రాజు, విజయ్‌లకి నిత్య కృత్యం అయిపోతుంది వారి కార్య సాధనలో విజయం సాధిస్తారా అన్నది ప్రశ్న!

కృష్ణంరాజు సమర్పణలో యు వి సూర్యనారాయణరాజుసారధ్యంలో తయారయిన గోపీకృష్ణా కంబైన్స్ వారి భారీ చిత్రం "యమధర్మరాజు" కృష్ణంరాజు నరసన రాధ, సుహాసిని నటించారు జగ్గయ్య, సత్యన్నారాయణ, మోహన్ బాబు, త్యాగరాజు, కోట శ్రీనివాసరావు, అల్లురామలింగయ్య, బి సరోజాదేవి ప్రభృతులు నటించారు

దర్శకుడు రేలంగి నరసింహారావు, నిర్మాత యు వి శివకుమారి సంగీతం రాజ్-కోటి, కథ, మాటలు ఓంకార్ పాటలు వేటూరి, భువనచంద్ర కెమెరా పి ఎస్ సుందరం

- కా రం

చిత్రసమీక్ష

దినఫలం

15-4-1990 ఆదివారం

గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం చైత్ర మాసం బ పంచమి, ఆదివారం

1990 సం ఏప్రిల్ 15, ఆదివారం, ఆది బ పంచమి, రా 8-30, జ్యేష్ఠ సా 5-11

వర్జ్యం రా 2-03 మొదలు 3-49 వరకు

1990 సం ఏప్రిల్ 16 సోమవారం, సోమ బ షష్ఠి, రా 10-31, మూల సా 7-47

వర్జ్యం సా 6-01 మొదలు 7-47 వరకు

మేషం : శుభదినం ఆదాయమున్నది రాజకీయంగా అనుకూలమే విద్యావేత్తల సహాయమున్నది విలువగల వస్తువులు సేకరించగలరు

వృషభం : ఆదాయమున్నది రాజకీయంగా అనుకూలమున్నది ప్రభుత్వపరంగా ఏదో మేలు చేకూరనున్న సమయం సుఖశాంతులున్నాయి, గ్రహించండి

మిథునం : ధనలోపంలేదు మాత సమిత్రసమాగమం దాయాదివర్గ యిబ్బంది చేకూరుతుంది నల్లని వస్తువులు విక్రయించు వారికి అనుకూలం

కర్కాటకం : సభా మర్యాదయున్నది నూతన మిత్ర సమాగమం చాలదూర ప్రాంతాలకు వెళ్లవలసిన అగత్యం రానే వస్తుంది ఒకవేళ వ్యాపారరీత్యా కావచ్చు

సింహం : సుఖశాంతులున్నాయి ఆదాయమున్నది సభా మర్యాదయున్నది అపూర్వ వస్తుసేకరణకు అస్కారం అతిథి అభ్యాగతులను ఆదరించాలి

కన్య : దూర ప్రాంతాల నుండి బంధు మిత్రులు రానున్నారు బహుశా కల్యాణ వ్యవహారాలను గూర్చిన చర్చలు

తుల : బంధుమిత్ర సహాయం యత్న కార్యానుకూలం వ్యవహార విజయం సభారంగాభివృద్ధి స్థితియందు పెంపు అప్పులుంటే వసూలు

వృశ్చికం : బంధుమిత్ర సమాగమం వస్తు సేకరణకు అస్కారం ధనవంతుల సహాయం, కళా సాహితి రంగాభివృద్ధి

ధనుస్సు : అప్పులుంటే వసూలవుతాయి కుటుంబానందమున్నది స్థితియందు పెంపు చేకూరగలదు కొంత దూరం వెళ్లవలసిన అగత్యమున్నది

మకరం : సభా మర్యాద, ఆదాయవృద్ధి, సుఖశాంతులు, స్త్రీమూలకానందం, సజ్జన సాంగత్యం, వ్యవహారరంగాభివృద్ధి

కుంభం : నల్లని వస్తువిక్రేతలకు మేలు అధిక వ్యయం మానిత దినం దైవకార్యాచరణమునకు అస్కారం సభా గౌరవం

మీనం : క్రితం సాగించిన ఆస్థి వ్యవహారం అనుకూలించనున్నది ఆదాయంలో ఏ మాత్రం లోపంలేదు సజ్జన సాంగత్యం అభివృద్ధికరమైన మార్పు జరుగనున్నది

-విద్వాన్ కోట

సత్యరంగయ్యశాస్త్రి

పంజాబ్‌లో 4గురి హత్య

చండీఘర్, ఏప్రిల్ 14 పంజాబ్‌లో శుక్రవారం రాత్రి నుండి భద్రతా సిబ్బంది దళం (బి ఎస్ ఎఫ్) హెడ్ కానిస్టేబుల్ సహా నలుగురు వ్యక్తుల మరణించారు వదిమంది భద్రతా సిబ్బంది గాయపడ్డారు బటాలా పోలీసు జిల్లాలో ధర్మకోట్ వద్ద శనివారం తెల్లవారుజామున తీవ్రవాదులు భద్రతా సిబ్బంది గస్తీ వాహనంపై బాంబు విసరడంతో బి ఎస్ ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ మరణించాడు గస్తీ బృందంలోని ఇతర సభ్యులు గాయపడ్డారు

మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ పేరు హర్మిందర్ సింగ్ గాయపడ్డ వారిలో ఆరుగురు బి ఎస్.ఎఫ్ కి చెందినవారు నలుగురు రాష్ట్ర పోలీసులు

వడ దెబ్బకు ఐదుగురి మృతి

జల్గాన్ (మహారాష్ట్ర), ఏప్రిల్ 14 మహారాష్ట్రలో మధ్యప్రదేశ్ సరిహద్దు ప్రాంతాన జల్గాన్ జిల్లాలోని తదేజల్సీ అదివాసీ ప్రాంతంలో వడదెబ్బ తగిలి రెండు సంవత్సరాల బిడ్డతోసహా ఐదుగురు చనిపోయారు

ఈ ప్రాంతంలో ఎండలు ఎక్కువగా ఉండడంతో సుమారు 14 మంది వడదెబ్బకు గురైనట్లు శుక్రవారంనాడు ఇక్కడికి వార్తలు అందాయి

నియామకాలు

(1వ పేజీ తరువాయి)

రుద్దితే భరించే స్థితిలోలేమని ఆయన అన్నారు

అయితే ప్రజలకు సాయంచెయ్యాలనే తపన మాకు ఉందని అన్నారు కేంద్రంలోని ఫ్రంటు ప్రభుత్వం రాష్ట్రాలను సమావేశపరచి చర్చలు జరిపిన కారణంగా ఈ సమస్య పరిష్కారంలో కేంద్రం చిత్తశుద్ధిని శంకించవలసి వస్తుందని అన్నారు

"వారు చెప్పారుకనుక మేము పరిష్కరించకూడదని అనడంలేదు అయితే మేము మాత్రం ఈ విషయంలో సహకరించే పరిస్థితిలోలేమని ఆయన అన్నారు"

విద్యుత్‌పై మాట్లాడుతూ ఉత్పత్తి పెంపుదల విషయం ప్రధానితో చర్చించడానికి పార్లమెంటరీ సమావేశాలు ముగిసేలోగా తాము ప్రయత్నిస్తున్నామని శ్రీ రోశయ్య తెలిపారు

ప్రధానివద్దకు ప్రతినిధివర్గం

గ్యాస్ ఆధారిత థర్మల్ స్టేషన్ల నిర్మాణం విషయంలోనూ కొత్తగూడెం మణుగూరు థర్మల్ స్టేషన్‌ల విషయంలోనూ సత్వర చర్యలు తీసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ నుండి పార్లమెంటు సభ్యుల ప్రతినిధి బృందం ప్రధానిని త్వరలో కలుసుకుంటుందని మంత్రి శ్రీ రోశయ్య తెలిపారు

ఆ ప్రతినిధి బృందానికి తానే నాయకత్వం వహిస్తానని దీని విషయంలో ఇప్పటికే ప్రధాని శ్రీ వి పి సింగ్‌కి తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు

విలేఖరులు అడిగిన మరొక ప్రశ్నకు శ్రీ రోశయ్య సమాధానం చెబుతూ హస్సేన్‌సాగర్ సీటిలో నుండి బుద్ధుని విగ్రహాన్ని తీసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు

రాష్ట్ర ప్రభుత్వం బుద్ధప్రతిష్ఠాపనకు చాలా తొందరపడుతోందని, ప్రతిమను వెలికి తీయడానికి పెండ్లను పీలవడం జరిగిందని శ్రీ రోశయ్య తెలిపారు

ఆదివారం 15-4-90

ఉదయం:

7-00 ఉదయం ప్రసారాలు
8-00 'తూర్పులో వడమర' (సీరియల్)
9-00 మహాభారత్
10-00 ఫిర్‌వహితలాష్ (సీరియల్)
11-00 జంతర్‌మంతర్
11-30 కన్నడ సినిమా

మధ్యాహ్నం:

1-15 బధిరులకు వార్తలు
1-30 సినిమా తరువాయి భాగం
3-45 వరల్డ్ ఆఫ్ స్పోర్ట్

సాయంత్రం:

5-35 ఇంగ్లీష్ సీరియల్
6-00 'మై ఇంత్ కామ్ లూంగా' (హిందీ సినిమా- ధర్మేంద్ర, రీనారాయ్, అమ్రిష్‌పురి, శ్రీరామ్‌లాగూ, నిరూపరాయ్, శారదా సంగీతం ఆక్ష్మీకాంత్, ప్యారేలాల్, దర్శకత్వం టి రామారావు)
7-30 తెలుగులో వార్తలు
7-45 సినిమా తరువాబు భాగం

జాతీయ కార్యక్రమాలు:

8-40 సమాచార్
9-00 గిన్నిస్ రికార్డ్స్
9-30 ఆంగ్లంలో వార్తలు
9-50 ఫోకస్
10-20 ఈస్టర్
10-40 అస్సామీ నృత్య కార్యక్రమం
11-15 ముఖ్యాంశాలు

సెమీస్‌లో స్టైఫీ

అమెలియా ఐలాండ్, ఏప్రిల్ 14 ఇక్కడ జరుగుతున్న బర్బ్ అండ్ లాంబ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో టాప్‌సీడ్ క్రీడాకారిణి స్టైఫీగ్రాఫ్ సెమీఫైనల్స్‌కు చేరుకొంది శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో స్టైఫీ 6-4, 6-4 స్కోరుతో అతి కష్టం మీద కెనడాకు చెందిన కార్లింగ్ బస్నెట్- సెరుసోను ఓడించింది ఈ మ్యాచ్ 90 నిమిషాలపాటు రసవత్తరంగా సాగింది

రెండవసీడ్ గాబ్రియెలా సబాటిని, మూడవసీడ్ అరంటా శాంచెజ్‌లు కూడా సెమీస్‌కు చేరుకున్నారు క్వార్టర్ ఫైనల్స్‌లో 'బ్యూటీ క్వీన్' సబాటిని 6-3, 6-2 స్కోరుతో 10వ సీడ్ ఇసాబెల్ క్యూటోను, అరంటా శాంచెజ్ 7-5, 6-4 తేడాతో కెనడాకు చెందిన అరవసీడ్ హెలెన్ కెవెసీని వరుస సెట్లలో ఓడించారు

కీలకమైన మరో క్వార్టర్ ఫైనల్లో సబాటియా జ్వెరేవా 6-1, 2-6, 7-6 స్కోరుతో జినాగారిసన్‌పై గెలుపొందింది సెమీస్‌లో స్టైఫీగ్రాఫ్ సబాటియా జ్వెరేవాతోను, సబాటిని అరంటా శాంచెజ్‌తోను తలపడతారు

ఫైనల్స్‌లో అరాధనారెడ్డి

మద్రాసు, ఏప్రిల్ 14 ఇక్కడ జరుగుతున్న తమిళనాడు రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలో ఆరాధనారెడ్డి ఫైనల్స్‌కు చేరుకొంది శుక్రవారంనాటి సెమీస్‌లో ఆరాధనారెడ్డి రెండు వరుస సెట్లలో 6-0, 6-3 స్కోరుతో టాప్ సీడ్ గీతల్ అన్నా (పశ్చిమ బెంగాల్)ను చిత్తుగా ఓడించి సంచలనం సృష్టించింది నాల్గవ సీడ్ అమూరాధా లక్ష్మణ్ సెమీస్‌లో 6-1, 6-7, 6-1 స్కోరుతో కర్నాటకకు చెందిన ఆరతిని ఓడించి ఫైనల్స్‌లో ప్రవేశించింది

లార్సెన్ ఓటమి

మాస్కో, ఏప్రిల్ 14 యూరోపియన్ బ్యాడ్మింటన్ టోర్నీ నుండి ప్రస్తుత విజేత కిర్‌స్టేన్ లార్సెన్ నిష్క్రమించింది క్వార్టర్ ఫైనల్స్‌లో స్వీడన్‌కు చెందిన క్రిస్టినా మాగ్నుసన్ 2-11, 11-4, 11-0 స్కోరుతో లార్సెన్‌ను చిత్తు చేసింది

రింకూగుప్తా వివాహం

ఇండోర్, ఏప్రిల్ 14 ప్రముఖ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి రింకూ గుప్తా ఈనెల 11న తోటి క్రీడాకారుడు జయేష్ ఆచార్యను వివాహమాడింది మల్‌హార్‌గండ్‌లోని ఒక దేవాలయంలో జరిగిన ఈ వివాహానికి ఇరువురి బంధువులు, మిత్రులు, కుటుంబ సభ్యులు హెచ్చు సంఖ్యలో హాజరైనారు

విల్స్ ఫైనల్స్‌లో అజార్ ఆడే సూచన

బొంబాయి, ఏప్రిల్ 14 ఆదివారం ఇక్కడ జరుగనున్న విల్స్‌ట్రోఫీ ఫైనల్స్‌లో పాల్గొనే విల్స్ ఎలెవెన్ జట్టు నాయకత్వ బాధ్యతలను మహ్మద్ అజారుద్దీన్ స్వీకరించే అవకాశం వుందని తెలుస్తోంది

వాస్తవానికి అజార్‌నే విల్స్ ఎలెవెన్ కెప్టెన్‌గా నియమించారు అయితే క్వార్టర్ ఫైనల్స్‌లో ఆడే నిమిత్తం ఇక్కడ నుండి కారులో కొల్హాపూర్ వెళ్తున్న సమయంలో అతడు నడుం నొప్పికి గురి కావటంతో ఆ మ్యాచ్‌కి అతడు దూరంగా వుండవలసి వుంది చికిత్స పొందుతున్న కారణంగా సెమీస్‌లో కూడా అజార్ పాల్గొనలేదు

ఆర్చరీ పోటీలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 ఫెడరేషన్ కప్ అంతర్జాతీయ ఆర్చరీ (విలువిద్య) పోటీలు ఈనెల 15 నుండి 20వ తేదీ వరకు ఇక్కడ జరుగుతాయి భారత ప్రధాని శ్రీ వి పి సింగ్ ఈ పోటీలను ప్రారంభిస్తారు చైనా, భారత్, యుగోస్లేవియా, భూటాన్, సింగపూర్ జట్లు ఈ టోర్నీలో పాల్గొంటాయి ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు శ్రీ విజయకుమార్ మల్హోత్రా శుక్రవారం విలేకరులతో ఈ సంగతి తెలిపారు భారత్‌కు చెందిన మూడు సీనియర్ పురుషుల జట్లు, రెండు బాలుర జట్లు, రెండు మహిళల జట్లు, ఒక బాలికల జట్టు ఈ టోర్నీలో పాలు పంచుకుంటున్నాయి ఫెడరేషన్ కప్ ఆర్చరీ టోర్నీని నిర్వహించటం ఇదే ప్రథమమని, ఇక మీదట ప్రతి సంవత్సరం ఈ పోటీలను నిర్వహించాలని నిర్ణయించినట్లు శ్రీ మల్హోత్రా వివరించారు ఈ టోర్నీని అంతర్జాతీయ టోర్నమెంట్‌గా గుర్తించగలనని అంతర్జాతీయ ఆర్చరీ సంఘం ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు హామీ ఇచ్చినట్లు కూడా ఆయన తెలిపారు కేవలం నెలరోజుల గడువులోనే ఈ టోర్నీకి యేర్పాట్లు పూర్తి చేయటం తమ సంస్థకు గర్వకారణమన్నారు ఈ టోర్నీలో పాల్గొనవలసిందిగా మరి కొన్ని దేశాలను కూడా ఆహ్వానించినప్పటికీ వ్యవధి తగినంతగా లేనందున కొన్ని దేశాలు ఆసక్తత వెల్లడించాయన్నారు

ఈ పోటీల్లో మన దేశం తరపున 8జట్లు పాల్గొనటం ఆర్చరీలో భారత్ సాధించిన ప్రగతికి నిదర్శనమన్నారు

కళానికేతన్ షోరూమ్ ప్రారంభం

విజయవాడ, ఏప్రిల్ 14 ఇక్కడ బిసెంటురోడ్డు వి హెచ్ ఆర్ కాంప్లెక్స్‌లో నెలకొల్పబడిన కళానికేతన్ వస్త్ర సముదాయ షోరూమ్‌కు శుక్రవారం ప్రారంభోత్సవం జరిగింది

కుమరన్ సిల్క్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ వి వెంకటేశ్వరరావు ఈ షోరూమ్‌ను నెలకొల్పారు

వివాహ శుభకార్యాలకు అవసరమయ్యే అన్నిరకాల వస్త్రాలకు ప్రత్యేక నిలయంగా ఏర్పాటైన ఈ షోరూమ్ ప్రారంభ కార్యక్రమానికి నగరంలోని పలువురు పెద్దలు, వ్యాపార ప్రతినిధులు పాల్గొని శ్రీ వెంకటేశ్వరరావును అభినందించారు

ఆకాశవాణి ఆదివారం 15-4-90

ఉదయం:

6-10 భక్తిరంజని
7-00 సూక్తిమధ
7-15 దర్పణం
7-35 నరసవినోదిని
8-30 'జీవనరేఖ' (సీరియల్)
8-50 శ్రీ టి పద్మామూర్తి గాత్ర కచేరి
9-30 బొమ్మరిల్లు

మధ్యాహ్నం:

12-05 కథాలహరి (పార్ట్-3)
2-10 శ్రీ తాళ్లూరి వెంకటేశ్వర్లు. నాదస్వరం
3-00 శ్రీరామ వనవాసం (నాటకం)

సాయంత్రం:

5-30 యువవాణి
6-25 పల్లెసీమలు
7-15 అభ్యుదయ కర్షకుల అనుభవాలు
7-45 కాంతిరేఖలు
8-00 క్రీస్తు పునరుద్ధానం (బుర్రకథ)
9-00 మిజల్స్
9-15 హిందీపాఠాలు
10-00 విఘ్నేశ్వర మహాత్మ్యం (హరికథ) శ్రీ పద్మారావు పాను మంతరావు

స్వల్పకాలంలోనే ఎగుమతిస్థాయి కెదిగిన గోదావరి సిరామిక్స్

రాజమండ్రి, ఏప్రియల్ 14 తొలి సంవత్సరంలోనే 60 శాతం ఉత్పత్తిని సాధించి, అదే కాలంలో ఉత్పత్తులను విదేశాలకు కూడా ఎగుమతిచేసి, దేశంలో రికార్డు బ్రద్దలు కొట్టిన ఘనత శానిటరీ వేర్ ఉత్పత్తుల రంగంలో "గోదావరి సిరామిక్స్" పరిశ్రమకు దక్కుతుంది గోదావరి తీరాన రాజమండ్రి వద్ద సీడంగొయ్యిలో రు 12 కోట్లతో నెలకొల్పబడి, సాలీనా 7 వేల టన్నులు ఉత్పత్తిని సాధించే గోదావరి సిరామిక్స్ పరిశ్రమకు కేంద్ర సమాచార శాఖమంత్రి శ్రీ పర్వతనేని ఉపేంద్ర నేడు (15వ తేది) ప్రారంభోత్సవం చేస్తున్నారు

ఇక్కడ ఉత్పత్తి అయిన శానిటరీ వేర్ ఉత్పత్తులు ఇప్పటికే శ్రీలంక, నేపాల్ దేశాలకు ఎగుమతి అయి, ఇంకా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే విషయములో సంప్రదింపులు జరుగుతున్నట్లు గోదావరి సిరామిక్స్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ మద్దిపోటి కృష్ణారావు తెలియజేశారు ఆధునిక అభిరుచులకు అనుగుణంగా ఆకర్షణీయమైన ఉత్పత్తులు సాధించిన ఈ సంస్థ తొలిదశలోనే రు 15 లక్షల ఖర్చుతో ప్రత్యేకమయిన కిల్న్ (KILN) నెలకొల్పడం వలన దేశంలోనే గణనీయమైన రీతిలో ఉత్పత్తి సాధించటం జరిగిందని ఆయన చెప్పారు ఈ యంత్రాంగం వలన ఉత్పత్తుల తయారీలో ఏమాత్రం తప్పదొర్లినా, దాన్ని సరిదిద్ది రీప్రాసెస్ చేసి అనువైన రీతిలో మార్చటానికి వీలవుతుంది

కాగా, దేశంలోని ఇతర శానిటరీ వేర్ యూనిట్లలో "బ్రిక్ లైన్డ్" (BRICK-LINED) కిల్న్ వాడుతుండగా, గోదావరి సిరామిక్స్‌లో మాత్రం "ఫైబర్-లైన్డ్ కిల్న్" (FIBRE-LINED KILN) వాడటం జరుగుతుంది శానిటరీ వేర్ ఉత్పత్తులను డిజైన్ చేయటంలోనూ, తయారు చేయటంలోను, విశేష అనుభవం, నైపుణ్యం కల్గిన వారిని ఆయా విభాగాలలో నియమించటం జరిగింది ఫలితంగా, ఎంతో నాణ్యతగల్గిన ఉత్పత్తులను రూపొందించటం గోదావరి సిరామిక్స్‌కే సాధ్యమయింది

గోదావరి సిరామిక్ అధినేత శ్రీ ఎమ్ కృష్ణారావు అసాధారణమైన వ్యక్తిత్వం కల్గిన పారిశ్రామికవేత్త ఆయన ఆలోచనలవలనే, "గోదావరి సిరామిక్స్" ఉత్పత్తులు కూడా మెరుస్తూ ఉంటాయి అయితే అవి అనుకరించటానికి సాధ్యంకాపు పోల్చటానికే వీలులేనివి ఆయన ఉత్పత్తులు ఎంతో గట్టివి అయినా, ఆయన ఎంతో మెత్తటి మనస్సు కలిగినవారు

గోదావరి సిరామిక్స్ ఉత్పత్తులు ఇప్పటికే అనేక దేశాల దృష్టిని ఆకట్టుకున్నాయి అవి విదేశాలలోని లక్షలాది గృహాలలో అందచందాలను విందు చేయనున్నాయి భారతీయ సంస్కృతిని విదేశాలలో వ్యాప్తి చేయనున్నాయి ఆయన పేరులో పవిత్ర "కృష్ణా"నది పేరు మిళితమై ఉండగా, ఆయన స్థాపించిన పరిశ్రమలో "గోదావరి" నదిపేరు పొందుపడి ఉంది శానిటరీ వేర్ ఉత్పత్తుల రంగంలో గోదావరి సిరామిక్స్ ఉత్పత్తులు ఒక మైలురాయి

దేశంలో ఒక అరుదైన పరిశ్రమ నెలకొల్పాలన్న ఆలోచన శ్రీ కృష్ణారావుకి కల్గినపుడు, దానికి సంబంధించిన పరిజ్ఞానం పొందటానికి ఆయన అనేక దేశాలు సందర్శించారు ఆ సందర్భంలో ఆయన కల్సుకున్న నిపుణులు అందించిన సమాచారం మరొకరిని అయితే ఎంతగానో నిరాశపర్చి ఉండేది మొదటి సంవత్సరంలోనే 60 శాతం ఉత్పత్తి సాధించాల్సి ఉంటుందనీ, అయితే అది కష్టసాధ్యమనీ వారు ఆయనకు స్పష్టం చేశారు

అప్పటికి ఆయనకి ఆ రంగంలోనే అనుభవం లేకపోయిన, ఈ సమాచారం ఆయన్ని కలవరపర్చలేదు సరికదా, సంకల్పాన్ని మరింత బలపత్తరం చేసింది

ఊహాతీతమయిన ఆత్మవిశ్వాసంతో శ్రీ కృష్ణారావు రంగంలోనికి అడుగు పెట్టారు ఆయన అంచనా తప్పుకాలేదు గోదావరి సిరామిక్స్ అసాధారణమైన విజయాన్ని సాధించింది

విజయసాధనలో ఇది తొలిమెట్టు మాత్రమే అంటారాయన ఆయన ఆలోచనలలో మరొక 100 కోట్ల రూపాయల ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది గోదావరి సిరామిక్స్ స్థిరపడటంతోనే, ఆయన చేపట్టబోయే తదుపరి కార్యక్రమం అదే

-కంచుమర్తి శ్రీరాములు

Printed and Published for Nageswara Rao Estates Ltd by S Nageswara Rao at the Andhra Patrika Press Gandhinagar Vijayawada 520 003 Editorial Adviser S Radhakrishna Editor G Sreeramamurthy, (Vijayawada) Phones Business 61247 61248 Editorial 75667

నేడే శుభప్రారంభం
15-4-1990 మ. 12-30 గంటలకు
GODAVARI
గోదావరి సిరామిక్స్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు: సీడింగొయ్యి, రాజమండ్రి-533 103.

గోదావరి ఒడ్డున వెలసిన "గోదావరి సిరామిక్స్"

గోదావరి నది ఎంతో పవిత్రమైనది, గోదావరి నది ఎంతో స్వచ్ఛమైనది గోదావరి నీరు ఎంతో స్వచ్ఛమయినది కోట్లాది గొంతుకుల దప్పికను తీర్చేది గోదావరి నీరు-లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేసేది గోదావరి నీరు- వేలాది కుటుంబాలకు జీవనోపాధి యిస్తున్నవి గోదావరి నది ప్రాజెక్టులు

మరి గోదావరి సిరామిక్స్?

లక్షలాది గృహాలలో అందచందాలను పొందుపరుస్తాయి - గోదావరి సిరామిక్స్ ఉత్పత్తులు
వందలాది గృహాలకు ఉపాధి కల్పించేది- గోదావరి సిరామిక్స్ ఫ్యాక్టరీ
విదేశాలలో సహితం భారతీయ సంస్కృతిని, కీర్తిని పెంచేవి-గోదావరి సిరామిక్స్ ఉత్పత్తులు
అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీకి ఎదురు నిలువగల్గేవి- గోదావరి సిరామిక్స్ ఉత్పత్తులు

మద్దిపోటి కృష్ణారావు
మేనేజింగ్ డైరెక్టర్
గోదావరి సిరామిక్స్ లిమిటెడ్

కార్యక్రమ వివరములు

ప్లాంట్ ప్రారంభం మరియు ఉత్పత్తులు ఆవిష్కరణ
శ్రీ పర్వతనేని ఉపేంద్ర
కేంద్రసమాచార, ప్రసార మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖామాత్యులు, న్యూఢిల్లీ

టన్నల్ కిల్న్ స్విచ్ ఆన్
శ్రీ డి.కె. సమరసింహారెడ్డి
ఆం.ప్ర రెవిన్యూశాఖామాత్యులు

స్లిప్ హౌస్ స్విచ్‌ఆన్
శ్రీ సంగీత వెంకటరెడ్డి
ఆం ప్ర పశుసంవర్ధక శాఖామాత్యులు

అడ్మినిస్ట్రేటివ్ బ్లాకు ప్రారంభకులు
శ్రీ మహమ్మద్ జానీ
పశ్చి, ఉర్దూ అకాడమీ మరియు చిన్నతరహా పరిశ్రమలశాఖామాత్యులు

ఉత్పత్తుల ఆవిష్కరణ
శ్రీ ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్
ప్రసిద్ధ పారిశ్రామిక పితామహులు, చైర్మన్, ఆంధ్రా షుగర్స్

అందరూ ఆహ్వానితులే